

నిష్పక్షపాతం.. సత్యనిష్ఠ..
అంకితభావం..
ప్రజల మేలు కోసం చూపే తెగువ
పత్రికలకు అవశ్యం.

మాగుంట సుబ్బరామ రెడ్డి



# ఆంధ్రపత్రిక

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం 1914

విశాఖపట్నం సంపుటి : 60 • సంచిక : 198 • పేజీలు : 12 • గురువారం 11 ఏప్రిల్ 2024 • వెల : రూ. 5.00

Published from : Vijayawada | Visakhapatnam | Srikakulam | Rajahmundry | Kurnool | Guntur | Ongole | Nellore Tirupati




# మంచికే ఓటేయాలి

## మేం ఎప్పుడూ పేదల పక్షమే..: సీఎం జగన్

- బాబుది బోగస్ రిపోర్ట్.. జగన్‌ది ప్రోగ్రెస్ రిపోర్ట్
- వాలంటీర్ల వ్యవస్థను చూస్తుంటే చంద్రబాబు గుండెల్లో రైళ్లు
- ఇవి పేదల తలరాతను మార్చే ఎన్నికలు..
- చంద్రబాబు హయాంలో ఒకరికైనా మంచి జరిగిందా?..
- అధికారంలోకి రాగానే 2 లక్షల 31 ఉద్యోగాలు భర్తీ చేశాం..
- గతంలో రైతుకు ఏమీ చేయని చంద్రబాబు.. ఇప్పుడు మేలు చేస్తాడట.
- మంచి చేశాం కాబట్టే ప్రజల గుండెల్లో గుడి కట్టుకున్నాం..
- ప్రతి ఏడాది రైతు భరోసా ద్వారా రూ. 13,500 ఇచ్చాం..

**పిడుగురాళ్ల,ఏప్రిల్ 10 (ఆంధ్రపత్రిక):** జిత్తుల మారి పార్టీలు మోసాలు, కుట్రలు చేస్తున్నా యంటూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మండిపడ్డారు. జిత్తుల మారి చంద్రబాబు కుట్రలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. 'మేమంతా సిద్ధం' బస్సు యాత్రలో భాగంగా 12వ రోజు బుధవారం సాయంత్రం పల్నాడు జిల్లా పిడుగురాళ్ల అయ్యప్పనగర్ బైపాస్ మిగతా 7లో



# చీకటి పాలనను అంతం చేస్తాం

- జగన్‌ను భూస్థాపితం చేస్తేనే పీడవిరగడ..
- రాష్ట్రంలో అగ్నికి వాయువు తోడైంది..
- నాకు అనుభవం ఉంది..పవన్‌కు పవర్ ఉంది..
- మా జెండాలు వేరైనా అజెండా ఒక్కటే
- తణుకు ఉమ్మడి ప్రచారంలో టిడిపి అధినేత చంద్రబాబు
- వైసిపి పాలనలో అవినీతి రాజ్యం
- కారుమూరి అడ్డూ అదుపులేని దోపిడీ
- దోచుకున్న సొమ్ముతో హైదరాబాద్‌లో పరిశ్రమలు
- తణుకు ప్రచారంలో జనసేనాని పవన్ కళ్యాణ్ విమర్శలు



**తణుకు,ఏప్రిల్ 10 (ఆంధ్రపత్రిక):** సీఎం జగన్ పాలనలో ప్రజల అవస్థలు వర్ణనా తీతంగా మారాయని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో వైసీపీని, జగన్‌ని భూస్థాపితం చేసి.. రాష్ట్రంలో చీకట్లను పారదోలుతామని స్పష్టం చేశారు. తణుకులో జనసేన అధినేత పవన్ మిగతా 7లో

## తక్షణమే కాల్పుల విరమణ ప్రకటించాలి

- గాజాలో ఇజ్రాయెల్ అధినేత తప్పు చేస్తున్నాడు: బైడెన్



**అమెరికా,ఏప్రిల్ 10 :** హమాస్ యుద్ధం మొదలు పెట్టినప్పటి నుంచి ఇజ్రాయెల్ తొలిసారి అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ నుంచి తీవ్ర విమర్శలను ఎదుర్కొంది. "నెతన్యాహూ గాజాలో తప్పు చేస్తున్నారు. ఆయన వైఖరిని నేను అంగీకరించను. ఆరు లేదా మిగతా 7లో

## ఢిల్లీ ఎయిర్‌పోర్టులో డ్రగ్స్ పట్టివేత..

- రూ.35 కోట్ల హెరాయిన్ పట్టివేత..

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 10 :** ఢిల్లీ ఎయిర్‌పోర్టులో భారీగా డ్రగ్స్ పట్టుబడింది. సుమారు రూ. 35 కోట్ల విలువైన 5 కిలోల హెరాయిన్‌ను కస్టమ్స్ అధికారులు పట్టుకున్నారు.ఎవరి కంట పడకుండా హెరాయిన్‌ను లగేజ్ బ్యాగ్‌లో దాచి తీసుకెళ్లే ప్రయత్నం చేశారు నిందితులు. స్కానింగ్ మిషన్‌లో లగేజ్ బ్యాగ్ మిగతా 7లో



## సుప్రీంకోర్టుకు కేజ్రీవాల్

- హైకోర్టులో నిరాశ ఎదురైన నేపథ్యంలో..

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 10 :** మద్యం కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో అరెస్ట్ అయిన ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు తాజాగా మరో ఎదురుదెబ్బ తగిలింది. జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న సమయంలో తన లాయర్లను కలిసేందుకు అదనపు సమయం ఇవ్వాలని కోరుతూ మిగతా 7లో



## భారత్‌లో ఎన్నికల ప్రచారం..!



- 25 దేశాల పార్టీలకు ఆహ్వానించిన భాజపా
- ఇప్పటివరకు ఆహ్వానాన్ని అంగీకరించిన 13 దేశాలు

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 10 :** ఈ ఏడాది జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించేందుకు ఆయా పార్టీలు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. ఎన్నికల నేపథ్యంలో ప్రచార మిగతా 7లో



## సంక్షేమంపై చర్చకు సిద్ధమా..?

- అడ్డగోలుగా అబద్దాలు చెప్పడంలో జగన్ దిట్ట
- మంగళగిరి ప్రచారంలో నారా లోకేశ్ సవాల్

7లో

## జనసేనకు స్టార్ క్యాంపెయినర్లు

- సినీ టచ్ ఇచ్చిన పవన్ కళ్యాణ్
- నాగబాబు, అంబటి, జబర్దస్త్ టీమ్..

**అమరావతి, ఏప్రిల్ 10 (ఆంధ్రపత్రిక):** మరో వారం రోజుల్లో దేశ వ్యాప్తంగా ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుంది. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో జనసేన పార్టీ తరఫున ప్రచారం కోసం పవన్ కళ్యాణ్ ప్లాన్ చేశారు. ఏపీ ఎన్నికల ప్రచారం చేయడానికి స్టార్ క్యాంపెయినర్లను మిగతా 7లో



## నేరుగా నా గురించి మాట్లాడండి



- పవన్‌కు ముద్రగడ సవాల్
- ఇష్టానుసారంగా మాట్లాడటం సరికాదు..

**అమరావతి, ఏప్రిల్ 10 (ఆంధ్రపత్రిక):** జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై కాపు ఉద్యమ నేత, వైఎస్సార్‌సీపీ నేత ముద్రగడ మిగతా 7లో

## చర్యలకు సిద్ధంగా ఉండండి



- పతంజలి క్షమాపణలు తిరస్కారం..
- మీ క్షమాపణ మీద మాకు నమ్మకం లేదు..
- ఘాటుగా హెచ్చరించిన సుప్రీం ధర్మాసనం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 10 :** తప్పుదోవ పట్టించే ప్రకటనల కేసులో పతంజలి రెండోసారి క్షమాపణలు చెప్పడాన్ని సుప్రీం తిరస్కరించింది, మిగతా 7లో

## ముగింపు దశకు నిజం గెలవాలి

- 13న పెద్ద ఎత్తున ముగింపు సభకు ఏర్పాట్లు..
- గతేడాది అక్టోబర్‌లో 'నిజం గెలవాలి' యాత్ర ప్రారంభం
- బాధిత కుటుంబాలను పరామర్శించి..వారికి ఆర్థిక సాయం



**అమరావతి, ఏప్రిల్ 10 (ఆంధ్రపత్రిక):** టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి తలపెట్టిన 'నిజం గెలవాలి' యాత్ర ముగింపుకు వచ్చేసింది. ఎన్టీఆర్ జిల్లాలో ఈనెల 13న 'నిజం గెలవాలి' ముగింపు సభ నిర్వహించేలా ప్రణాళిక సిద్ధం మిగతా 7లో

## గ్రూప్-2 ప్రిలిమ్స్ ఫలితాలు విడుదల

- జూలై 28న గ్రూప్-2 మెయిన్స్ పరీక్ష..
- 1:100 నిష్పత్తిలో గ్రూప్-2 ప్రిలిమ్స్ ఫలితాలు

**విజయవాడ,ఏప్రిల్ 10 (ఆంధ్రపత్రిక):** గ్రూప్-2 పరీక్ష ప్రిలిమ్స్ ఫలితాలను ఏపీపీఎస్సీ బుధవారం నాడు ప్రకటించింది. ఫలితాలను ఏపీపీఎస్సీ వెబ్‌సైట్‌లో మిగతా 7లో




## ప్రచురణకర్తల పేర్లను తెలపాల్సిందే..

- హోర్డింగ్‌లకు సంబంధించిన లెక్కలు చెప్పాల్సిందే..
- రాజకీయ పార్టీలకు ఎన్నికల సంఘం షాక్..

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 10 :** రాజకీయ పార్టీలకు కేంద్ర ఎన్నికల సంఘం షాక్ ఇచ్చింది. హోర్డింగ్‌లకు సంబం ధించిన లెక్కలను సైతం వెల్లడించాలని సూచించింది. దీనికి సంబంధించి ప్రచురణకర్తల పేర్లను ప్రకటించాలని ఆదేశించింది. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏర్పాటు చేసే హోర్డింగ్స్ విషయంలో తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని సూచించింది. ఈ మేరకు మిగతా 7లో

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు: దేశోద్ధారక విశ్వదాత శ్రీ కాశీనాధుని నాగేశ్వరరావు పంతులు

# భారత్‌కు అమెరికా కితాబు

భారత్ - అమెరికా బంధాలు రోజు రోజుకు గట్టిపడుతున్నాయని చెప్పవచ్చు.ముఖ్యంగా పీవీ నరసింహారావు వేసిన పునాదులపైన ఆ బంధాలు మరింత దృఢపడుతున్నాయి. అమెరికాలోనివసించే భారతీయుల సంఖ్య కూడా గణనీయంగా పెరుగుతోంది.అగ్రరాజ్యంలో ఎవరు అధికారంలో వున్నా, భారతీయులు కీలక భూమిక పోషిస్తున్నారు. పాలనలో, రాజకీయాలలోనూ,ఐటీ పరిశ్రమలోనూ, ఆ దేశ ఆర్థిక వృద్ధిలోనూ మన పాత్ర ప్రశంసాపాత్రంగా ఉంటోంది.తాజాగా భారత్ పై అమెరికా రాయబారి కురిపించిన ప్రశంసలు,చేసిన వ్యాఖ్యలు ఈ తీరుకు అద్దం పడుతున్నాయి. ఎవరైనా అమెరికా వెళ్లాలని ఉవ్విళ్లూరుతారు!అమెరికా రాయబారి ఎరిక్ గార్సెట్టి మాత్రం భవిష్యత్తును దర్శనం చేసుకోవాలంటే భారత్ కు రండి..అంటూ పిలుపునిచ్చారు.ఎరిక్ ప్రస్తుతం అమెరికా రాయబారిగా మనదేశంలో వున్నారు. దిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన పాల్గొని ఉపన్యాసం అందించారు.అందులో ఆయన చేసిన వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి.ప్రపంచ దేశాలు అప్పుడే చర్చించుకోవడం మొదలుపెట్టాయి. "మేం ఇక్కడికి పాఠాలు బోధించేందుకు రాలేదు,నేర్చుకోవడానికి వచ్చాం " అని ఆయన అన్నారు.ఇరు దేశాల మధ్య అవగాహన కూడా బాగా పెరుగుతూ వస్తోందని చెప్పడానికి ఇది ఉదాహరణగా నిలుస్తుంది.అమెరికాలో ఖలిస్తాన్ ఉగ్రవాది గురు పత్వంత్ సింగ్ పన్నూ హత్యకు సంబంధించిన కుట్ర కేసులో భారతీయుడుపై అభియోగాలు వచ్చాయి. ఈ అంశం రెండు దేశాల బంధంపై ఎటువంటి ప్రభావం చూపిస్తుందో?అనే చర్చ పెద్దఎత్తున జరుగుతూనే వుంది.అయితే! ఈ కేసు దర్యాప్తు విషయంలో భారత్ అందిస్తున్న సహకారాన్ని అమెరికా మెచ్చుకుంటోంది. ఆ దేశ జాతీయ భద్రతా సలహాదారు జేక్ సలివాన్ కూడా అమెరికా -భారత్ బంధం పట్ల గొప్ప ఆశాభావాన్ని వ్యక్తం చేయడం కూడా గమనార్హం.రిచర్డ్ నిక్సన్ - ఇందిరాగాంధీ సమయంలో ఇరు దేశాల మధ్య బంధాలు ఏ మాత్రం బాగా ఉండేవి కాదు. పీవీ నరసింహారావు అద్భుతమైన బంధాన్ని ఏర్పరచారు. మన్మోహన్ సింగ్ అదే దారిలో నడిచారు. బుష్- సింగ్ కాలంలో ఈ స్నేహం ఎంతో వికసించింది. నరేంద్రమోదీ - డోనాల్డ్ ట్రంప్ సమయంలో మరింత ఆత్మీయంగా మారింది. జో బైడెన్ మొదటి నుంచి భారత్ పై ప్రత్యేకమైన అభిమానం,గౌరవం చూపిస్తూ వస్తున్నారు. ఆయన అధ్యక్షుడుగా అధికార పీఠం అధిరోహించినప్పటి నుంచి మరింత ప్రభావశీలంగా సాగుతోంది.బరాక్ ఒబామా పరిపాలనా కాలంలోనూ బాగా నడిచింది.డోనాల్డ్ ట్రంప్ మళ్ళీ అధ్యక్షుడుగా అధికారం చేపట్టడానికి సిద్ధమవుతున్నారు. జో బైడెన్ -ట్రంప్ మధ్య పెద్ద పోటీ నడుస్తోంది.భవిష్యత్తు ఎన్నికల్లో ఎవరు అధికారంలోకి వచ్చినా, ఇరుదేశాల ప్రయాణానికి ఎటువంటి ఢోకా ఉండదని అంచనా వెయ్యవచ్చు.వాణిజ్యం, పెట్టుబడుల పెరుగుదల,భద్రతా సహకారం మొదలైన విషయాల్లో భారత్ వైపు అమెరికా గట్టిగా నిలబడుతోంది. ప్రపంచ ఆర్థిక, వాణిజ్య వేదికలలో భారతదేశ స్థాయిని, ప్రాతినిధ్యాన్ని పెంచడంలో అమెరికా కీలక భూమిక పోషిస్తోంది.ఎగుమతులు,సాంకేతిక భాగస్వామ్యంతో ఉమ్మడి తయారీఅంశాల్లోనూ అగ్రరాజ్యం మనకు సంపూర్ణ సహకారాన్ని అందిస్తోంది.ప్రపంచంలో తమకు ఎంతో ఇష్టమైన దేశాలలో భారత్ తొలివరుసలో ఉంటుందని అమెరికా ప్రజలు అంటున్నారు. వస్తువులు, సేవలు రెండింటిలోనూ ద్వైపాక్షిక వాణిజ్యం పెరుగుతూ రావడం శుభ పరిణామం.బ్రిటిష్ పాలనా కాలంలోనూ, స్వాతంత్ర్యానంతర భారతంలోనూ చాలా ఏళ్ళు రెండు దేశాల మధ్య బంధాలు అంత ఆరోగ్యం లేవన్నది పచ్చినిజం.ముఖ్యంగా ఈ రెండు దశాబ్దాలలో ఆరోగ్యకరమైన బంధాలు సాగుతున్నాయి.మనదేశానికి ప్రత్యక్ష పెట్టుబడులు అందించే దేశాలలో అగ్రరాజ్యానిది విశిష్టమైన స్థానం.వాణిజ్య భాగస్వామిగా అమెరికాది రెండో స్థానం.అమెరికాలో మన భారతీయుల జనాభా సుమారు 1.35 శాతం వున్నట్లు సమాచారం.ఆ దేశంలో బాగా సంపాయిస్తున్న జాతుల్లో భారత జాతీయులకు సమున్నత స్థానం వున్నది.మన తెలుగువారి స్థానం గణనీయం.అక్కడ మన దేశ భాషలు మాట్లాడేవారిలో అందరి కంటే అగ్రస్థానం తెలుగువారిదే.ఆ తర్వాత తమిళ, బెంగాలీలు వస్తారు. ఆ తర్వాతి స్థానంలో హిందీ వుంది.1910 ప్రాంతంలో అమెరికాలోని భారతీయుల జనాభా కేవలం 2,545.2020 జనాభా లెక్కల ప్రకారం సుమారు 50లక్షలమంది వున్నారు.ఈ నాలుగేళ్లలో ఇంకా పెరిగారు.సాఫ్ట్ వేర్ రంగం అభివృద్ధిలోకి వచ్చాక అమెరికాలో నివసిస్తున్న తెలుగువారి సంఖ్య గణనీయంగా పెరుగుతూ వస్తోంది.2000ప్రాంతంలో మనవారు సుమారు 90వేల మంది ఉండేవారు. ప్రస్తుతం ఆ సంఖ్య దాదాపు 12లక్షల 40వేలకు పెరిగింది. వీరిలో ఉద్యోగస్తులతో పాటు విద్యార్థులు కూడా ఉంటారు.వివిధ రంగాల్లో అక్కడ రాణిస్తున్న మనవాళ్ళ పేర్లు చెప్పాలంటే పెద్ద జాబితా అవుతుంది.అయితే! మనవాళ్ళపై జాతి విద్వేషాలు, వైషమ్యాలు జరుగుతూనే వున్నాయి. అవి ఆగాలి.వీసా ఇబ్బందులు తీరడం లేదు.అవి తీరాలి.ఉద్యోగాల కల్పనలోనూ,జీత భత్యాల విషయంలోనూ అసమానతలు పెరుగుతూనే వున్నాయి.వీటికి చరమగీతం పాడాలి.ప్రపంచంలోనే భారత్ ది అతి పెద్ద మార్కెట్.జనాభాలో త్వరలోనే చైనాను సైతం మనం అధిగమిస్తాం.ఎల్లకాలం అగ్రరాజ్యంగా ఉండాలన్నది అమెరికా ఆశ.చైనాను దెబ్బకొట్టాలన్నది మరో వ్యూహం. ఇస్లాం తీవ్ర వాద భయాలు కూడా ఆ దేశానికి బాగా వున్నాయి. ప్రపంచ దేశాల ప్రయాణంలో భారత్ తో స్నేహం, సహకారం అమెరికాకు ఎంతో అవసరం.ఆర్థిక, రాజకీయ, సామాజిక స్వార్థంతో, మన దేశంతో అమెరికా గట్టి బంధాలను కోరుకుంటోంది. మనకు కూడా ఆ దేశంతో ఎంతో అవసరం ఉంది.అనేక అంశాలలో రెండు దేశాలు కలిసి సాగాల్సిన చారిత్రక అవసరాలు వున్నాయి.మానవవనరుల అభివృద్ధిలో మన ప్రయాణం ఆ దేశానికి ఎంతో నచ్చింది. రెండు దేశాల మధ్య ఇచ్చిపుచ్చుకొనే ధోరణులు మరింత పెరగాలి. మనం భవిష్యత్తులో ద్వితీయ స్థానాన్ని ఆక్రమిస్తే?అప్పుడు అమెరికా మనతో ఎలా ఉండబోతుందో కాలచక్రంలోనే తెలుస్తుంది. మొత్తంగా చూస్తే,అమెరికా దృష్టిలో మన గిరాకీ పెరిగింది.

# పీడిత జన బాంధవుడు జ్యోతి రావు పూలే



భారత జాతిపిత మోహన్ దాస్ గాంధీ కన్నా ముందే "మహాత్మునిగా""" భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ చే, ""గురువుగా" భావింప బడి, ప్రకటింప బడి, జన నీరాజనాలు అందుకున్న జ్యోతిరావు పూలే భారత ప్రప్రథమ సామాజిక తత్వవేత్త. కుల వ్యవస్థకు వ్యతిరేకంగా, అణచివేతకు గురవుతున్న ప్రజలకు ఆత్మస్థైర్యం అందించేందుకు, వారి హక్కుల కోసం, నిరంతరం అననుకూల పరిస్థితులలో పోరాటాలు చేసి సత్య ధర్మ శోధక మండలిని స్థాపించి, పలు సమస్యల పరిష్కారానికి కృషిచేసిన మహనీయుడు పూలే. సామాజిక తత్వవేత్తగా, ఉద్యమకారునిగా, సంస్కరణవాదిగా, సాంఘిక సేవా తత్పరునిగా, బాలికా విద్య ప్రోత్సాహకునిగా, మహిళా హక్కుల పరిరక్షకునిగా, కార్మిక పక్షపాతిగా, దీన జన బాంధవునిగా, లింగ వివక్షకు వ్యతిరేకిగా అణగదొక్కబడిన వర్గాల హృదయాలలో చిరస్థాయిగా నిలిచారు పూలే. 1827 ఏప్రిల్ 11న మహారాష్ట్ర ( బ్రిటిష్ ఇండియా)లో జన్మించిన పూలే. తండ్రి గోవిందరావు పీష్వాల కాలంలో పూల వ్యాపారం చేయడం వల్ల వారికి పూలే అని పేరు వచ్చింది. చిన్నతనంలో చదువు మానేసి, తిరిగి పుణేలో 1941లో క్రైస్తవ ముస్లిం మిత్రుల సహకారంతో , స్కాటిష్ మిషన్ లో చేరి విద్యాభ్యాసం కొనసాగించారు. పుస్తకపఠనం పై మక్కువ ఎక్కువ చూపారు. చదువుకునే సమయాన 1948లో బ్రాహ్మణ స్నేహితుని వివాహానికి హాజరైన సందర్భంగా బిసి "మాలి" కులానికి చెందిన పూలే కుల వివక్ష కు లోనై తీవ్ర మానసిక వ్యధ చెందారు. సదాశివ బిల్లాల్ గోవింద్ అనే బ్రాహ్మణ మిత్ర పరిచయం, సాన్నిహిత్యం, "థా మస్" రచన మానవ హక్కుల ప్రభావం, ఆయనపై ఎంతగానో ప్రభావం చూపింది. కులం, వర్గం, ప్రాంతం, లింగాది, వివక్షతలకు అవిద్యే కారణమని భావించి, తన భార్య సావిత్రిని బడికి పంపా రాయన. 1848 ఆగస్టులో బాలికల పాఠశాలను 51ు 52 లో మరో రెండు పాఠశాలలను ఆదర్శ దంపతులు స్థాపించారు. 1853లో దేశంలోనే మొదటిదిగా పూలే వితంతువుల అనాధ శిశువుల కోసం సేవా సదనం స్థాపించారు. శ్రామిక ప్రజల కోసం 1855లో 'రాత్రి బడి'ని స్థాపించారు.1864లో "బాలహత్య ప్రతిబంధక్ గృహ" గర్భస్రావ వ్యతిరేక కేంద్రాన్ని స్థాపించి, వితంతువులెట్కన గర్భిణీ స్త్రీలకు అండగా నిలిచారు.1868లో తన ఇంటి దగ్గరున్న స్నానాల తొట్టి వద్ద స్నానం చేసేందుకు అంటరాని వారికి కూడా అనుమతి ఇచ్చారు. బాల హత్య ప్రతిబంధక్ గృహలో జన్మించిన బ్రాహ్మణ వితంతు కుమారున్ని 1872 లో దత్తత స్వీకరించారు. తాను అనుభవించిన కుల వివక్ష ఇతరులకు అనుభవానికి రాకూడదని ఆకాంక్షించారు. సహ ధర్మ చారిణి సావిత్రి తో కలిసి 40 ఏళ్ల పాటు నిర్వహించిన సామాజిక ఉద్యమాలు, పూలే దంపతులకు పేద జనోద్ధారకులుగా సమాజంలో గుర్తింపు తెచ్చాయి. ఎక్కడ అన్యాయం, వివక్ష చోటు చేసుకుంటే, అక్కడ ఉద్యమం నడిపారు. అణగారిన వర్గాలకే కాదు, బాధితులైన అగ్రకుల వితంతు పునర్వివాహాలకు విశేష కృషి సలిపారు. బ్రాహ్మణ వితంతువులకు శిరోముండనాలు చేయమని క్షురకులచే సమ్మెలు చేయించారు.1871 లో సత్యశోధన పక్షాన దీనబంధు పత్రిక నడిపాడు. సహపంక్తి భోజనానికి సంసిద్ధత ప్రకటించారు. 1873 సెప్టెంబరు 24న సత్యశోధక సమాజాన్ని పూలే స్థాపించాడు. దేశంలోనే ఇది మొట్టమొదటి సంస్కరణోద్యమం. బొంబాయి నిర్మాణానికి తెలంగాణ నుండి వలస వెళ్ళి ఎదిగిన మున్నూరుకాపులే అధికం. బొంబాయిలో సత్యశోధక్ సమాజ్ శాఖ పుట్టింది సయాజీ నాగు మున్నూరుకాపు ఇంటిలోనే. పూలే సామాజిక సంస్కరణోద్యమానికి తుదిశ్వాస వరకు చేదోడు వాదోడై నిలిచిన జాయా కారాడీ లింగు తెలంగాణం కన్న మున్నూరు కాపు బిడ్డ. కారాడి లింగు తండ్రి జాయా ఎల్లప్పలింగు ముంబైలో భవన నిర్మాణ కాంట్రాక్టరు. పూలే కొంతకాలం భవన నిర్మాణ కాంట్రాక్టరుగా పనిచేశారు. అప్పుడే ఆయనకు ముంబై తెలుగు ప్రజల పితామహునిగా ప్రసిద్ధులైన కాంట్రాక్టరు రామయ్య వెంకయ్య అయ్యవారితో పరిచయమైంది. వెంకయ్య పూలేను ముంబైకి ఆహ్వానించి, తోటి కాంట్రాక్టర్లతో కలిసి సత్యశోధక సమాజాన్ని విస్తరింప జేయడానికి, పాఠశాలలను ఏర్పాటుచేసి నడపడానికి ఆర్థిక, హార్దిక సహాయాలను అందించారు. సత్యశోధక సమాజానికి తెలుగువారి విరాళాలే ప్రధాన ఆర్థిక వనరుగా ఉండేవి. వెంకయ్య ఇల్లే అనాథ బాలల ఆశ్రమంగా ఉండేది. వారిని గొప్ప విద్యా వంతులుగా, సత్యశోధకులుగా చేసిన ఘనత వెంకయ్యదే. పూలే ప్రసిద్ధ గ్రంథం "గులాంగిరి" పుస్తక ప్రచురణ 1873లో వెంకయ్యనే ప్రచురించారు. 1882లో హంటర్ కమిషన్‌కు' శూద్రాతి శూద్రులకు చదువు చెప్పించాల్సిన అవసరం ఉందని నివేదికలిచ్చి, అస్పృశ్యుల కోసం బ్రిటిష్ వారిచే పాఠశాలల్ని ఏర్పాటు చేయించారు. 83 లో కల్టివేటర్ విప్ కార్డ్ ( సేద్య గాడిపై చర్నాకోల) ముప్పై మూడు వ్యాసాల పుస్తకాన్ని సార్వజనిక సత్య ధర్మ పేరున ప్రచురించారు. బ్రాహ్మణేతరులచే జరిపించిన కులాంతర వివాహాలు చెల్లవని బ్రాహ్మణులు తీర్మానాలు చేస్తే, సత్యశోధన మండలి ద్వారా కోర్టుకు వెళ్లారు. 1990లో కోర్టు పూలే వాదనను సమర్థించింది. తద్వారా పూలే అమితానందం చెందారు. ఆయన వ్రాసిన 33 ఆర్టికల్స్ గల "సార్వజనిక్ సత్యధర్మ" పుస్తకంలో కుటుంబ సృష్టి నియమాల గురించి వివరిస్తూ ప్రపంచం మొత్తాన్ని ఒక కుటుంబంగా వ్యక్తీకరించారు. సామాజిక ప్రజాస్వామ్యం సాధించటం భారత దేశానికి ముఖ్యమనే మహత్తర సందేశాన్ని అందించిన మహాత్మ పూలే తన గురువు అని డా బి.ఆర్. అంబేద్కర్ ప్రకటించారు. పూలేకు కేవలం కుల వ్యవస్థ వ్యతిరేకతే కాదు, సామ్రాజ్యవాద వ్యతిరేకత, కార్మికవర్గ, రైతాంగ పక్షంగా పోరాడే అవగాహన, కార్యాచరణ ఉన్నాయి. అనారోగ్యానికి గురై పడకకే పరిమితం అయిన సమయాన, తాను మృతి చెందాక, ఎవరు ఏ బాధ్యతలు స్వీకరించాలో వివరించి సామాజిక ఉద్యమాలు, విస్తరింపచేసి, ప్రగతి మార్గంలో ప్రజలను తీసుకెళ్లాలని నొక్కి చెప్పి, తన ఆదర్శాలను కొనసాగించాలని హితవు పలికి 63వ ఏట 1890 నవంబర్ 28న గురువారం రాత్రి ప్రార్థనా గీతాల మధ్య దీర్ఘ నిద్రకు పూలే ఉపక్రమించారు. భార తావనిలో గొప్ప సాంఘిక సంస్కర్తగా ఆచంద్ర తారార్కం మహాత్మ పూలే మిగిలి పోనున్నారు.

రామ కిష్టయ్య సంగన భట్ల...

# పత్రికా సంపాదకునిగా ప్రజాప్రతినిధిగా సి.వై.చింతామణి



కుటుంబంలో పుట్టిన తెలుగుగడ్డ ఇంగ్లీషు వంటబట్టక ఇంటర్మీడియట్ తప్పి చదువుకు స్వస్తి పలికారు. తెలుగు బుడతడు ఇంగ్లీషు పత్రికలకు సంపాదకుడవటం ఆశ్చర్యం కలిగించే విషయం. పైగా డాక్టరేటు అందుకున్నారు. బ్రిటిష్ ప్రభుత్వం నుంచి 'సర్' బిరుదు కూడా అందుకున్నారు. మెట్రిక్యులేషన్ ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులైనా ఇంటర్మీడియట్‌లో డింకీలు కొట్టి కళాశాల వైపు వెళ్ళటం విరమించుకున్నారు. 18 ఏళ్ల వయసులోనే 'వైజాగ్ స్పెక్టేటర్' పత్రిక సంపాదకునిగా నియమితులయ్యారు. తుదిశ్వాస విడిచే వరకు ఆంగ్ల దినపత్రికల సంపాదకునిగా బాధ్యతలు నిర్వర్తించారు. ఒక హస్తం ప్రతికారంగానికి బాసటగా నిలిస్తే, మరో హస్తం రాజకీయాలకు ఆలంబనగా నిలిచింది. పత్రికారంగంలో కొనసాగుతూనే, స్వాతంత్ర్య సమరయోధునిగా గుర్తింపు తెచ్చుకున్నారు. స్వాతంత్ర్య సముపార్జన కోసం ఉద్యమాలు కొనసాగిస్తూనే, మహాత్మాగాంధీ ప్రారంభించిన సహాయ నిరాకరణోద్యమం, శాసనోల్లంఘన ఉద్యమం వాటికి వ్యతిరేకంగా వ్యాసాలు రాసేవారు. మోతీలాల్ నెహ్రూ, మదన్ మోహన్ మాలవ్యా లాంటి ఉద్దండులు ప్రారంభించిన "లీడర్" ఆంగ్లపత్రికకు సంపాదకునిగా కొనసాగుతూ, గాంధీజీకి వ్యతిరేకంగా రాస్తున్న సంపాదకీయాలు పత్రిక యజమానులకు మింగుడు పడేవి కావు. "గాంధీజీని విమర్శించటం మానుకో" అని యాజమాన్యం సంపాదకునికి సూచించటం కూడా జరిగింది. "సంపాదకత్వానికి రాజీనామా చేస్తాను కాని 'సూటి-ఘాటు' రాతలు మానను" అని నిష్కర్షగా చెప్పటంతో యాజమాన్యం మారు మాట్లాడలేక పోయింది. "ఆ సంపాదకీయాలు స్వాతంత్ర్య సమరయోధుల్ని ఉత్తేజ పరుస్తున్నాయి. ఆ సూచనలు నా కెంతో ఉపకరిస్తున్నాయి" అంటూ గాంధీజీ ప్రశంసించటంతో ప్రతికా యాజమాన్యం మిన్నకుండి పోయింది. మహాత్మాగాంధీ చేత ప్రశంసలందుకున్న ఆ ఆంగ్ల పత్రిక సంపాదకుడు, ఒకనాడు తెలుగు గడ్డపై పుట్టి, తెలుగుగడ్డపై పెరిగిన తెలుగు బాలుడు - చరిత్రలో నిలిచిన సి.వై. చింతామణి.ఆంగ్ల పత్రికల్లో తెలుగువారి ప్రజ్ఞా, ప్రాభవాలు చూపించిన సి.వై. చింతామణి పూర్తి పేరు చిర్రావూరి యజ్ఞేశ్వర చింతామణి. వీరు 1880 ఏప్రిల్ 10న విజయనగరంలో జన్మించారు. పూర్వాచార పరాయణత్వానికి, సనాతన సంప్రదాయాలకు నిలయమైన ఒక మధ్య తరగతి కుటుంబంలో చింతామణి జన్మించారు. వీరి తండ్రి రామ సోమయాజులు. ఆనాటి విజయనగర సంస్థానంలో వైదిక సలహాదారు. అది వారికి వారసత్వం. తన కొడుకు కూడా తన వలెనే విజయనగర సంస్థానంలో కొనసాగాలని, అందుకవసరమైన వేదవిద్యను కొడుకుకు నేర్పించాలన్నది తండ్రి అభిలాష. సంస్థానాధీశుని తనయులైన ఆనంద గజపతిరాజుకు అది ఇష్టం లేదు. చింతామణికి ఆంగ్ల విద్య నేర్పించాలన్నది ఆనంద గజపతిరాజు పట్టుదల. విజయనగరంలోని చిన్నపల్లెవారి వీధిలో జన్మించిన చింతామణి, ప్రాథమిక విద్య అక్కడే పూర్తి చేసి, యం.ఆర్. కళాశాలలో ఇంటర్మీడియట్‌లో చేరారు. ఉత్తీర్ణులు కాలేకపోయారు. మెట్రిక్ చదివే నాటి నుంచి ఆంగ్ల పత్రికలు చదవటం అలవాటు చేసుకున్నారు. లెక్కల్లో వెనకబడి ఇంటర్ తప్పిన చింతామణి, ఆంగ్లభాషపై మంచి పట్టు సంపాదించుకున్నారు. పత్రికలకు వ్యాసాలు రాయటం కూడా అలవాటు చేసుకున్నారు. ఆ రోజుల్లో విజయనగరంలో 'యంగ్ మెన్ అసోసియేషన్' అని ఒక సామాజిక వేదిక నడుస్తుండేది. చింతామణి దానిలో చేరి కార్యదర్శి స్థాయికి ఎదిగి, ఉపన్యాసాలివ్వటంలో దిట్టగా గుర్తింపు పొందారు. ఆ రోజుల్లో జగన్నాథ శాస్త్రి విశాఖపట్నం నుంచి 'వైజాగ్ స్పెక్టేటర్' అనే పత్రికను నడిపేవారు. చదువు కొనసాగిస్తూనే చింతామణి ఆ పత్రికకు వ్యాసాలు రాసేవారు. ఇంటర్మీడియట్ తప్పి ఖాళీగా ఉంటున్న చింతామణికి జె.వి. జగన్నాథ శాస్త్రి 'వైజాగ్ స్పెక్టేటర్' పత్రిక సంపాదకత్వ బాధ్యతలు అప్పగించారు. అప్పటికి చింతామణికి 18 ఏళ్ళు మాత్రమే! ఆ వయసులో పత్రికా సంపాదకులైన వారు మనకు చరిత్రలో అరుదుగా కనిపిస్తారు. 1898 ఆగస్టు 24న సంపాదకత్వ బాధ్యతలు చేపట్టిన చింతామణి కొద్దికాలం తర్వాత ఆ పత్రిక హక్కులను కొనుగోలు చేసి, పత్రికా కార్యాలయాన్ని విజయనగరానికి మార్చారు. పత్రిక పేరును "ఇండియన్ హెరాల్డ్"గా మార్చారు. ఇక్కడ విచిత్రమైన విషయం ఒకటుంది. 'వైజాగ్ స్పెక్టేటర్' సంపాదకునిగా పనిచేసిన చింతామణి నెల జీతం 30 రూపాయలు. ఆ పత్రికను కొనుగోలు చేసింది కేవలం మూడు వందల రూపాయలకు. ఆ పత్రిక నిర్వహణ బాధ్యతలన్నీ ఆయనే స్వయంగా నిర్వహించుకునేవారు. ఇప్పటిలా డి.టి.పి., టైప్ చేయటం లాంటివి లేవు. అక్షరాలు కూర్చుకోవాలి. వరుసలు పేర్చుకోవాలి. దీనినే కంపోజింగ్ అనేవారు. వాటిని కాగితం మీద ముద్రించి ప్రూఫ్ రీడింగ్ చేయాలి. పత్రికకు రిపోర్టింగ్, సబ్ ఎడిటర్, మానేజరు, ఎడిటర్. . . ఇలా బాధ్యతలన్నీ ఆయనే సమకూర్చుకునేవారు. అయినా, అప్పటి పరిస్థితుల దృష్ట్యా పత్రిక మూతపడక తప్పలేదు. అటు తర్వాత మద్రాసుకు మారి "మద్రాసు స్టాండర్డ్" పత్రికలో కొంత కాలం పనిచేశారు. అనంతరం అలహాబాదు వెళ్లి, అక్కడ నుంచి వెలువడే "ది ఇండియన్ పీపుల్' అనే ఆంగ్ల వారపత్రికలో చేరారు. 1909లో "ది లీడర్" అనే పత్రికలో సంపాదకునిగా చేరారు. సుమారు 32 ఏళ్ల పాటు ఆ పత్రిక సంపాదకునిగా బాధ్యతలు నిర్వర్తించారు. పత్రికా నిర్వహణలో దేశ హితానికి పెద్ద పీట వేసేవారు. జర్నలిజం వృత్తిలో ప్రవేశించిన వారిని ప్రోత్సహించటమే కాదు, తన క్రింది ఉద్యోగులను సైతం 'నా జర్నలిస్టు సహచరుడు' అని ఇతరులను సంబోధించటం చింతామణిలోని ఔన్నత్యం. రోజుకు 18 నుంచి 20 గంటలు పనిచేసే వారట. అందువల్లనే ఆయన ఆరోగ్యం చెడిపోయిందని వారి అనుయాయులు చెపుతారు. చివరి రెండేళ్ళు అరడజను రోగాలు వారిని బాధించేవట. అంతమాత్రాన వారు బాధ్యతలను విస్మరించలేదు. వారి జీవితంలో చిట్టచివరి రోజు 1941 జూలై 1న కూడా ఆయనే స్వయంగా సంపాదకీయం రాయటం విశేషం.పత్రికారంగానికే వారి సేవలు పరిమితం కాలేదు. రాజకీయ నాయకునిగా కూడా ప్రజలకు సేవలందించారు. 1916 నుంచి 1922 వరకు, 1927 నుంచి 1936 వరకు ఉమ్మడి మద్రాసు రాష్ట్ర శాసనమండలి సభ్యునిగా బాధ్యతలు నిర్వర్తించారు. 1921 నుంచి 1923 వరకూ యునైటెడ్ ప్రావిన్సెస్ ప్రభుత్వంలో చింతామణి విద్య, పారిశ్రామిక శాఖల మంత్రిగా పనిచేశారు. ఆయన విద్యాశాఖ మంత్రిగా కొనసాగుతున్న తరుణంలో అలహాబాద్ విశ్వవిద్యాలయం ఉపకులపతికి, గవర్నరుకు మధ్య వివాదం తలెత్తి, వారిద్దరూ సంబంధిత శాఖా మంత్రిని సంప్రదించకుండా నిధులు విడుదల చేయటం పట్ల నిరసన వ్యక్తం చేస్తూ చింతామణి, 1923 ఏప్రిల్ 19న మంత్రి పదవికి రాజీనామా చేశారు.1939లో బ్రిటిష్ ప్రభుత్వం చింతామణికి 'సర్' బిరుదునిచ్చి సత్కరించింది. అలహాబాదు విశ్వవిద్యాలయం, బెనారస్ హిందూ విశ్వవిద్యాలయాలు గౌరవ డాక్టరేటులు యిచ్చి సత్కరించాయి. దీర్ఘకాలం పత్రికారంగంలో కొనసాగిన చింతామణిని "పోప్ ఆఫ్ ఇండియన్ జర్నలిజం"గా పలువురు మేధావులు ప్రశంసించారు. ఆయన రాసిన "ఇండియన్ హిస్టరీ సిన్స్ మ్యూటినీ" అనే ఆంగ్ల గ్రంథం భారతదేశ రాజకీయ ప్రామాణిక గ్రంథంగా గుర్తింపు పొందింది.

దాసరి ఆళ్వారస్వామి

# తర్పణం..!

ఎన్ని రకముల తర్పణాలు ఉన్నాయో తెలుసుకుందామా....!తృప్తినిచ్చే అర్పణం తర్పణం అంటారు.1.) తర్పణం అంటే ఏమిటి? పితృదేవతలకు తృప్తినిచ్చి, వారికి ఊర్ధ్వ లోకాలను ప్రాప్తించేలా చేయడమే తర్పణం. విధి విధానాలను బట్టి, సందర్భాన్ని బట్టి తర్పణం పలురకాలు.2. ) తర్పణము ఎన్నిరకాలు ?తర్పణము రెండు విధములుగా చేయ వచ్చును అవి సకామ లేక నిష్కామములు.సకామ తర్పణములో కొన్ని ప్రత్యేక ద్రవ్యముల ద్వారా తర్పణము చేస్తారు. నిష్కామ తర్పణము జలముతో చేయబడుతుంది. ఋగ్వేదులు, యజుర్వేదులు, సామ, అధర్వణ వేదాలను అనుసరించేవారు ఒక్కో రకమైన తర్పణ విధానాన్ని అవలంబిస్తారు.ప్రధానంగా తర్పణాలు నాలుగు రకాలు.1-గరుడ తర్పణం : -ఎవరైనా పరమపదించిన రోజున చేసే తర్పణాన్ని గరుడ తర్పణం అంటారు. 2-బ్రహ్మ యజ్ఞ తర్పణం : నిత్యానుష్టానం లో భాగంగా విడిచే తర్పణాలు ఇవి. 3-పర్వైణి తర్పణం : -యేటా చేసే పితృకర్మల తరువాతిరోజు ఇచ్చే తర్పణాలు.4-సాధారణ తర్పణం : - అమావాస్య రోజున, పుణ్యనదీ స్నానాలలో, పుష్కరాలలో, సంక్రమణ, గ్రహణ సమయాలలో విడిచే తర్పణాలు. మన ఋషులు ఇటువంటి తర్పణా లను 96 పేర్కొన్నారు.3.) తర్పణాలు ఎందుకు వదులుతాము?తర్పణము చేయడము వలన దేవతలు శీఘ్రముగా సంతుష్టులౌతారు. లేదా వారిని సంతృప్తి పరచే విధిని తర్పణము అని అందురు. దేవతలను ప్రసన్నము చేసుకొనబడుటకు, వారిని ప్రీతీ చేయుట కొరకు ఈ తర్పణము వదల బడుతుంది.4.) ఏ తర్పణానికి ఎటువంటి ఫలితం ఉంటుంది ?1. తేనె ద్వారా తర్పణము చేయడము వలన అన్ని కోరికలు నెర వేరుతాయి, అన్ని పాతకములు నాశనము అవుతాయి.2. కర్పూర జలముతో తర్పణము చేస్తే, రాజు వశ మౌతాడు .3. పసుపు కలిపిన జలముతో తర్పణము చేస్తే, సామాన్య వ్యక్తి వశమౌతాడు.4. ఆవు నేతితో తర్పణము చేస్తే, 5. కొబ్బరి నీళ్ళతో తర్పణము చేస్తే, సర్వ సిద్ధి 6. మిరియాలు కలిపిన జలముతో తర్పణము చేస్తే.. శత్రు నాశనము.5. )తర్పణం ఎలా వదలాలి ?కల్పోక్త ప్రకారముగా సాధకుడు, స్నాన, పూజా, హోమ సమయము లందు ప్రతి రోజు దేవతల ప్రీతి కొరకు తర్పణము గావించవలయును. దేవతలకు వారి నామ మంత్రములు ఉచ్చరించుచు, దేవ తీర్థము ద్వారా తర్పణము చేయ వలెను. వారి నామములకు "స్వాహా" చేర్చి తర్పణము లీయవలెను.(అగ్ని పురాణము, బ్రహ్మ పురాణము, మంత్ర మహోదధి నుంచి సేకరించ బడినది)మహాలయ పక్షాలు ఎలా పెట్టాలి?మరణించిన తండ్రి , తాత , ముత్తాతలను తలచుకుని పుత్రులు నిర్వహించే శ్రాద్ధ తర్పణ , పిండప్రదానాది పితృయజ్ఞ విధులన్నీ జరుపుకోవడానికి నిర్దేశించిన ఈ పదున్కెదు రోజులనే మహాలయ పక్షాలు అంటారు. వీటినే పితృపక్షము అనీ అపరపక్షములనీ కూడా అంటారు. మరణించిన మన పితృదేవతలకు భక్తిగా ఆహారాన్ని అందించి , వారి ఆకలి తీర్చడమే ఈ మహాలయ పక్షముల ముఖ్యోద్దేశము. భాద్రపద బహుళపాడ్యమి నుంచి భాద్రపద అమావాస్య వరకు మధ్యనున్న పదిహేను రోజులు మహాలయ పక్షములు అంటారు. మరణించిన తండ్రి , తాత , ముత్తాతలను తలచుకుని పుత్రులు నిర్వహించే శ్రాద్ధ తర్పణ , పిండప్రదానాది పితృయజ్ఞ విధులన్నీ జరుపుకోవడానికి నిర్దేశించబడిన ఈ పదున్కెదు రోజులనే మహాలయ పక్షాలు అంటారు.పితృదేవతలకు.... ఆకలా...? అనే సందేహం కలుగవచ్చు. ఈ కనిపించే సకల చరాచర జగత్తు మొత్తం ఆకలి అనబడే సూత్రం మీదనే నడుస్తోంది.అన్నాద్భవంతి భూతాని పర్జన్యాదన్న సంభవఃయజ్ఞాద్భవతి పర్జన్యో యజ్ఞఃకర్మ సముద్భవఃఅన్నం వలన ప్రాణికోటి జన్మిస్తుంది. వర్షం వలన అన్నం లభిస్తుంది. యజ్ఞం వలన వర్షం కురుస్తుంది. ఆ యజ్ఞం కర్మ వలననే సాధ్యమౌతుంది. అంటే... అన్నం దొరకాలంటే మేఘాలు వర్షించాలి. మేఘాలు వర్షించాలంటే... దేవతలు కరుణించాలి. దేవతలు కరుణించాలంటే వారి ఆకలి తీరాలి. వారి ఆకలి తీరాలంటే యజ్ఞాల ద్వారా వారి వారి హవిర్భాగాలు వారికి అందజేయాలి. ఎందుకు ఇంత తతంగం అని అడగొచ్చు.మరణించిన ప్రాణి ఆత్మ రూపంలో పితృలోకంలో ఉంటుంది. ఆ ఆత్మ తన పూర్వకర్మానుభవం కోసం తిరిగి ఈ భూమిమీద జీవాత్మగా అవతరించడానికి ... అన్నాన్ని ఆశ్రయించి, తద్వారా పురుష ప్రాణి దేహంలో ప్రవేశించి, శుక్ల కణముగా రూపొంది, స్త్రీ గర్భకోశంలో ప్రవేశించి, శిశువుగా రూపాంతరం చెంది ఈ భూమి మీదకు వస్తుంది.మరణించిన మన పితరులకు మోక్షం కలగాలంటే కర్మ పరిపక్వం కావాలి. అలా జరగాలంటే...పితృదేవతలు దేహధారణ చేసి ఈ లోకంలోకి రావాలి. అలా రావాలంటే వారికి అన్నాన్ని అందించాలి. అది రక్తం పంచుకు పుట్టిన పుత్రులే అందించాలి. అప్పుడే వారికి పితృఋణం తీరుతుంది. ఋణం తీరడమే మోక్షం అంటే. ఎవరికైనా ఇంతే..తద్దినాలు పెడుతున్నాం కదా... మహాలయ పక్షాలు పెట్టాలా?అనే సందేహం తిరిగి కలుగవచ్చు. మరణించిన తండ్రి తిథినాడు పుత్రుడు తద్దినం పెట్టడం హిందూ సాంప్రదాయంలో అనాది నుంచి వస్తున్న ఆచారం. పితృతిథినాడు పుత్రుడు తన తండ్రి , తాత , ముత్తాతలను తలచుకుని పితృయజ్ఞాన్ని నిర్వహిస్తాడు. మరి పుత్రులు లేనివారి సంగతి ఏమి ? వారి గతి అధోగతేనా ? అంటే కాదు. అంటుంది శాస్త్రం. మన కుటుంబాలలో ఏ కారణం చేతనో పెళ్ళికాని సోదర , సోదరీలు మరణించి ఉండవచ్చు. లేదా పెళ్ళయినా సంతానం కలుగని దంపతులు మరణించి ఉండవచ్చు. లేదా ప్రమాదాల్లో మరణించిన చిన్న పిల్లలు ఉండవచ్చు. లేదా యుద్ధాలలో కానీ, శిక్షల ద్వారా కానీ, ఆత్మహత్యల ద్వారాకానీ, ప్రకృతి వైపరీత్యాల (భూకంపాలు, వరదలు) ద్వారా కాని గుర్తు తెలియక మరణించి ఉండవచ్చు. అటువంటి వారందరికి కూడా తిలోదకాలిచ్చి వారిని ఊర్ధ్వలోకాలకు పంపడం కోసం ఈ మహాలయ పక్షాలు నిర్దేశించబడ్డాయి. పితృతిథి నాడు మూడు తరాల వారికి (తండ్రి , తాత , ముత్తాత) మాత్రమే తిలోదకాలతో పిండప్రదానం ఇవ్వబడుతుంది. కానీ ఈ మహాలయ పక్షాలు, పదిహేను రోజులు వంశంలో మరణించిన వారందరికీ మాత్రమే కాక , పుత్రులు లేని గురువులకు (గురువు కూడా తండ్రితో సమానం) స్నేహితులకు కూడా తిలోదకాలతో, పిండప్రదానం ఇచ్చే అర్హత, అధికారం ఉంది. దీనినే సర్వకారుణ్య తర్పణ విధి అంటారు. ఏ కారణం చేతనైనా తద్దినం పెట్టలేని పరిస్థితి ఏర్పడి, తద్దినం, పెట్టకపోతే ఆ తద్దినం పెట్టని దోషం మహాలయం పెట్టడం వలన పోతుంది. పితృయజ్ఞం చేసిన వారసునికి సకల ఐశ్వర్యాలు కలగాలనీ .... పిల్లపాపలతో ఆనందంగా ఉండాలనీ దీవిస్తారు.మహాలయ పక్షాలు ఎలా పెట్టాలి?సాధారణంగా తండ్రి చనిపోయిన తిథినాడు మహాలయం పెట్టడం ఉత్తమమం. ఏ కారణం చేతనైనా అలా పెట్టడం వీలుకాని పరిస్థితిలో మహాలయ అమావాస్యనాడు పెట్టడం ప్రశస్తం. దీనినే సర్వ పితృ అమావాస్య అంటారు. ఈ రోజునే మరణించిన బంధువులందరికీ... వారి వారి తిథులతో సంబంధం లేకుండా



మహాలయం పెట్టాలి.క్రింది సంవత్సరం చనిపోయిన వారికి భరణి లేక భరణి పంచమి తిథులలో అనగా మహాలయ పక్షాలు మొదల్కెన 4 లేక 5 రోజున మహాలయం పెట్టాలి.భార్య మరణించిన వాడు అవిధవ నవమినాడు అనగా తొమ్మిదవ రోజున మహాలయం పెట్టాలి. ఆ రోజున సుమంగళిగా మరణించిన తన భార్యను తలచుకుని ఒక సుమంగళికి భోజనం పెట్టి , పసుపు , కుంకుమ , గాజులు , పూవులు , చీర , పెట్టి సత్కరించి పంపాలి.చిన్న పిల్లలు చనిపోతే... వారికి పన్నెండవ రోజున మహాలయం పెట్టాలి. చిన్న పిల్లలు అంటే ఉపనయన వయస్సు (పది సంవత్సరములు) దాటనివారు. ఒకవేళ పది సంవత్సరముల వయస్సు లోపే ఉపనయనము జరిగి ఉంటే... ఆ పిల్లవాడు మరణించిన తిథినాడే మహాలయం పెట్టాలి.

ఎస్. రమేష్ (సీనియర్ జర్నలిస్ట్)



# వైసిపిని గెలిపించండి

అనకాపల్లి, ఏప్రిల్ 10 (ఆంధ్రపత్రిక):గవరపాలెం వైయస్సార్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి మలసాల భరత్ కుమార్‌ను ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాల నాయుడు ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ బుధ వారం అనకాపల్లి పార్లమెంటరీ సభ్యురాలు, పార్ల మెంట్ పరిశీలకులు డాక్టర్ సత్యవతమ్మ 80 వార్డు గవరపాలెంలో డోర్ టు డోర్ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళుతూ ఆమె ఆ ఇం ట్లో ఉన్న ఓటర్లతో ప్రత్యేకంగా మాట్లాడి రానున్న ఎలక్షన్లలో భారత్‌ను ముత్యాల నాయుడును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్ల ను కూడా వేసి జగన్మోహన్ రెడ్డిని ముఖ్య మంత్రిని చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్ర మంలో ఆమె వెంట అనకాపల్లి వైయస్సార్ పార్టీ అభ్యర్థి మల సాల భరత్ కొణితాల నీలిమ భాస్కర్. నువ్వు అంబి కా చైర్మన్ కొణతాల మురళి నాయకులు కార్యకర్తలు మహిళలు వైఎస్ఆర్ పార్టీ కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రచారం నిర్వహించారు.




# బోగస్ ఓట్లపై కొణతాల రామకృష్ణ ఆగ్రహం

అనకాపల్లి, ఏప్రిల్ 18 (ఆంధ్రపత్రిక):అనకాపల్లి నియోజకవర్గ బోగస్ ఓట్లపై ఉమ్మడి అభ్యర్థి కొణతాల రామకృష్ణ బుధవారం జరిగిన విలేకరి సమావేశంలో మాట్లాడుతూ ఇంత పెద్ద దేశంలో ఎలక్షన్ ప్రక్రియ సజావుగా జరగాలని.ఎలక్షన్స్ సజావుగా జరగాలంటే ముందుగా ఓటర్ లిస్ట్ సక్రమంగా ఉండవలసిన అవసరం ఉంది అన్నారు. గత 35 సంవత్సరాలగా ఎలక్షన్స్ చూస్తున్నాము కానీ ఎప్పుడూ ఇలాంటి ఓటర్ లిస్ట్ చూడలేదని అన్నారు. ఇప్పుడున్న ఓటర్ లిస్ట్ చూస్తేఅయోమయానికి గురికావాల్సి వస్తుందని అన్నారు.గతంలో ఆంధ్ర రాష్ట్రంలో తిరుపతి బై ఎలక్షన్ లో సుమారు 35,000 బోగస్ ఓట్ల కార్డులను డౌన్లోడ్ చేసుకొని ఆ ఎన్నికల్లో అధికార పార్టీ గెలుపొందడం జరిగిందని. అనకాపల్లి నియోజకవర్గంలో ఇప్పుడు వరకు సుమారు 18 వేల బోగస్ ఓట్లు తొలగించడం జరిగిందన్నారు.ఇది పొరపాటున జరిగి ఉంటే తప్పు కాదని కానీ అధికార పార్టీ ఉద్దేశపూర్ంగానే చేస్తుందన్న అనుమానం మాకు ఉంది అని అన్నారు.ఇంకా అనకాపల్లిలో ఒకే డోర్ నెంబర్ పై200 నుంచి 300 వరకు బోగస్ ఓట్లు ఉన్నాయని తక్షణమే ఎలక్షన్ కమిషన్ దృష్టి పెట్టి ఇలాంటి వాటిని తొలగించవలసిన అవసరం ఉందని రామకృష్ణ తెలిపారు.ఈ కార్యక్రమంలో అనకాపల్లి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పీలా గోవింద సత్యనారాయణ, తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ ఇంచార్జ్ బుద్ధ నాగ జగదీశ్వరరావు, మల్ల సురేంద్ర, పొన్నగంటి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ మావుళ్ళమ్మ జాతర మహోత్సవాలు

నరసాపురం/మొగల్తూరు, ఏప్రిల్ 10 (ఆంధ్రపత్రిక): పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం కేపీ పాలెం నార్త్ గ్రామం రాజుగారి ఒడ్డులో వేంచేసి ఉన్న శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి ఆలయం నందు జాతర మహోత్సవాలు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ప్రతి ఏడాది ఉగాది పర్వది నాన్ని పురస్కరించుకుని మూడు రోజులు పాటు మావుళ్ళమ్మ జాతర మహోత్సవాలు ఘనంగా కమిటీ సభ్యులు నిర్వహిస్తుంటారు. అదే తరహాలో ఈ యాదది కూడా కమిటీ సభ్యు లు శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు అత్యంత వైభవముగా నిర్వ హించారు. యాత్ర మహోత్సవంలో భాగం గా గ్రామానికి చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి మొక్కుబ డులు తీర్చుకుని దర్శించుకున్నారు.



# ఘనంగా పుంతలో ముసలమ్మ అమ్మవారి జాతర

నరసాపురం/మొగల్తూరు ఏప్రిల్ 1 (ఆంధ్రపత్రిక): పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం కేపీ పాలెం సౌత్ గ్రామంలో వేంచేసియున్న శ్రీ శ్రీ పుంతలో ముసలమ్మ అమ్మవారి ఆలయం నందు జాతర మహోత్సవాలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. జాతర ప్రారంభంలో గలగల ట్రూపు బుట్ట బొమ్మలు, కాళికా బేతాళ ట్రుపు, కోబ్రా డాన్స్ తీన్మార్ డప్పులతో అమ్మవారి ఊరేగింపు జాతర ప్రారంభం అత్యంత వైభవంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన భక్తులు అమ్మవారిని పసుపు కులంకుమ బియ్యము బెల్లం ముక్క అగరత్తులు అరటి పళ్ళు నగదు సమర్పించి భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. బుధవారం ఉదయం భక్తులు అమ్మవారికి ఆలయమునందు భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. రాత్రి కే.పీ.పాలెం నార్త్ గ్రామం కందుల పాటి వారి మెరక కు చెందిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర బాల భక్త సమాజం ఆర్గనైజర్ జవాది కృష్ణ వారి బృందం సభ్యులచే చేపట్టిన భజన అమ్మవారి భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

# ఆలయాలను దర్శించుకున్న మలసాల భరత్ కుమార్



అనకాపల్లి, ఏప్రిల్ 10 (ఆంధ్రపత్రిక):అనకాపల్లి అసెంబ్లీ నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ కుమార్ దంపతులు క్రోధీ నామ సంవత్సరం సందర్భంగా పలు ఆలయాలను దర్శించుకున్నారు. అనకాపల్లి తాకాసు వీధి చిన్న నూకంబిక అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు భరత్ కుమార్ దంపతులను శాలువాతో సత్కరించి మెమెంటో అందజేశారు. అనకాపల్లి లక్ష్మీదేవి పేటలో మల్లమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకున్నారు. అనకాపల్లి మండలం, బట్లపూడి గ్రామంలో గాటిరత్నం పేరంటాలు అమ్మవారిని మోదకొండమ్మ తల్లి పండుగ మహోత్సవం సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో జానకిరామరాజు, జాజుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాళీపట్నంలో నేడు శ్రీ గంట్లమ్మ అమ్మవారి

# జాతర ముగింపు అన్న సమారాధన

మొగల్తూరు,ఏప్రిల్ 10 (ఆంధ్రపత్రిక):పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం కాళీపట్నం తూర్పు గ్రామంలో వేంచేసియున్న శ్రీ గంట్లమ్మ అమ్మవారి ఆలయమునందు శ్రీ గంటలమ్మ అమ్మవారి జాతర (33వ వార్షికోత్సవం) మహోత్సవములు ఏప్రిల్ ఆరో తేదీని ప్రారంభమై తొమ్మిదో తేదీ మంగళవారంతో ఘనంగా ముగిశాయి. ముగింపు సందర్భంగా గురువారం రాత్రి కాళీపట్నం శ్రీ గంట్ల అమ్మవారి ఆలయం నందు అన్న సమాధాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు అమ్మవారి ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.





## బండి ముత్యాలమ్మ ఆలయంలో

# జబర్దస్త్ ఆర్టిస్టులు నవీన్, ప్రసాద్

నరసాపురం/మొగల్తూరు. ఏప్రిల్ 10 (ఆంధ్రపత్రిక): పశ్చిమ గోదావరి జిల్లా మొగల్తూరు మండలం ముత్యాలపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ శ్రీ బండి ముత్యాలమ్మ అమ్మ వారి ఆలయానికి బుధవారం జబర్దస్త్ ఆర్టిస్టులు గడ్డం నవీన్ మరియు ప్రసాదులు విచ్చేశారు. ఈ సందర్భంగా వారు అమ్మవారికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శనం చేసుకున్నారు. వీరి వెంట ఆర్టిస్టు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని సెల్ఫీలు దిగారు.

# జాప్ జర్నలిస్ట్ యూనియన్ ఉగాది పచ్చడి పంపిణీ



అనకాపల్లి, ఏప్రిల్ 10 (ఆంధ్రపత్రిక):నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ అనుబంధ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ అనకాపల్లి యూనిట్ ఆధ్వర్యంలో క్రోధి నామ సంవత్సరాది ఉగాది సందర్భంగా ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. అనకాపల్లి పట్టణంలోని స్థానిక నెహ్రూ చౌక్ నాలుగు రోడ్ల జంక్షన్ లో సుమారు 400 మందికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, అందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు సంవత్సరాది ఉగాది న అందరు ఆయురారోగ్యాలతో పదికాలాలపాటు వర్ధిల్లాలని ఆకాంక్షించారు. సీనియర్ జర్నలిస్ట్ సత్యనారాయణ సౌజన్యంతో పచ్చడి వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి కొమ్మొజు రమేష్, రాష్ట్ర వర్గ సభ్యులు బుద్ధ భూలోక నాయుడు, గౌరవ అధ్యక్షులు సాయిరాం, సలహాదారు అజయ్ ప్రసాద్, సీనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ తులసి తదితరులు పాల్గొన్నారు.



## ఆండ్రా అప్పారావుకు

# ఘన నివాళి

అనకాపల్లి, ఏప్రిల్ 10 (ఆంధ్రపత్రిక):తెలుగుదేశం పార్టీ నాయ కులు యాండ్రా రామకృష్ణ తండ్రి అప్పారావు ఇటీవల మృతి చెందా రు. పెదవీధి లో పెద్దకర్మ సందర్భంగా తెలుగుదేశం పార్టీ అనకా పల్లి జిల్లా మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు పాల్గొని అప్పారావు చిత్రపటానికి పువ్వులు సమర్పించి నివాళులు అర్పిం చారు. ఈ కార్యక్రమంలో సాంస్కృత విభాగ రాష్ట్ర కార్యదర్శి పెనుమ త్స సాయిరాజు, కోట్ని రాంబాబు, నోబుల్ టీచర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు కాండ్రేగుల సత్యనారాయణ, మల్ల మురళి షేక్ రియాజ్,యాండ్రా.సన్యాసరావు,యాండ్రా.శ్రీనివాసరావుపాల్గొన్నారు.

# 900 లీటర్ల బెల్లం పులుపు ధ్వంసం



రావికమతం,ఏప్రిల్ 9 (ఆంధ్రపత్రిక):మండలంలో గొంప గ్రామ సమీపంలో నాటు సారా తయారు చేస్తున్నారన్న సమాచారం మేరకు సిబ్బందితో కలిపి దాడి చేయగా నాటు సారా తయారీకి సిద్ధంగా ఉన్న 900 లీటర్ల బెల్లం పులుపును కనుగొని ధ్వంసం చేశామని రావికమతం ఎస్సై ధనుంజయ నాయుడు మంగళవారం తెలిపారు.

# చెరుకు తోట దగ్ధం



రావికమతం,ఏప్రిల్ 9 (ఆంధ్రపత్రిక):మండలంలో గుమ్మాల్లపాడు గ్రామానికి చెందిన కళ్లపల్లి మోహన్, పిల్లా వరహాలు, కళ్లపల్లి గంగమ్మ తదితరుల చెరుకు తోట మంగళవారం అగ్నికి అహుతై సుమారుగా రెండు ఎకరాలు కాళీ బూడిదయింది. విషయం తెలుసు కున్న రావికమతం ఫైర్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపుచేశారు.

## నగరంలో టూరిజం అభివృద్ధి...

# రివర్ ఫ్రంట్ ఏర్పాటు మా ధ్యేయం

- ప్రధాన ఆలయాలను కలుపుతూ టెంపుల్ సర్క్యూట్

మీడియా సమావేశంలో ఆదిరెడ్డి శ్రీనివాస్



రాజమహేంద్రవరం, ఏప్రిల్ 10 (ఆంధ్రపత్రిక):తామ కూటమి అధికారంలోకి వస్తే నగరంలో టూరిజం అభివృద్ధి... గోదావరి రివర్ ఫ్రంట్ ఏర్పాటు చేస్తామని రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గ టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. ఈ మేరకు ఆయన ది. రాజమండ్రి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఇటీవల ఆయ న విడుదల చేసిన మ్యానిఫెస్టోని అంశమైన రాజమండ్రి టూరిజం హబ్‌పై డిక్లరేషన్ ప్రకటించి మీడియాతో మాట్లాడారు. తమ ప్రభు త్వ హయాంలో అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్‌తో గోదావరి రివర్ ఫ్రంట్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తే వైకాపా పాలకుల నిర్లక్ష్యం వల్ల అవి వెనక్కి వెళ్లిపోయాయన్నారు. తాము అధికారంలోకి వచ్చిన తరువాత గౌతమ ఘాట్, సరస్వతీ ఘాట్, పుష్కర్ ఘాట్‌లను పీవీ నరసింహారావు పార్కు మీదుగా అను సంధానం చేసి, రివర్ ఫ్రంట్ అభివృద్ధి కృషి చేస్తామన్నారు. అయినవిల్లి, ద్వారకా తిరుమల, అన్న వరం, ద్రాక్షారామం ప్రసిద్ధ దేవాలయాలను కలుపుతూ టెంపుల్ టూరిజం సర్క్యూట్ ఏర్పాటు చేస్తామన్నారు. రాజమండ్రిలో తొలి సారిగా వాటర్ స్పోర్ట్ అడ్వెంచర్ టూరిజాన్ని (పారా గ్లైడిరగ్, ఫ్లోటింగ్ బ్రిడ్జ్) అభివృద్ధి చేస్తామన్నారు. అలాగే రాజమండ్రిని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దుతామన్నారు. గోదావరి వెంబడి ఉన్న ఘాట్లను వైకా పా నిర్లక్ష్యంగా వదిలేసిందని, తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ఘాట్లను శుభ్రపరిచి, సుందరీకరణ చేస్తామన్నారు.తెలుగుదేశం హయాంలో జరిగిన డ్రెజ్జింగ్ తప్పితే... వైకాపా ప్రభుత్వ హయాంలో జరగలేదన్నారు.

**మా కుటుంబంపై వేధింపులు జరిగిన ఏడాద్కెది :**

పార్టీ మారిపోయి వైకాపా జెండా పట్టుకోవాలంటూ తమ కుటుం బంపై తీసుకువచ్చిన ఒత్తిడికి తలొగ్గకపోవడంతో తమ కుటుంబాన్ని ఆర్థికంగా, మానసికంగా ఇబ్బందులకు గురి చేసి ఏడాది పూర్త య్యిందని ఆదిరెడ్డి శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. 70 ఏళ్లు దాటిన తన తండ్రి ఆదిరెడ్డి అప్పారావును ఆయన వయస్సును కూడా పట్టించుకోకుండా ఉదయం నుంచి రాత్రి వరకూ అలాగే కూర్చో పెట్టారని, ఆఖరికి చిన్న పిల్లవాడ్కెన తన తనయుడిని కూడా బెదిరించారని ఆవేదన వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్‌లో ఇదెక్కడి న్యాయం



అరకులోయ,ఏప్రిల్ 9 (ఆంధ్రపత్రిక):2024 సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ లోక్సభ అసెంబ్లీ అభ్యర్థులను ఎంపిక చేసే విషయంలో అధిష్టానం తనకు అన్యా యం చేసిందని పదేళ్లుగా తను పార్టీ కోసం చేసిన కష్టం, చేసిన త్యాగం, అధిష్టానం గుర్తించక పోవ డం చాలా బాధాకరమైన విషయమని ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఆదివాసి రాష్ట్ర చైర్పర్సన్ అరకులోయ నియోజకవర్గం ఇంచార్జి పాచిపెంట శాంత కుమారి.! ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ.! ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విడిపోయిన తొలినాళ్లలో, కాంగ్రెస్ పార్టీకి తీవ్ర వ్యతిరేకత ఉన్న పరిస్థితుల్లో, కాంగ్రెస్ పార్టీ జెండా పట్టడానికి కూడా ఎవ్వరు ఇష్టపడని పరిస్థితుల్లో, నేను కాంగ్రెస్ పార్టీ వాడినని చెప్పుకోడానికి కూడా సామాన్యుడు సిగ్గుపడే పరిస్థితులు ఉన్నప్పుడు, ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్తు లేదు, సమూలంగా పూర్తిగా భూస్థాపితం అయిపోయింది, అన్న పరిస్థితుల్లో, నేను ఆంధ్రప్రదేశ్ మాజీ పిసిసిలు అధ్యక్షులు రఘువీర్ రెడ్డి అధ్యక్షతన, అలాగే సాకే శైలజనాథ్ అధ్యక్షతన అలాగే గిడు గు రుద్రరాజు అధ్యక్షతన, అలాగే ఇప్పుడు వైయస్ షర్మిల రెడ్డి అధ్యక్షతన, ఇలా సుమారుగా 10 ఏళ్లుగా పార్టీ కోసం అలుపెరుగని కష్టం చేశాను. పార్టీ పదవులను అనుభవించిన ఎంతోమంది పార్టీ ద్వారా లాభాన్ని పొందిన ఎంతోమంది పార్టీని వీడి వెళ్లిపోయిన పరిస్థితుల్లో, నేను పార్టీ పూర్వ వైభవం కోసం నా స్థాయికి మించి, నా శక్తికి మించి, నా పరిస్థితులకు మించి, నేను పార్టీ కోసం నా సర్వస్వాన్ని నా ఆస్తిపాస్తులను పూర్తిగా ధారధత్వం చేసి, నిరంతరం రాత్రి పగలు, ఎండ వానల్లో పార్టీ జెండా మోసి, గ్రామ గ్రామాల గడపగడపల పార్టీని సంస్థగతంగా నేను బలోపేతం చేశాను. ఈరోజు హస్తం గుర్తు మువ్వన్నె ల జెండా ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రెపరెపలాడు తుందంటే నా వంతు కష్టం కృషి త్యాగం పాత్ర 100% ఉంది అని ఆమె అన్నారు.అటువంటిది ఈ 2024 సార్వత్రిక ఎన్నికల్లో మా అరుకులోయ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థిగా పాచిపెంట శాంత కుమారిని మా ప్రజలందరూ కోరుకుంటున్న పరిస్థితుల్లో, నేను ప్రచారానికి సర్వం సిద్ధం చేసుకుని పార్టీని ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేస్తున్నప్పుడు, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం శెట్టి గంగాధర్ స్వామి పేరును ప్రకటించడం చాలా దుర్మార్గం చాలా అన్యాయం అని ఆమె అన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ నుండి 1994లో ఒకసారి 1999లో కాంగ్రె స్ పార్టీ నుండి టికెట్ రెండుదపాలు అలాగే 2004లో స్వతంత్ర అభ్యర్థిగా ఒకసారి పోటీచేసి ఓడిపోయిన వ్యక్తి శెట్టి గంగాధర్ స్వామి అని అప్పటినుండి వైఎస్ఆర్సిపిలో చేరి 15 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి దూరంగా ఉండి, చివరకు ఎక్కడ దిక్కు లేక కుట్రపూరితంగా చివరకు మూడు నెలలు ముందు పార్టీలో వచ్చి, నాకున్న అవకాశాన్ని నా కష్టార్జితాన్ని, పూర్తిగా పాడు చేయడం చాలా దుర్మార్గమని, అటువంటి అభ్యర్థికి ప్రజలు ఏమాత్రం ఆదరించారని, నాకు చేసిన అన్యాయానికి ప్రజలు చిత్తుచిత్తుగా ఓడిస్తారని ఆమె అన్నారు. నేడు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తు న పాల్గొన్నారు.

# నేత్రపర్వం భావనారుషి భద్రావతి కళ్యాణం



మునగపాక,ఏప్రిల్ 10, (ఆంధ్రపత్రిక):మండలంలోని తోటాడ గ్రామంలో పురాతన శ్రీ భావనారుషి భద్రావతి కాశీ విశ్వేశ్వర ఆలయంలో భావనారుషి, భద్రావతి కళ్యాణ మహోత్సవం కనుల పండువగా జరిగింది.తొలుత ఉత్సవ విగ్రహాలను ఊరేగించి అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన మండపంపై ఉంచి అర్చకులు కళ్యాణ తంతు నిర్వహించారు. భక్తుల శివనామ స్మరణ, మేళతాళాలు, మంగళ వాయిద్యాల నడుమ కల్యాణాన్ని జరిపించారు. పద్మశాలీ సేవా సంఘం నిర్వహణలో వేడుక జరిగింది. గ్రామ పెద్దలు,మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కుల దైవాన్ని దర్శించుకునేందుకు ఆయా జిల్లాల్లో స్థిరపడి ఉన్న పద్మశాలీలంతా వేడుకకు హాజరై కల్యాణాన్ని తిలకించారు.కార్యక్రమంలో ధర్మకర్తలు దొడ్డి త్రినాథ్,సన్యాసిరావు, తాతబ్బాయి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా భారీ అన్నసమా ఆరాధన జరిగింది వేలాదిమంది భక్తులు అన్న సమారాధనలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. తోటాడ గవర్ల అనకాపల్లి మూలపేట తాటిపల్లి నారాయణపాలెం వెంకటాపురం తదితర గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# రావికమతం -కింతలి తారురోడ్డు నిర్మాణం పూర్తి



రావికమతం, ఏప్రిల్ 9 (ఆంధ్రపత్రిక):మండలంలో రావికమతం నుంచి కింతలి వెళ్లే తారురోడ్డు నిర్మాణం పూర్తి కావడంతో రావికమతం, చినపాచిల, కొమిర,కేబిపీ అగ్రహారం, గుమ్మాళ్లపాడు, కవగుంట, ఎర్రబంద, బుడ్డి బంద,పెదపాచిల తదితర గ్రామాల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.గత కొన్ని ఏళ్లుగా ఈ రోడ్డు పూర్తిగా శిథిలావస్థకు చేరుకోవడంతో ప్రజలు చాలా నరకయాతన పడేవారు. ఈ రోడ్డు మార్గం ప్రయాణం చేయడానికి చాల ఇబ్బందులు ఎదుర్కొనేవారు.అటువంటి రోడ్డు అద్దంలా తయారు చేయడంతో ఆ ప్రాంత ప్రజలందరూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు.ఈ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఆయా గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు చోడవరం శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ దృష్టికి తీసుకువెళగా దానికి స్పందించిన ధర్మ శ్రీ ఈ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించి నిర్మాణం పూర్తి చేయించడంతో ఆయనకు ఆయా ప్రాంత ప్రజా ప్రతినిధులు ,ప్రజలు ధన్యవాదాలు తెలిపారు. రావికమతం మండల కేంద్రం నుంచి మండల శివారు గ్రామమైన కవగుంట వరకు సుమారు 7 కిలోమీటర్ల మేరా రెండు కోట్ల రూపాయలతో నిర్మాణం చేపట్టారు. ఈ రోడ్డు గుండా మండల కేంద్రానికి వెళ్లాలంటే చాలా ఇబ్బందులు ఎదుర్కోవడం అలాగే పలుచోట్ల ప్రమాదాలకు గురి అయ్యేవారు.ఈ రోడ్డు మాడుగుల, రావికమతం మండలాలకు ప్రధాన రహదారి కావడంతో ఈ రోడ్డు గుండా ఎక్కువగా ప్రయాణాలు సాగిస్తుంటారు. ఎన్నో ఏళ్ల క్రితం వేసిన రోడ్డు మరల నేడు నూతన నిర్మాణానికి నోచుకోవడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు.నియోజకవర్గంలో అనేక మారుమూల ప్రాంతాలకు సైతం ఎమ్మెల్యే ధర్మశ్రీ నిధులు మంజూ రు చేయించి రోడ్లను బాగు చేయడం ఆయన చేసిన కృషికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. దీంతో కవ గుంట, కేబిపీ అగ్రహారం, కొమిర, చినపాచిల, గుమ్మాళ్లపాడు, రావికమతం గ్రామాలకు చెందిన సర్పంచులు దాసరి సూర్యకుమారి, కలిగిరి ప్రసాద్, కొమార ప్రసాదు, గొర్ల రవికుమార్ బంటు సన్యాస రాయుడు, ఎంపీటీసీ బంటు శ్రీనివాసరావు ఆయా గ్రామాల ప్రజలు పలువురు చోడవరం శాసనసభ్యులు కరణం ధర్మశ్రీకి అభినందనలు తెలిపారు.

# ఓటర్ లిస్ట్‌పై అఖిలపక్ష నాయకులకు సమావేశం



**అనకాపల్లి.ఏప్రిల్ 10(ఆంధ్రపత్రిక):**జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు జరిగిన రాజకీయ పార్టీ నేతలతో కలెక్టర్ పఠాన్ శెట్టి రవి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికలు నిబంధనలు హెూమ్ ఓటింగ్ పోస్టల్ బ్యాలెట్ పలు అంశాలపై వారు మాట్లాడారు, ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగజదీశ్వరరావు మాట్లాడుచూ అనకాపల్లి నియోజకవర్గం పరిధిలో డబుల్ ఎంట్రీ ఓట్లు 4828 ఓట్లు సింగిల్ డోర్ నెంబర్ 5278 డోర్ నెంబర్ లేకుండా 666 ఓట్లు ఉన్నట్లుగా మా దృష్టికి వచ్చిందని తెలిపారు, కలెక్టర్ పటాన్ శెట్టి రవి స్పందిస్తూ.. ఎన్నికల కమిషన్ విధి విధానాలను అనుసరించి ప్రతి ఒక్క కంప్లైంట్‌ను పరిష్కరించామని మీరు సరైన ఆధారాలుతో ఫిర్యాదు చేసిన యెడల పూర్తిస్థాయిలో దర్యాప్తు జరిపి తగు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తెలియజేశారు ఈ సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు ద్వార పురెడ్డి పరమేశ్వరరావు పార్లమెంట్ కార్యాలయం కార్యదర్శి బొలిశెట్టి శ్రీనివాసరావు వివిధ రాజకీ య పార్టీల నాయకులు ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

# వైయస్సార్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించండి



**రావికమతం,ఏప్రిల్ 10 (ఆంధ్రపత్రిక):**చోడవరం నియోజకవర్గంలో వైయస్సార్ పార్టీ బలపర్చిన ఎంఎల్ఏ అభ్యర్థి ధర్మశ్రీ, ఎంపి అభ్యర్థి ముత్యాలనాయుడును భారీ మెజారిటీతో గెలించాలని కోరుతూ మండల వైయస్సార్ శ్రేణులు బుధవారం మొదటి సారిగా మర్రివలస శివారు గొల్లలపాలెం గ్రామంలోపర్యటించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ జగన్నాధరావు మాట్లాడుతూ గత అయిదు సంవత్సరాలలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చూసి మీరు అలోచించి ఓటు వేయాలన్నారు. మరలా మనకు అన్ని సంక్షేమ కార్యక్రమాలు ఆమలు చేయా లంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ప్రతి గడపకు సంక్షేమం అందించిన పార్టీ ఒక్క వైయస్సార్ అని గుర్తుచేసారు.
ఈ కార్యక్రమంలో ఎంపీపీ పైలరాజు, డీసీఎంస్ డైరెక్టర్ సత్యదేవ్ మత్సవానిపాలెం సర్పంచ్ గణేష్, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

### కౌగుంట గ్రామంలో ఉచిత మంచినీటి

# చలివేంద్రం ఏర్పాటు



**రావికమతం,ఏప్రిల్ 10 (ఆంధ్రపత్రిక):**వేసవిలో బాటసారుల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయని కౌగుంట సర్పంచ్ దాసరి సూర్యకుమారి వరహాలు అన్నారు.కౌగుంట పంచాయతీ సహకారంతో గ్రామంలో ఉచిత మంచినీటి చలివేంద్రాన్ని బుధవారం సర్పంచ్ ప్రారంభించారు.ఈ చలివేంద్రం వేసవి పూర్తయ్యేవరకు కొనసాగుతాయని సర్పంచ్ తెలిపారు.వుద్యోగులు విధి నిర్వహణతో పాటు సామాజిక బాధ్యతగా చలివేంద్రం ఏర్పాటు చేయడం పలువురికి మార్గదర్శికంగా ఉంటాయని కార్యదర్శి స్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది , గ్రామస్థులు పాల్గొన్నారు.

### దివ్యాంగులకు అందించిన సేవలకు

# రాష్ట్ర స్థాయిలో గుర్తింపు



**రావికమతం,ఏప్రిల్ 10 (ఆంధ్రపత్రిక):** దివ్యాంగ విద్యార్థులకు అందించిన సేవలకు,డిజిటల్ ట్యాబులలో వున్న యాప్ ఉపయోగించి ప్రత్యేక శిక్షణ ఇచ్చిన మేడివాడ ప్రత్యేక ఉపాధ్యాయులు మహాలక్ష్మీనాయుడును అధికారులు ప్రశంసా పత్రంతో పాటు ఘనంగా సత్కరించారు.భవిత కేంద్రాలలో పనిచేస్తున్న ప్రత్యేక ఉపాధ్యాయులకు, ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంట్ ప్రత్యేక ఉపాధ్యాయులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమగ్ర శిక్ష సహిత విద్యా విభాగం ఆధ్వర్యంలో దివ్యాంగుల పిల్లలకు టాబ్స్ ఉపయోగించి ప్రత్యేక విద్య అందించడంపై విజన్ 2025 – ఇన్ క్లూజివ్ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్ష రాష్ట్ర కీ రిసోర్స్ పర్సన్ గా వ్యవహరించిన అనకాపల్లి జిల్లా మేడివాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రత్యేక ఉపాధ్యాయుడు మహాలక్ష్మి నాయుడు ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమగ్ర శిక్ష రాష్ట్ర ప్రాజెక్ట్ డైరెక్టర్ గౌరవనీయులు శ్రీ బి. శ్రీనివాసరెడ్డి ఐఏఎస్ , అడిషనల్ స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీ డాక్టర్ కె.వి. శ్రీనివాసులు రెడ్డి, ఏపీ సమగ్ర శిక్ష సహిత విద్య స్టేట్ అబ్జర్వర్ శ్రీ రామ్ కమల్ సార్,ఏపీ సమగ్ర శిక్ష సహిత విద్య అధికారి డాక్టర్ వై.నరసింహం గారి చేతుల మీదుగా ప్రశంసా పత్రంతో ఘనంగా సత్కరించారు. మండలంలో దివ్యాంగ విద్యార్థులకు అందించిన సేవలకు, ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్ష సహిత విద్య రాష్ట్ర కీ రిసోర్స్ పర్సన్‌గా వ్యవహరించి,వారికి డిజిటల్ ట్యాబ్ లలో ఉన్న యాప్ లు ఉపయోగించి దివ్యాంగులకు ఎలా బోధించాలో వాటి ఉపయోగాలపై ప్రత్యేక శిక్షణను అందించడంపై రాష్ట్ర స్థాయిలో ప్రశంసలు అందుకున్నానని ఈ సందర్భంగా నాయుడు తెలిపారు.

# 46వార్డులో వైసిపి కార్యాలయం ప్రారంభోత్సవం

### ఎమ్మెల్యే అభ్యర్థి కె.కెరాజు



**విశాఖపట్నం, ఏప్రిల్ 10 (ఆంధ్రపత్రిక):**స్థానిక ప్రజల సమస్యలు తెలిసుకొని ప్రజల్లో మమేకం కావలని విశాఖ ఉత్తర నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె రాజు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. విశాఖ ఉత్తర నియోజకవర్గం 46వార్డు కైలాసపురం శాంతి నగర్ లో జీవీఎంసీ డిప్యూటీ మేయర్ కట్టుమూరి సతీష్ ఆధ్వర్యంలో వార్డు ఎన్నికల కార్యాలయం కేకే రాజు ప్రారంభించారు.ఈ ప్రారంభోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కె.కె రాజు కొబ్బరికాయ కొట్టి రిబ్బను కట్ చేసి వార్డు కార్యలయాము బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు చొక్కాకుల వెంకటరావు ,కో –ఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు, కన్వీనర్ వసంతల అప్పారావు, ఏం. సునీల్, అంబటి శైలేష్, 46వవార్డు సీనియర్ నాయకులు,గోవింద్,కె చిన్న,యన్ కృష్ణ, దూది నరసింగరావు, ఎస్. రామారావు, కె రామారావు, యువకులు,మహిళలు, గృహసారథులు తదితరులు పాల్గొన్నారు.

# కూండ్రపువానిపాలెం జంక్షన్లో చలివేంద్రం ప్రారంభం



**కె.కోటపాడు,ఏప్రిల్ 10 (ఆంధ్రపత్రిక):** శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని కింతాడ పంచాయతీ పరిధి కూండ్రపువానిపాలెం కూడలిలో శ్రీ రావలమ్మా తాపీ మేస్త్రీల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం చలివేంద్రంను ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని శ్రీ రావలమ్మ బిల్డింగ్ కన్స్ట్రక్షన్స్ యజమాని కన్నూరు సూర్యనారాయణ ప్రారంభించారు. తెలుగు సంవత్స రాదిని పురస్కరించుకుని ప్రారంభోత్సవం రోజున భవన నిర్మాణ కార్మికులకు సూర్యనారాయణ ఉచితంగా మజ్జిగను పంపిణీ చేశారు. ఏటా వేసవికాలంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్న శ్రీ రాలమ్మ తాపీ మేస్త్రీల సంక్షేమ సంఘం ప్రతినిధులను పలువురు అభినందించారు. ఈ కార్యక్ర మంలో కొల్లి శ్రీను, శ్రీ రావలమ్మ తాపీ మేస్త్రీల సంక్షేమ సంఘం ప్రతినిధులు కశిరె డ్డి అప్పారావు, బండారు ఈశ్వరరావు, కూండ్రపు శ్రీను, కశిరెడ్డి అప్పారావు, అలుగోజు వెంకటరమణ (శ్రీను), కుబిరెడ్డి నర్సింహమూర్తి, కళ్లెంపూడి గణేష్, కింతాడ సత్తిబాబు, చుక్క దేముళ్ళు, నవుడు అప్పారావు, కళ్లెంపూడి చినదేముడు బాబు, కూండ్రపు అర్జున తదితరులు పాల్గొన్నారు.



# తామంతా ఎమ్మెల్యే కడు బండితోనే ఉంటా..

### కలగాడ గ్రామ 40 కుటుంబాలు ప్రకటన

**కొత్తవలస,ఏప్రిల్ 10(ఆంధ్రపత్రిక):** కొత్తవలస ఎమ్మెల్యే కడు బండి శ్రీనివాసరావు వైఎస్సార్సీపీ క్యాంపు కార్యాలయంలో బుదవారం జమిమండలం కలగాడ గ్రామస్థులు ఎమ్మెల్యేనుకలిసి తాము టీడిపిలో కలిసినట్టు ఆ పార్టీ వారూ ప్రకటించుకున్నారు, అదంతా ఉట్టి బూటకమని వారంతా మీడియా ముందు తెలిపారు, గత 4 రోజులు క్రితం కలగడ గ్రామ వైఎస్సార్సీపీకి చెందిన దొండపర్తి అక్కు లు, బోని సత్తిబాబు, చెవ్వేటి రాధాకృష్ణ, బండారు శ్రీరాములు, దొండపర్తి అప్పారావు, సహా 40 కుటుంబాలను టీడీపీ నాయకులు మభ్య పెట్టి కండువాలు వేసి టీడీపీలో జాయిన్ అయినట్టు ప్రకటించుకున్నారు. కాని ఈ బలవంతపు చేరికలు వారు తిరస్కరించి అందరు కలసి ఎమ్మెల్యే కడుబండి తోనే ఉంటాము అని జగనన్న ముఖ్యమంత్రి చేసుకుంటాము అని ప్రకటించి ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వైఎస్ఆర్సీపీ కండువాలు వేసుకుని శాశ్వతంగా పార్టీలో ఉంటాము అని ప్రకటించారు.

# జార్జ్ క్లబ్ యోగాలో శ్రీ క్రోధి నామ సంవత్సర వేడుక



**అనకాపల్లి,ఏప్రిల్ 10(ఆంధ్రపత్రిక):**ప్రపంచంలోనే తెలుగు సంవత్సరాదికి ఒక ప్రత్యేకత ఉందని పతాంజలి యోగ సమితి తెలుగు రాష్ట్రాల యువజన అధ్యక్షులు స్వామి అశోక్ ఆర్య అన్నారు. ఇక్కడ మన సంస్కృతి సాంప్రదాయాతో వనమూలికల యజ్ఞాన్ని నిర్వహించి వాటి విశిష్టతను వివరించారు. శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది వేడుకల్లో జార్జ్ క్లబ్ యోగ సభ్యులు యావన్మంది పాల్గొని ముందుగా యజ్ఞాన్ని నిర్వహించరు. అనంతరం శిక్షణ తరగతులలో భాగంగా భారత స్వాభిమాని ట్రస్ట్, పతాంజలి యోగ సమితి జిల్లా అధ్యక్షునిగా భిశెట్టి దొరమ్మ నాయుడు, యోగ సభ్యులతో ప్రతి ఒక్కరిలోనూ కుటుంబ సభ్యులకు సకల దోషాలను పారదోలే మహెూన్నతమైనది ఇటువంటి యజ్ఞయాగాలు నిర్వహించడం ద్వారా నకారాత్మక శక్తులను పారదోలే అందుకు ఉపయో గపడుతుంది అన్నారు. దేహమే దేవాలయంగా చూసుకుని ప్రతిరోజు యోగ సాధనతోనే ఆరోగ్య ప్రధాయినిగా ప్రతి ఒక్కరికి ధన్వంతరి అనుగ్రహం లభిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా శ్రీ క్రోధి నామ సంవత్సర వేడుకల్లో షఢ్రుచుల సమ్మేళనమైన ఉగాది పచ్చడిని అందరికీ అందజేశారు. విశ్వ హిందూ పరిషత్ ప్రతినిధి శ్రీకాళహస్తి పలువురు గురువులను సన్మానించారు. తెలుగు సంవత్సరాది పంచాంగ శ్రవణ పుస్తకా న్ని సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో పెంటకోట సుబ్రహ్మణ్యం, జాజిగ్ క్లబ్ అధ్యక్షులు, కార్యదర్శి బిఎస్ ఎం.కెజోగినాయడు, బుద్ధ కాశీ విశ్వనాథ్, బీమర్శెట్టి శ్రీనివా సరావు, జి.మంగయ్య, కెవివి సత్యనారాయణ, కాండ్రేగుల చిన్న, కోలాపర్తికన్నబాబు, ఆళ్ల సూర్య రామకృష్ణ, కొణతాల పెద్ద, మల్ల నరసింగరావు, కర్రి గంగాధర్, వంశీధర్, రోహిణి (మహిళాయోగా), రవణమ్మ, బిశెట్టి లక్ష్మి పి.సత్యనా రాయణ, మాదేటి జగన్, అన్ని ప్రాంతాల యోగ సాధకులతో కలిపి కమిటీ మెంబర్లు పాల్గొన్నారు.

# కూటమి అభ్యర్థుల ఇంటింటి ప్రచారం



**అనకాపల్లి,ఏప్రిల్ 10 (ఆంధ్రపత్రిక):** జీవీఎంసీ పట్టణ పరిధిలో 84వ వార్డు మున్సిపల్ పాత 12వ వార్డులో గొల్ల వీధిలో బోడి వెంకటరావు ఏర్పాటు చేసిన తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి అభ్యర్థుల విజయానికి ఇంటింట ప్రచార కార్యక్రమంలో ఈరోజు ఉదయం తెలుగు దేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు 84వ అవార్డు ఇంచార్జ్ మాదంశెట్టి నీలబాబు నాయకత్వంలో ప్రజలు జీవన ప్రమాణాలు బాగుపడాలంటే పన్నుల భారం లేని పాలన కావాలంటే చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ పురందేశ్వరి నాయకత్వం వహించే ప్రభుత్వముగా ప్రజా సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి కార్యక్రమాలు ఉపాధి అవకాశాలు వంటి కార్యక్రమాలు కావాలంటే జనసేన అభ్యర్థి కొణతాల రామకృష్ణ గుర్తు గ్లాస్ గుర్తు, పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సీఎం రమేష్ గుర్తు కమలం రెండు గుర్తులు పై మీ అమూల్యమైన ఓట్లు వేసి అత్యంత మెజార్టీతో గెలిపించాలని అనకాపల్లి అభివృద్ధికి ఓటు వేద్దాం మన జీవన ప్రమాణాలు పెంచుకుందాం. ఈ కార్యక్రమంలో కుప్పిలి జగన్ కరణం శ్రీనివాసరావు సిరసపల్లి ఆదిబాబు మడగల శ్రీనివాసరావు సారిపల్లి శ్రీనివాసరావు పిళ్ళా తారకేస్ ఇల్లప్పు శ్రీనివాసరావు జనసేన బిజెపి తెలుగుదేశం కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.4 వ వార్డు మున్సిపల్ పాత 12వ వార్డులో గొల్ల వీధిలో బోడి వెంకటరావు ఏర్పాటు చేసిన తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి అభ్యర్థుల విజయానికి ఇంటింట ప్రచార కార్యక్రమంలో ఈరోజు ఉదయం తెలుగు దేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు 84వ అవార్డు ఇంచార్జ్ మాదంశెట్టి నీలబాబు నాయకత్వంలో ప్రజలు జీవన ప్రమాణాలు బాగుపడాలంటే పన్నుల భారం లేని పాలన కావాలంటే చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ పురందేశ్వరి నాయకత్వం వహించే ప్రభుత్వముగా ప్రజా సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి కార్యక్రమాలు ఉపాధి అవకాశాలు వంటి కార్యక్రమాలు కావాలంటే జనసేన అభ్యర్థి కొణతాల రామకృష్ణ గుర్తు గ్లాస్ గుర్తు, పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సీఎం రమేష్ గుర్తు కమలం రెండు గుర్తులు పై మీ అమూల్యమైన ఓట్లు వేసి అత్యంత మెజార్టీతో గెలిపించాలని అనకాపల్లి అభివృద్ధికి ఓటు వేద్దాం మన జీవన ప్రమాణాలు పెంచుకుందాం. ఈ కార్యక్రమంలో కుప్పిలి జగన్ కరణం శ్రీనివాసరావు సిరసపల్లి ఆదిబాబు మడగల శ్రీనివాసరావు సారిపల్లి శ్రీనివాసరావు పిళ్ళా తారకేస్ ఇల్లప్పు శ్రీనివాసరావు జనసేన బిజెపి తెలుగుదేశం కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### భీమిలి లో గంటా శ్రీనివాసరావు

# ప్రచారానికి శ్రీకారం

### మద్దతుగా ఎంపీ అభ్యర్థి శ్రీ భరత్



**విశాఖపట్నం, ఏప్రిల్ 10 (ఆంధ్రపత్రిక):** భీమిలి నియ్జెజక వర్గం అన్నవరం గ్రామంలో నూకాలమ్మ తల్లి ఆలయంలో బుధవారం విశాఖ పార్లమెంట్ స్థానానికి కూటమి ఎంపీ అభ్యర్థి ఎమ్.శ్రీ భరత్, భీమిలి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గంటా శ్రీనివాసరావు గతో కలసి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఎంతో ఉత్తేజాన్ని ఇచ్చింది. పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, చంద్రబాబు సీఎం అయితేనే రాష్ట్రం మళ్లీ అభివృద్ధి పథంలో పయనిస్తుందని తెలిపారు. కనుక టీడీపీ , బీజేపీ, జనసేన కూటమిని అభ్యర్థులను సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు అందరూ కృషి చేయాలని కోరారు. టీడీపీ అధికారంలోకి వస్తే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తుందని, ఇంటింటికి వెళ్లి టీడీపీ చేపట్టబోయే పథకాలపై వివరించారు. ప్రతి ఇంటికి యేడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలెండర్లు, మహి ళలకు ఉచిత బస్సు ప్రయాణం, ప్రతి మహిళకు నెలకు రూ. 1500 నగదు ఇస్తారన్నారు. రైతుకు రూ.20 వేలు పెట్టుబడి నిధి, తల్లికి వందనం పేరుతో ప్రతి విద్యార్థికి రూ.15 వేలు నగదు తదితర పథకాలను అమలు చేస్తుందన్నారు. రెండు నెలల్లో టీడీపీ ప్రభుత్వం వస్తుందని ప్రతి ఒక్కరూ మద్దతు పలకాలని కోరారు.

# నరసాపురంలో డాక్టర్ శ్యామ్యూల్ హనీ మన్ 269వ వర్ధంతి



**నరసాపురం/ మొగల్తూరు,ఏప్రిల్ 10 (ఆంధ్రపత్రిక):**హెూమియోపతి వైద్య విధానాన్ని కనుగొన్న మహనీయుడు డా. శ్యాముల్ హానిమన్ 269 వ జయంతి స్థానిక మండల రెవెన్యూ కార్యాలయం నందు హానిమన్ విగ్రహానికి పశ్చిమ గోదావరి జిల్లా హెూమియో వైద్య సంఘ సభ్యులు పూల మాలలు వేసి నివాళులర్పించారు.అసోసియేషన్ అధ్యక్షులు డా. శిరిగినీడి రమేష్ మాట్లాడుతూ ప్రపంచ మానవాళికి కేవలం లక్షణ సముదాయాన్ని బట్టి ఎటువంటి వైద్య పరీక్షలు లేకుండా సత్వర నివారణ జరిగే వైద్యం హెూమియో వైద్యం అన్నారు. కార్యదర్శి డా. పల్లా వెంకటేశ్వర రావు మాట్లాడుతూ అతి తక్కువ ఖర్చుతో ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ లేని వైద్యం హెూమియో వైద్యం అన్నారు.ఈ కార్యక్రమం లో డా. శిరిగినీడి రాజ్యలక్ష్మి, డా. పావని, డాక్టర్ స్వామి, డాక్టర్ సందీప్, డా. వెంకట్రావు, డా. కిరణ్ , సహాయ కార్యదర్శి డా. జాన్ హెన్రీ, మం డెల శ్రీరామ చంద్ర మూర్తి, శిరిగినీడి భవానీ శంకర్, శిరిగినీడి ఉమ తదితరులు పాల్గొన్నారు.

### అన్న సమారాధనతో ఘనంగా ముగిసిన

# శ్రీ సత్తెమ్మ తల్లి జాతర మహెూత్సవాలు



**నరసాపురం/మొగల్తూరు,ఏప్రిల్ 10 (ఆంధ్రపత్రిక):** పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం కే.పీ. పాలెం నార్త్ గ్రామం కందుల పాటీ వారి మేరకు నందు వేంచేసియున్న శ్రీ సత్తెమ్మ తల్లి జాతర మహెూత్సవాలు ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సుబ్రహ్మణ్యేశ్వర బాల భక్త సమాజం ఆర్గనైజర్ జవాది కృష్ణ ఆధ్వర్యంలో బృందం సభ్యులు నిర్వహించిన భజన గీతాలు అందరిని పెద్ద ఎత్తున ఆకట్టుకున్నాయి. జాతర మహెూత్సవాల సందర్భంగా గ్రామానికి చెందిన భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించి అనంతరం మొక్కుబడులు తీర్చుకున్నారు. శ్రీ సత్తెమ్మ తల్లి జాతర మహెూత్సవాలు ముగింపు సందర్భంగా బుధవారం రాత్రి అమ్మవారి ఆలయం నందు భారీ అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. గ్రామం నలుమూలల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రసాదమును స్వీకరించారు. కమిటీ సభ్యులు భక్తులకు అసౌకర్యం కలగకుండా తగిన పర్యవేక్షణ నిర్వహించారు.

### బండి ముత్యాలమ్మ ఆలయ ఆవరణలో

# ఘనంగా ఉగాది వేడుకలు



**నరసాపురం/మొగల్తూరు ఏప్రిల్ 10 (ఆంధ్రపత్రిక):**పశ్చిమ గోదావరి జిల్లామొగల్తూరు మండలం ముత్యాల పల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ బండి ముత్యాలమ్మ అమ్మవారి ఆలయం నందు దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు ఆధ్వర్యంలో క్రోది నామ సంవత్సరం సందర్భంగా మంగళవారం ఆలయ ఆవరణలో ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ కడలి మాణిక్యాలరావు, ధర్మకర్తలు చండీ హెూమం చండీ హెూమ పండితులు కే.అచ్యుత రామారావు ఘనంగా నిర్వహించారు. అనంతరం కళావేదికపై పంచాంగ శ్రవణాన్ని ఏర్పాటు చేశారు.ఆలయ అర్చకులు తుమ్మలపల్లి రాధాకృష్ణ మరియు పండితులకు ఘనం గా సత్కరించారు. ఆలయ ప్రాంగణంలో భక్తులకు మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు.ఆలయ ఈవో దెందుకూరు రామకృష్ణంరాజు మరియు సిబ్బంది భక్తులకు అసౌకర్యం కలగకుండా తగిన పర్య వేక్షణ నిర్వహించారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయానికి వచ్చిన భక్తులకు ఉగాది పచ్చడితోపాటు పులిహార స్వీటు మరియు పంచాంగ పుస్తకాలను పంపిణీ చేశారు. బండి ముత్యాల మాతే ప్రాంగణంలో క్రొద్రి నామ సంవత్సర ఉగాది వేడుకలులో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై అవగాహన కలిగి వుండాలి

## 5 వేల పోస్టర్స్, హోర్డింగ్స్‌ను ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ పి.జగదీష్



**రాజమహేంద్రవరం, ఏప్రిల్ 10 (ఆంధ్రపత్రిక):**రోడ్డు భద్రత మరియు ఇంటి భద్రతలపై అవగాహన కలిగివుండాలనీ తూర్పు గోదావరి జిల్లా ఎస్పీ పి.జగదీష్ పిలుపు ఇచ్చారు. ఈ సందర్భంగా వీటి అవగాహన 5 వేల పోస్టర్స్, హోర్డింగ్స్ ను ఆవిష్కరించారు. బుధవారం రాజమహేంద్రవరం పట్టణ ఆర్ట్స్ కాలేజీ నందు సుమారు 1000 మంది ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రత మరియు ఇంటి భద్రతలపై జిల్లా ఎస్పీ అవగాహన కార్యక్రమం నిర్వహించి, అనంతరం ఆటోలపై అతికించుటకుగాను 5,000 పోస్టర్లు ఆవిష్కరించినారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడు తూ...రోడ్డుభద్రత మరియు ఇంటి భద్రతలకు సంబంధించి 5,000 పోస్టర్స్ మరియు హోర్డింగ్స్ రాజమహేంద్రవరం పట్టణ పరిసర ప్రాంతాలు, హైవే లపై తూర్పుగోదావరి జిల్లా అంతటా ప్రజలకు అవగాహన నిమిత్తము ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ట్రాఫిక్ నియమాలు పాటించాలని, ట్రాఫిక్ నియమాలు పాటించకపోవడం వల్ల ప్రతి ఏడాది చాలా మంది మృత్యువాత పడుతున్నారని, కేవలం అవగాహన లేకపోవడం వల్లనే ఈ మరణాలు సంభవిస్తున్నాయని, ప్రతి ఒక్కరిలో అవగాహన పెంపొందించి, రోడ్డు ప్రమాదాలు నివారించాలనే ఉద్దేశంతోనే ఈ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించామని అన్నారు. జిల్లా వ్యాప్తంగా, దొంగతనాలను నివారించడానికి, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ఎల్‌హెచ్‌ఎంఎస్ (లాక్ హౌస్ మోనిటరింగ్ సిస్టం) అందరికీ ఉచితంగా అందుబాటులో ఉంటుందని, కావున తూర్పు గోదావరి జిల్లా ప్రజలు ఈ యొక్క పోలీసు సేవలను వినియోగించుకొని తమ యొక్క విలువైన సామాగ్రిని క్షేమంగా ఉంచుకోవాలని, ఈ సందర్భంగా ఎస్పీ గారు తెలియజేశారు. లాక్ హౌస్ మోనిటరింగ్ సిస్టం ఏర్పాటుకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు: 9493206371, 9908454580..ఈ నెంబర్లను వినియోగించుకోవాలన్నారు. అనుమానాస్పద వ్యక్తులు ఎవరైనా కనిపిస్తే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌కు గాని డయల్ 112కు గాని తెలియజేయాలి అని, సమాచారం అందించిన వారి యొక్క వివరాలు గోప్యంగా ఉంచబడతాయని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటుగా అడిషనల్ ఎస్పీ( ఎడ్మిన్) ఎస్. ఆర్. రాజశేఖర్ రాజు, అడిషనల్ ఎస్పీ (క్రైమ్స్) టి.సర్కార్, అడిషనల్ ఎస్పీ (ఏ ఆర్) ఎల్.చించి రెడ్డి, జోనల్ డిఎస్పీలు, ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు, సిబ్బంది మరియు ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# అనారోగ్యవంతులకు ఆర్థికంగా అండ

## కంబాల శ్రీనివాసరావు వెల్లడి



**గోకవరం, ఏప్రిల్ 10 (ఆంధ్రపత్రిక):**ప్రతి వాడలలో హిందుత్వం నెలకొనాలనే సంకల్పంతో ముందుకు వెళుతున్నామని, మరో వైపు అనారోగ్యంతో బాధపడుతున్న వారికీ ఆర్థికంగా అండగా నిలుస్తున్నట్టు విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ రామసేన వ్యవస్థాపక అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఒక కన్ను హిందుత్వం అయితే మరొక కన్ను మానవత్వం అని, ఇటీవల కాలంలో స్థానిక ఎస్‌సి పేటలో నివసిస్తున్న కేబుల్ రాజుకి ప్రమాదవశాస్తూ కేబుల్ స్తంభం నుంచి జారి కింద పడడంతో రెండు కాళ్లకు తీవ్ర గాయాలు కావడంతో హాస్పటల్ వైద్య ఖర్చులు నిమిత్తం పదివేల రూపాయల ఆర్థిక సాయం అందజేసినట్లు తెలిపారు. అంతేకాకుండా స్థానిక అచ్చయ్య పేటకు చెందిన రాజాని శ్రీను ఇటీవల కాలంలో ప్రమాదవశాస్తూ మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసినట్లు తెలియజేశారు. అదేవిధంగా అచ్చయ్య పేటకు చెందిన కోర్పు శ్రీను గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల కాలంలో మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన సభ్యులు వరసాల ప్రసాద్, మామిడి అయ్యప్ప, తామర్ల రాంబాబు, ఇనకోటి బాపన్న దొర, వల్లూరి జగన్నాధ రావుశర్మ, దాసరి ధర్మ రాజు, గంర్రెడ్డి సన్యాసరావు, వెన్ను వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## పంచ న్యాయాలతో

# కాంగ్రెస్ హామీ

## కాంగ్రెస్ కాకినాడ పార్లమెంట్ అభ్యర్థి పల్లంరాజు

**కాకినాడ, ఏప్రిల్ 10 (ఆంధ్రపత్రిక):**దేశంలోని వివిధ వర్గాలలో ఉన్న ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పంచన్యాయలతో వారికి న్యాయం చేయనున్నట్లు ఏ ఐసిసి సభ్యుడు, కాకినాడ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లిపూడి మంగపతి పల్లంరాజు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఐదు రకాల వర్గాల ప్రజలకు న్యాయం చేసేందుకు పాంచ న్యాయ్ అనే కొత్త పథకాలకు శ్రీకారం చుట్టనున్నట్లు ఆయన చెప్పారు. బుధవారం కాకినాడలోని స్థానికంగా హెూటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఐదు వివిధ స్థాయి వర్గాల పథకాలకు సంబంధించి వివరించి ఆయన కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను విడుదల చేశారు. ఈ సందర్భంగా పల్లంరాజు మాట్లాడుతూ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేయు పథకాల గురించి వివరించారు. సమాన, నారీ, రైతు, యువ, శ్రామిక న్యాయం వంటి ఐదు గ్యారంటీలను ఆయన వివరించారు. రాష్ట్రంలోని వైకాపా ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలం చెందిందని అంతా అవినీతి, అక్రమాలు, కక్ష సాధింపులే ఈ ప్రభుత్వంలో ఉన్నాయన్నారు. ఎన్నో ఆశలు పెట్టుకున్న ఈ ప్రభుత్వం ప్రజల ఆశయాలకు విరుద్ధంగా వ్యవహరించి విశ్వాసం పోగొట్టుకుందన్నారు. అలాగే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజా రంజక పాలన కాకుండా కేవలం మత విద్వేషాలు రెచ్చగొట్టి లబ్ధి పొందుతుందన్నారు. బీజేపీ, వైకాపాలను ఓడించి కాంగ్రెస్కు పట్టం కడితే దేశం ప్రజలు సుఖ సంతోషాలతో ఉండి దేశం ఆర్థిక రంగంలో ముందు భాగంలో పయనిస్తుందని పల్లంరాజు పేర్కొన్నారు. అనంతరం ఐదు గ్యారంటీలకు సంబంధించి మేనిఫెస్టోను ఆయన విడుదల చేశారు. ఈ సమావేశంలో కాకినాడ పార్లమెంటు పరిధిలో కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీ చేయనున్న నీరుకొండ సత్యనారాయణ, మాదేపల్లి సత్యానందరావు, గేలం శ్రీనివాసరావు, చెక్క నూకాజీ బాబు, మారోతి శివ గణేష్, తుమ్మల దొరబాబు పిల్లి సత్యలక్ష్మిలను పల్లంరాజు పరిచయం చేశారు.

## రాండమైజేషన్ ప్రక్రియకు గుర్తింపు పొందిన

# రాజకీయ పార్టీల ప్రతినిధులు భాగస్వామ్యులు కావాలి



**అమలాపురం.ఏప్రిల్ 10 (ఆంధ్రపత్రిక):**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 12వ తేదీ శుక్రవారం ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు, పోలింగ్ సిబ్బందితో ముమ్మిడివరం ఎయిమ్స్ ఇంజనీరింగ్ కళాశాల నందు రాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని ఈ ప్రక్రియలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు భాగస్వామ్యులు కావాలని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారిహి మాన్షు శుక్లా రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు బుధవారం స్థానిక కలెక్టరేట్లోని జిల్లా కలెక్టర్ వారి ఛాంబర్ నందు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు ప్రతినిధులతో ఎన్నికల ప్రక్రియలో పురోగతి అంశాలను విశదీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నామినేషన్లు దాఖలు చేసే ప్రక్రియలో చేపట్టాల్సిన మెలకువలను జాగ్రత్తలను ఆయన రాజకీయ ప్రతినిధులకు వివరించారు. నేర చరిత్ర, క్రిమినల్ కేసులు ఉండి పోటీ చేయదలచిన అభ్యర్థులు మూడు సార్లు ప్రసారమాధ్యమాలలో మూడు సార్లు ప్రకటనలు ప్రచురించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. స్వతంత్ర అభ్యర్థులు పోటీలో కామన్‌గా మూడు గుర్తులు కేటాయించడం జరుగుతుందని వీటిలో ఏదో ఒకటి ఎంపిక చేసుకుని సంబంధిత రిటర్నింగ్ అధికారికి లిఖిత పూర్వకంగా సమర్పించాలన్నారు. రాజకీయ పార్టీలు, ఎన్నికలలో వారి పార్టీ తరపున పోటీ చేయు అభ్యర్థికి నేర చరిత్ర ఉంటే సదరు వివరములు సి2 ప్రొఫార్మాల్లో జాతీయ, స్థానిక దిన పత్రికలు, టివి మరియు పార్టీ వెబ్ సైట్ నందు ప్రచురణ చేయవలెను. సదరు వివరాలను నిర్దేశిత ప్రొఫార్మాలలో జిల్లా ఎన్నికల అధికారికి, అదే విధంగా నిర్దేశిత ప్రొఫార్మాలో సిఇఓ వారికి సమర్పించవలెను. పోటీ చేసే అభ్యర్థి నామినేషన్ల సమయంలో పత్రాలను సమర్పించేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు పార్లమెంట్ సభ్యునిగా పోటీ కోసం ఫారం -2ఎ మరియు అసెంబ్లీ సభ్యునిగా పోటీ కోసం ఫారం-28లో నామినే షన్ పత్రాలు. సమర్పించాల న్నారు. అభ్యర్థి అఫిక్స్ ఫోటో, ప్రతిపాద కుల సంతకాలు ఉండాలన్నారు. ఫారమ్-ఎ అండ్ బి/3 ప్రాధాన్యతల ప్రకారం పార్టీ అనుబంధం మేరకు స్వతంత్ర అభ్యర్థి అయితే ఎలక్టోరల్ రోల్, పార్ట్ నెం& ఎస్ఐ.నెం. మరొక నియోజకవర్గం అయితే ధృవీకరిం చబడిన కాపీ సమర్పించాలన్నారు. కుల ధృవీకరణ పత్రం వర్తించే విధంగా ఉన్న ప్రతిని సమర్పించాల న్నారు ఫారం-26లో అఫిడవిట్ ఇండియన్ స్టాంప్ యాక్ట్ ప్రకారం సమర్పించాలన్నారు. ఫోటోను అతికించాలన్నారు. బి. కాలమ్‌ను ఖాళీగా ఉంచ కూడదని ఆయన స్పష్టం చేశారు సి. సమాచారం లేకుంటే నిల్" లేదా వర్తించదని తెలపాలన్నారు నామినేషన్ చివరి రోజు మధ్యా హ్నం 3.00 గంటల వరకు సంబంధిత పత్రాలు ఒరిజినల్ సమర్పించక పోతే పరిశీలనలో స్వతంత్ర అభ్యర్థులుగా పరిగణించడం జరుగు తుందన్నారు సెక్యూరిటీ డిపాజిట్ పార్లమెంట్ జనరల్ కేటగిరీకి రూ.25, 000/- మరియు ఎస్సీ ఎస్టీలకు రూ. 12,500/లు చెల్లించాల్సి ఉంటుందన్నారు. అసెంబ్లీ స్థానానికి డిపా జిట్ జనరల్ కేటగిరికి రూ.10,000/- మరియు ఎస్సీ ఎస్టీ కేటగిరీల వారికి రూ.5,000/-.లు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ప్రత్యేక బ్యాంక్ ఖాతా నామినేషన్ వేసి సమయానికి కనీసం ఒకరోజు ముందు ప్రారంభించి ఖాతా వివరాలు తెలపాలన్నారు. ఎన్నికల ఖర్చు అంతా అభ్యర్థి ఆ బ్యాంకు ఖాతా నుండి మాత్రమే చేయాలి. నిర్దిష్ట ప్రమాణాలతో నాలుగు ఫోటోలు బ్యాలెట్ యూనిట్ లో ముద్రణ కొరకు సమర్పించాలన్నారు ఈ కార్యక్రమంలో ఎన్నికల సెక్షన్ సూపర్ ఇంటిండెంట్ టి.వైద్యనాథ శర్మ, సిబ్బంది రవిశంకర్, వైసిపి పార్టీ పట్టణ అధ్యక్షుడుసంసాని బుల్లి నానీ.ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ తరపున కామన ప్రభాకర్ రావు భారతీయ జనతా పార్టీ తరపున దూరి రాజేష. బిఎస్పి తరపున కాశీ లక్ష్మీ భవాని సిపిఎం తరపున కారెం వెంకటేశ్వ రరావు తదితరులు పాల్గొన్నారు.

# నీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకోండి

## సమావేశంలో గోకవరం ఎంపీపీ సుంకర శ్రీవల్లి



**గోకవరం, ఏప్రిల్ 10 (ఆంధ్రపత్రిక):**గ్రామాలలో తాగునీటి ఎద్దడి రాకుండా ప్రజాప్రతినిధులు, స్థానిక అధికారులు చర్యలు తీసుకోవాలని గోకవరం ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు తెలియజేశారు. బుధవారం మండల సర్వసభ్య సమావేశం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగింది. ఈసందర్భంగా గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సమస్యల పరిష్కారం కోసం అధికారులతో ఎంపీపీ ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలోసమీక్షించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జడ్పిటిసి దాసరి శ్రీరంగ రమేష్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రజాప్రతినిధులను, అధికారులను గ్రామాల్లో తాగునీరు, పశువులకు నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. విద్యుత్ శాఖ అధికారులను ప్రతి గ్రామంలో లైన్మెన్ అందుబాటులో ఉండాలని, తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వైస్ ఎంపీపీ మడికి మైనర్ బాబు తంటికొండ గ్రామంలో ఉన్న నీటి సమస్య, విద్యుత్ సమస్య పూర్తి చేయలేని అధికారులను కోరగా తగు చర్యలు తీసుకుంటామని అధికారులు సమాధానం ఇచ్చారు. ఎంపీడీవో గోవిందు మాట్లాడుతూ, రానున్న రోజులలో జరిగే సర్వసభ్య సమావేశానికి ఆయా గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి కావలసిన మౌలిక సదుపాయాలు, మూడు రోజులు ముందుగా నివేదికను మండల పరిషత్ కార్యాలయానికి అందజేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మూగజీవాలకు గ్రామాలలో నీరు లోటు లేకుండా చూడాలని కోరారు. ఆయా గ్రామాలలో నీటి తొట్లు నిర్మించి ఉన్నాయని, వాటిని పరిశుభ్రంగా ఉంచి, లీకులు ఏమైనా ఉంటే రిపేర్ చేసి పశువులకు అందుబాటులోకి తొట్టెలు తీసుకురావాలని కోరారు. ఈవిషయమై గ్రామ సర్పంచులు నిధుల గురించి ప్రస్తావన చేయగా, ఎలక్షన్ కోడ్ అమలులో ఉందని, నిధులు మంజూరు చేయుటకు అధికారాలు లేవని ఎంపీడీవో తెలిపారు. ఈకార్యక్రమంలో వైస్ ఎంపీపీ మడికి మైనర్ బాబు, కో ఆప్షన్ నెంబర్, ఆయా ఎంపిటిసిలు, గ్రామ సర్పంచులు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# దళిత సోదరులు క్షమించాలి

## - పొలిశెట్టి రాజేష్



**అయినవిల్లి. ఏప్రిల్ 10 (ఆంధ్రపత్రిక):** గత కొన్ని రోజులుగా నేను దళితుల పై అనుచిత వాఖ్యలు సోషల్ మీడియాలో హలచల్ చేస్తున్న నేపథ్యంలో నేను తీవ్ర మనోవేదనకు గురై నేను నాదళిత సోదరలకు క్షమాపణలు చేబుతున్నాను అని జనసేన మండల అధ్యక్షుడు పొలిశెట్టి రాజేష్ మీడియా ముఖంగా తెలిపారు ఈసందర్భంగా అయన మాట్లాడుతూ దళితులకు క్షమాపణ చెబుతున్నాను అని పోలిశెట్టి రాజేష్ అన్నారు నేను మానసికంగా మనోవేదనకు గురై ఎస్సీ కులా నికి చెందిన మద్దా చంటి బాబుతో ఫోన్లో మాట్లాడుతూ దళిత కులా న్ని కించ పరుస్తు మాట్లడం పట్ల నేను బాధాకరం అనిపించి పశ్చా తాపం చెందానన్నారు. కొన్ని రోజుల నుండి నాలో నేను కుమిలిపోతు తరువాత ఒక నిర్ణయం తీసుకున్నాను అని ఆరోజు నేను కొంత బాదలొ నేను మాట్లాడిన మాటలు చాలామంది నా ఎస్సీ సోదరులు తీవ్ర మనస్థాపానికి గురయ్యారని నాకు అర్థమైంది అన్నారు. ఏదో అన్న మాట తప్ప ననే ఉద్దేశపూర్వకంగా అన్న మాట కాదని నా ఎస్సీ సోదరులు గమనించాలని అన్నారు.

జరిగిన సంఘటనకు నా హృదయపూర్వకంగా ఎస్సీ సోదరులకు పత్రికా ముఖంగా క్షమాపణ కోరుతున్నాననీ పెద్ద మనసు చేసుకుని క్షమిస్తారని ఆశిస్తున్నాను అని అయన అన్నారు.

# గ్యాస్ బండ్ పేలడంతో హెూటల్ పాక దగ్ధం

## వెస్ట్ గోనుగూడెంలో నిలిచిన ట్రాఫిక్



**కోరుకొండ, ఏప్రియల్ 10 (ఆంధ్రపత్రిక):**కోరుకొండ మండలం పశ్చిమగోనగుడెం గ్రామంలో రాజమండ్రి రంపచోడవరం జాతీయ రహదారికి చేర్చి వున్న మాజీ సర్పంచ్ మేడిశెట్టి రామచంద్రరావు తాటాకు పాక హెూటల్ నందు గ్యాస్ బండ పేలడంతో భారీగా మంటలు చెలరేగాయి. జాతీయ రహదారికి చేర్చి సంఘటన జరగటం వల్ల దీంతో గ్రామస్తులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. వెంటనే పోలీస్ సిబ్బంది అప్రమత్తమై ట్రాఫిక్‌ను కంట్రోల్ చేయడం జరిగింది. ఈప్రమాదంలో ఎవరికి ఎటువంటి ప్రాణ హాని జరగ లేదు. రాత్రివేళ కావడంతో ఇరువైపులా భారీగా ట్రాఫిక్ జాం జరిగింది. సుమారు 5 లక్షల రూపాయల వరకు ఆస్తి నష్టం ఉంటుందని ప్రాథమిక అంచనాలను బట్టి తెలుస్తుంది. మంటలను అదుపు చేశారు. పెద్ద సంఖ్యలో గ్రామస్తులు అక్కడికి చేరుకున్నారు.

# పేదలకు మద్దాల దంపతులు అన్నదానం

**గోకవరం, ఏప్రిల్ 10 (ఆంధ్రపత్రిక):** పెళ్ళి రోజు ఆడంబరాలకు పోకుండా ఆ ఖర్చుతో పేదల ఆకలి తీర్చి వారి కళ్ళల్లో ఆనందం చూసారు, మద్దాల దంపతులు. మండల కేంద్రమైన గోకవరం గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయులు మద్దాల లక్ష్మణరావు అనంతలక్ష్మి దంపతులు పెళ్లిరోజు వేడుకల్లో భాగంగా బుధవారం ఎటు వంటి హంగు ఆర్భాటాలు లేకుండా పేదలకు అన్నదానం చేశారు. వేడుకల పేరుతో డబ్బులు వృధా చేయకుండా బుధవారం మండల కేంద్రమైన గోకవరంలో వివిధ కూడలిలో ఉన్న యాచకులకు, పేదలకు అన్నదాన ప్యాకెట్లను పంపిణీ చేశారు. మద్దాల బ్రదర్స్ సేవలు ఆదర్శమని ఈసందర్భంగా పలువురు అభినందించారు.

# ఆనందోత్సాహాలతో రంజాన్ వేడుకలు

**మామిడికుదురు, ఏప్రిల్ 10 (ఆంధ్రపత్రిక):** ముస్లింల పవిత్ర రంజాన్ వేడుకలు నగరం గ్రామంలో ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు నెలవంక దర్శనంలో ఏర్పడిన సందిగ్ధం నేపథ్యంలో జాతీయ ముస్లిం నాయకుల సూచన మేరకు రంజాన్ వేడుకలను జరుపుకున్నారు. మామిడికుదురులోని షియా జామియా మసీదు, నగరం గ్రామంలోని పెద్ద పంజిష మసీదు, మొగలికుదురు లోని మసీదు లో రంజాన్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి మత ప్రబోధకులు శబ్బర్ అలీజైది మెహదీ హసన్ బెహిష్టి మహమ్మద్ ఇబ్రహీంలు ప్రత్యేక ప్రార్థనలు జరిపించారు. ఈ సందర్భంగా ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకొని నెల రోజులపాటు తాము జరిపిన ఉపవాసా దీక్షలు ఖురాన్ పఠనం అల్లాహ్ ఆమోదించాలంటూ ప్రార్థనలు చేశారు. సుదూర ప్రాంతాల నుండి ముస్లిం తరలివచ్చి మసీదు యందు వేడుకల్లో పాల్గొన్నారు దీనికి సంబంధించి ఆయా మసీదు కమిటీలు భక్తులకు సౌకర్యాలు కల్పించాయి.

# నెహ్రూ యువ కేంద్రం వారి ఆధ్వర్యంలో ఓట్ గైడ్ బుక్ పంపిణీ



**గోకవరం, ఏప్రిల్ 10 (ఆంధ్రపత్రిక):**భారత ప్రభుత్వ యువజన, క్రీడా మంత్రిత్వ శాఖ నెహ్రూ యువ కేంద్ర వాలంటరీ కసిరెడ్డి శాంతికుమారి ఆధ్వర్యంలో ప్రస్తుత సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఓటు యొక్క ప్రాముఖ్యత ఎలక్షన్ విధులు, ఓటుకు సంబంధించిన ఓటర్ గైడ్ బుక్స్‌ను గోకవరం పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కె. నాగరాజు చేతులు మీదుగా స్టేషన్ సిబ్బందికి అందజేయడం జరిగింది. ఈసందర్భంగా కసిరెడ్డి శాంతి కుమారి మాట్లాడుతూ, రానున్న ఎన్నికలకు ఉపయోగపడే విధంగా నెహ్రూ యువ కేంద్ర వారు ప్రచురించిన ఈ ఎన్నికల గైడ్ అనేది ఎన్నికల విధులకు సంబంధించి ఉపయోగకరంగా ఉంటుందని తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఎస్ ఐ కె.నాగరాజు స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దళిత పథకాలు తీసివేసిన

# వైయస్సార్ పార్టీకి ఓటు ద్వారా బుద్ధి చెప్పాలి

**ముమ్మిడివరం. ఏప్రిల్ 10 (ఆంధ్రపత్రిక):**వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ దళితులకు చెందిన 27 పథకాలు తీసేసిన వారికి ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని ముమ్మిడివరం మండల, నగర పంచాయతీ ఎస్సీ సెల్ ప్రతినిధులు పేర్కొన్నారు. బుధవారం టిడిపి పార్టీ కార్యాలయంలో నగర పంచాయతీ టీడీపీఎస్సీ అధ్యక్షులు మేమితి చిరంజీవి, గొల్లపల్లి గోపి అధ్యక్షత సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముందుగా స్వర్గస్తులైన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దాసరి నాగేశ్వరరావు ( బీటెక్) ముమ్మిడివరం మండలం, నగర పంచాయతీ ఎస్సీ సెల్ ఆయనకు ప్రగాఢ సంతాపం తెలియజేశారు. పార్టీ నాయకులు మాట్లాడుతూ నాగేశ్వరరావు లేకపోవడం తెలుగుదేశం పార్టీకి తీరని లోటని, ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రగాఢ సానుభూతి పలువురు నాయకులు తెలియజేశారు.

రేపు జరగబోయే ఎలక్షన్లో ఎస్సీ గ్రామాల్లో పర్యటించి ప్రతి ఒక్కరికి వైయస్సార్ ప్రభుత్వం దళితులపై చేస్తున్న అరచకాలను ఎండగడుతూ ప్రజల్లోకి వెళ్లి వైయస్సార్ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను వివరించలన్నారు. దళితులలో చైతన్యం తీసుకురావడానికి ప్రతి కార్యకర్త దళిత గ్రామాల్లో తిరగటానికి ఈ సమావేశం నిర్ణయించినారు. రాబోయే ఎలక్షన్‌లో ముమ్మిడివరం నియోజకవర్గం తెలుగుదేశం, జనసేన ,బిజెపి, ఉమ్మడి అభ్యర్థి దాట్ల బుచ్చిబాబుని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, అలాగే పార్లమెంటరీ తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి గంటి హరీష్ మాధుర్‌ని అత్యధిక మెజార్టీతో గెలిపించడానికి దళితులంతా కృషి చేయాల న్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి చెల్లి అశోక్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు పొద్దోకు నారాయణరావు (బాలు) అర్ధాన్ని శ్రీనివాసరావు, దొమ్మేటి రమణ కుమార్,మాజీ ఎంపిటిసి బొంతు నాగరాజు, ములపర్తి బాలకృష్ణ,ఇసుక పట్ల వెంకటేశ్వరరావు, కాశి రామచంద్ర రావు, జనపల్లి సత్యనారాయణ,కోరుకొండ శివ, కాశి లాజర్, గడ్డం శ్రీనివాసరావు, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి జిల్లా నాయకులు కందవల్లి ఏలియా, మెండి కృష్ణ బాబు,మెండి రాజశేఖర్,సత్తాల ఏసుబాబు, ఉండ్రాజు వరపు వెంకటేశ్వరరావు, నక్క వెర్రియ్య, పులుసు గంటి బాల సత్యనారాయణ, పినిపే శ్రీను, నక్క లోవ రాజు, వడ్డీ సత్తిబాబు, బడుగు సందీప్ సాయి, సిద్దిన పెద్దబాబు,కాశి మూర్తి, బూరుగు కళ్యాణ్, జె.డి, పేయ్యల వెంకటరమణ, తోత్తరమూడి జ్యోతి బాబు, మొదలగు వారు పాల్గొన్నారు.

## సిరిపల్లిమ్మతల్లికి వెండి హారం

# బహూకరణ



**అయినవిల్లి, ఏప్రిల్ 10 (ఆంధ్రపత్రిక):** మండలంలోని సిరిపల్లి గ్రామ దేవత శ్రీశ్రీ సిరిపల్లి అమ్మ వారికి మాగం గ్రామానికి చెందిన వేటుకూరి బుచ్చివెంకట పతి రాజు సత్తియ్యమ్మ గారు జ్ఞాపకార్దం వారు కుటుంబ సభ్యులు వేటుకూరి గాంది రాజు, వారు కుమారుడు వేటుకూరి చందురాజు, రూ.50,000 విలువ చేసే వెండి హారన్ని అలయనికి బహుకరించారు. ఈ సందర్భంగా గ్రామనికి చెందిన సిరిపల్లి అమ్మవారు అలయ కమిటి వారు హారం అందజేసిన దాతలను అభినందించారు వార్కి అమ్మవారి దర్శన బాగ్యం కల్పించారు ఈకార్యక్రమంలో పలువురు గ్రామస్థులు సిరిపల్లిమ్మ అలయ కమిటి వారు పాల్గొన్నారు.

# ఎన్డీఏ కూటమి అభ్యర్థులు రోడ్ షోను జయప్రదం చెయ్యండి

## - మాజీ ఎంపీ సోడే రామయ్య



**వి.ఆర్.పురం.ఏప్రిల్ 10 (ఆంధ్రపత్రిక):** కూటమి అభ్యర్థులు మిరియాల శిరీష కొత్తపల్లి గీత పర్యటన ఈ నెల 13వ తేదీన ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 8 గంటల వరకు ఉండనుందని ఈ రోడ్ షో లో ఉమ్మడి పార్టీలు అయిన టీడీపీ జనసేన బీజేపీ పార్టీల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని టీడీపీ సీనియర్ నాయకులు మాజీ పార్లమెంటు సభ్యులు సోడే రామయ్య ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు ఈ రోజు జనసేన ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా జనసేన సహాయ కార్యదర్శి, వైస్ ఎంపీపీ బండారు సాంబశివరావు అధ్యక్షతన కూటమి నాయకుల కార్యకర్తల సమావేశం టేకులబోరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగింది ఈ సందర్భంగా ఉమ్మడి పార్టీలు గ్రామల్లో ప్రచారాన్ని ఉధృతం చేయాలని కూనవరం సినిమా హాలులో 2 గంటలు జరిగే సభని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో టిడిపి నాయకులు బరపాటి ప్రకాష్ రావు ఇంటి భాస్కర రావు గడేసుల రంజిత్ నోముల సత్యనారాయణ గడ్డిపాటి ప్రసాద్ ఏచ్చు రాము షరీఫ్ గీగా రామారావు బీజేపీ నాయకులు పాయం వెంకయ్య నోముల రామారావు సత్యనారాయణ కరక పవన్ లక్ష్మణ్ రావు భూపేశ్ చంద్రయ్య లంబు వాసు జనసేన నాయకులు వైస్ సర్పంచ్ హేమంత్ దాసరి నరేంద్ర భద్రి సాంబశివ రావు తదితరులు పాల్గొన్నారు.



## రాజమండ్రిని సర్వాంగ సుందరంగా అభివృద్ధి చేసిన

# వైసీపీదే ఘన విజయం

-నిందారోపణలు చేస్తే..నడిరోడ్డుపైనే నిలదీస్తాం....

'మేమంతా సిద్ధం' సభలో వైసీపీ నేతలు, కార్యకర్తలు ముక్త కంఠంతో ప్రకటన...

**రాజమహేంద్రవరం.ఏప్రిల్ 10(ఆంధ్రపత్రిక):**అభివృద్ధి అంటే భరత్.. భరత్ అంటే అభివృద్ధి అని, రాజమండ్రి నగరంలో ఓటు అడిగే హక్కు ఒక్క భరత్ కే ఉందని, టీడీపీకి లేనే లేదని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు ముక్త కంఠంతో స్పష్టం చేశారు. బుధవారం నగరంలోని సెంట్రల్ జైల్ రోడ్డు హొటల్ మంజీర కన్వెన్షన్ హాల్‌లో సిటీ వైఎస్సార్ సీపీ నిర్వహించిన 'మేమంతా సిద్ధం' కార్యక్రమంలో ఆ పార్టీ ప్రముఖులు, సీనియర్ నేతలు, కార్యకర్తలు, వార్డు ఇన్చార్జులు, పార్టీలోని వివిధ విభాగాల బాధ్యులు విశేషంగా పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా రాజమండ్రి ఎంపీ, సిటీ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మార్గాని భరత్ రామ్, రాజమండ్రి లోక్‌సభ వైసీపీ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్, వైసీపీ రీజనల్ కోఆర్డినేటర్ పిల్లి సుభాస్ చంద్రబోస్, తోట త్రిమూర్తులు, రాష్ట్ర బీసీ జేఏసీ ఛైర్మన్ మార్గాని నాగేశ్వరరావు, రుడా ఛైర్మన్ రౌతు సూర్యప్రకాశరావు, రాష్ట్ర గ్రీన్ అండ్ బ్యూటిఫికేషన్ చైర్మన్ చందన నాగేశ్వర్, పార్టీ అబ్జర్వర్ రావిపాటి రామచంద్రరావు, నగర పార్టీ అధ్యక్షుడు అడపా శ్రీహరి విచ్చేశారు. సభలో వైసీపీ నేతలు, కార్యకర్తలు మాట్లాడుతూ వచ్చే ఎన్నికలలో రాజమండ్రి సిటీ నియోజకవర్గంలో వైసీపీ విజయం ఖాయమని, గెలుపు కోసం కాదు. అత్యధిక మెజారిటీ కోసమే కష్టపడాలన్నారు. రాజమండ్రి నగరం ఎంపీ భరత్ వల్లే సర్వాంగ సుందరంగా తయారైందని, ప్రతిపక్ష నేతలే ఈ విషయాన్ని అంగీకరించి భరతన్నను అభినందించారని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. అందుకే ప్రజల వద్దకు వెళ్ళి ధైర్యంగా ఓటు అడిగే హక్కు మన వైసీపీకే ఉందన్నారు. గతంలో ఇక్కడ ఒకే కుటుంబం నుండి మేయర్‌గా, ఎమ్మెల్సీగా, ఎమ్మెల్యేగా 16 సంవత్సరాల పాటు రాజకీయ పదవులు పొంది రాజమండ్రి నగరానికి ఒక్క అభివృద్ధి పని కూడా చేయలేదన్నారు. రాజమండ్రి నగర ప్రతిష్ఠ మసక బారేటట్లు చేశారన్నారు. దశాబ్దన్నర కాలం అభివృద్ధిని కుంటుపరిచి రాజమండ్రి నగరాన్ని భ్రష్టుపట్టించారని ధ్వజమెత్తారు. 2014లో టీడీపీ ఎంపీగా మురళీమోహన్, 2019లో సిటీ ఎమ్మెల్యేగా ఆదిరెడ్డి భవానీ నగరానికి చేసిన ఒక్క మంచిపని కూడా లేదన్నారు. ఇప్పుడు మళ్ళా ఎమ్మెల్యే భవానీ భర్త నగరాన్ని ఊడబొడి చేస్తానని..ఓటు వేయమని ప్రజల వద్దకు వచ్చి కాళ్ళావేళ్ళా పడుతున్నాడని అన్నారు. కరోనా సమయం లో ప్రజలంతా అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని బిక్కుబిక్కుమంటూ గడిపితే ప్రాణాలను కూడా లెక్క చేయ కుండా ప్రజల కోసం అహోరాత్రులు శ్రమించింది మన ఎంపీ భరతన్న అన్నారు. ఇంటింటికీ రెండు నెలలకు సరిపడా నిత్యావసర వస్తువులు తలుపు తట్టి మరీ అందించారన్నారు.చేసిన ఆరోపణలు నిరూపిస్తే రాజకీయాల నుంచే కాదు..ఊరు విడిచి వెళ్ళిపోతానని మా నాయకుడు భరత్ ప్రతిపక్ష నేతలకు సవాల్ విసిరినా సమాధానం లేదన్నారు. ఆదిరెడ్డి వాసుకు బుకాయింపు, బెదిరింపులు తప్పిస్తే మరింకేమీ చేత కాదన్నారు. ప్రతిపక్షాలు ఎటువంటి ఆరోపణలు చేసినా తాము తీవ్రంగా ప్రతిఘటించడానికి సిద్ధంగా ఉన్నామని, రాజమండ్రి ఎమ్మెల్యేగా మార్గాని భరత్ రామ్ ను గెలిపించే వరకూ అహరహం శ్రమించి సరికొత్త రికార్డు సాధించి, రాజమండ్రి సిటీని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి గిఫ్ట్‌గా ఇస్తామని వైసీపీ నేతలు, కార్యకర్తలు ప్రకటించారు. ఈ సభలో డీసీసీబీ ఛైర్మన్ ఆకుల వీర్రాజు, అజ్జరపు వాసు, పాలిక శ్రీనివాస్, నందెపు శ్రీనివాస్, బర్రే కొండబాబు, వాసంశెట్టి గంగాధర్, దాసి వెంకట్రావు, నక్కా శ్రీనగేష్, సప్పా ఆదినారాయణ, బొంతా శ్రీహరి, రాజమండ్రి మహిళా విభాగం అధ్యక్షురాలు మార్తి లక్ష్మి, సంకిస భవానీ ప్రియ, సుధా మాధురి తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## ఎన్నికల విధుల్లో భాగం అవ్వడం

# గర్వకారణం

సమన్వయంతో పని చేసి పూర్తి స్థాయిలో విజయవంతం చేద్దాం

ఎన్నికల విధుల్లో ఎటువంటి మినహాయింపు ఇవ్వడం సాధ్యం కాదు

- కలెక్టర్ డీఈవో మాధవీలత




**రాజమహేంద్రవరం ఏప్రిల్ 10 (ఆంధ్రపత్రిక):**సార్వత్రిక ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు అసెంబ్లీ నియోజక మాస్టర్ ట్రైనర్‌లు నిర్వర్తించే పాత్ర, భూమిక అత్యంత కీలకం అని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా కే.మాధవీలత స్పష్టం చేశారు. బుధవారం ఉదయం కలక్టరేట్‌లో ఏడు నియోజక వర్గాల "ఏఎల్ఎమ్‌టి"ల శిక్షణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా ఎన్నికల అధికారి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డీఈవో- కే.మాధవీలత మాట్లడుతూ, మాస్టర్ ట్రైనర్‌లు అందచేసే సమగ్ర సమాచారం, దిశా నిర్దేశనం ద్వారా మాత్రమే ఎన్నికల విధుల్లో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఇతర సహాయక సిబ్బంది పనితీరు ఆధారపడుతుందని పేర్కొన్నారు.ఎన్నికల్లో వినియోగించే ఈవిఎమ్, ఇతర అనుబంధ పోలింగు యూనిట్స్ పనితీరు, డిస్ట్రిబ్యూషన్, పోలింగ్ అనంతరం రిసెప్షన్ కేంద్రంలో కీలకమైన బాధ్యతలు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. ఈ సమావేశంలో రాజమండ్రీ రూరల్ ఆర్వోజెసి-ఎన్.తేజ్ భరత్, రాజమండ్రి అర్బన్ ఆర్వో, మునిసిపల్ కమిషనర్ కే.దినేష్ కుమార్, కొవ్వూరు ఆర్వో, సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ్, డిఆర్వోజీ. నరసింహులు, రాజానగరం ఆర్వో/ ఆర్డీఓ ఏ. చైత్ర వర్షిణి, గోపాలపురం ఆర్వో-కెఎల్ శివజ్యోతి, అనపర్తి ఆర్వో ఎమ్.మాధురీ, నిడదవోలు ఆర్వో ఆర్.వి.రమణా నాయక్, రాజమండ్రీ పార్లమెంటు సహాయ రిటర్నింగ్ అధికారి-ఎస్.డి.సి. ఆర్.కృష్ణా నాయక్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు ఎమ్.భాను ప్రకాష్, పి.సువర్ణ, ఏఎల్‌యంటీ మాస్టర్ ట్రైనర్‌లు, పాల్గొన్నారు.



పంచాంగాన్ని ఆవిష్కరించిన ఎంపీపీ మోహన్



పంచాంగాన్ని ఆవిష్కరించిన డాక్టర్ ఖాశీం

## ఆంధ్రపత్రిక ప్రచురించిన శ్రీ క్రోధి నామ సంవత్సరం

# పంచాంగం ఆవిష్కరణ

**కె.కోటపాడు, ఏప్రిల్ 10 (ఆంధ్రపత్రిక):**శ్రీ క్రోధి నామ సంవత్సరం (తెలుగు సంవత్సరం)ఆరంభం రోజైన ఉగాది పర్వదినాన సుమారు నూట పదేళ్లకు పైగా ఘనమైన చరిత్ర కలిగి మన దేశ స్వాతంత్రోద్యమంలో అక్షర ఆయుధాలను అందించిన ఏకైక తెలుగు దినపత్రిక ఆంధ్రపత్రిక శ్రీ క్రోధి నామ సంవత్సరంను పురస్కరించుకుని ప్రచురించిన "పంచాంగం- 2024-2025"ను మండల పరిషత్ అధ్యక్షులు(ఎంపీపీ) రెడ్డి జగన్ మోహన్ మంగళవారం అయన స్వగృహంలో ఆవిష్కరించారు. అలాగే ఇక్కడి అయ్యన్న విద్యా సంస్థల అధినేత,"అపుస్మా" (ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ అన్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్) ఐటీ విభాగం రాష్ట్ర చీఫ్ కో-ఆర్డినేటర్, జిల్లా కామన్ ఎక్జామినేషన్స్ బోర్డ్ (డి.సి.ఇ.బి.) మెంబర్ డాక్టరు ఖాశీం తన ఛాంబర్‌లో ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూడబ్ల్యూ జే)అనకా పల్లి జిల్లా కార్యవర్గ సభ్యుడు, సీనియర్ పాత్రికేయుడు కుబిరెడ్డి రాధాకృష్ణ పాల్గొన్నారు.

# వైసీపీలో కాపులకు పెద్ద పీట

కాపుల ఆత్మీయ సమావేశంలో బొత్స ఝాన్సీ, కెకె రాజు..



**విశాఖపట్నం, ఏప్రిల్ 10 (ఆంధ్రపత్రిక):**ముఖ్యమంత్రి వైస్ జగన్ మోహనరెడ్డి కాపులకు పెద్ద పీట వేశారని, వైస్సార్సీపీ విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ లక్ష్మి అన్నారు. బుధవారం కాపుసేన సంఘం ఆధ్వర్యంలో ఉత్తర నియోజకవర్గం పరిధిలోని ఒక ఫంక్షన్ హాల్లో జరిగిన కాపుల ఆత్మీయ సమావేశానికి బొత్స ఝాన్సీ లక్ష్మి తో, విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కె కె రాజు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బొత్స ఝాన్సీ లక్ష్మి మాట్లాడుతూ, కాపు సంక్షేమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కట్టుబడి ఉన్నారని, కాపులకు సముచిత స్థానం కల్పించిన ఘనత ముఖ్యమంత్రి వైస్ జగన్మోహన్ రెడ్డి కే చెందుతుందన్నారు. ముఖ్యమంత్రి వైస్ జగన్మోహన్ రెడ్డి కాపు నేస్తం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కాపులకు అండగ నిలిచారన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో సేవ చేసేవారిని గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఎంపీగా తనను గెలిపిస్తే విశాఖ ప్రజల అభివృద్ధికి నిత్యం పాటుపడమన్నారు. ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కెకె రాజు మాట్లాడుతూ, విశాఖ కార్పొరేషన్ ఎన్నికల్లో నలుగురు కాపు సోదరులకు సీఎం జగన్ అవకాశం కల్పించారన్నారు. పెద్దల ఆశీస్సులతో సీఎం వైస్ జగన్మోహన్ రెడ్డి సహకారంతో నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించామన్నారు. ఈ ఐదేళ్లలో ఇన్ అర్బిట్ మాల్, రహేజా వంటి సంస్థల పెట్టుబడులు వచ్చాయని నియోజక వర్గంలో 14 వందల కోట్లు పెట్టుబడును తీసుకొని రావడం జరిగిందని ఆయా సంస్థల పనులు పూర్తయితే 2 వేల మందికి ఉపాధి అవకాశం కల్పించవచ్చునని అన్నారు. విశాఖ పరిపాలన రాజధాని ఐతే పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు వస్తాయాన్నారు. టీడీపీ హయాంలో 1995 నుండి 2004 వరకు ఉత్తరాంధ్రలో ఎటువంటి అభివృద్ధి కి నోచుకోలేదని చంద్రబాబు ఇప్పటికి అమరావతి జపం చేస్తూనే ఉన్నారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి హయాంలో ఉత్తరాంధ్రకు సముచిత స్థానం లభించిందన్నారు. అంతకు ముందు కాపుల అబివృద్ధికి శరమిస్తున్న కాపుకుల ప్రతినిధులను బొత్స ఝాన్సీ లక్ష్మి ,కెకె రాజు సన్మానించారు. కార్యక్రమంలో వైసీపీ జిల్లా అధ్యక్షులు కోలా గురువులు, కాపు సేనా సంఘ గౌరవ అధ్యక్షులు బి.ఎన్ మూర్తి, అధ్యక్షులు రాధాకృష్ణ, అడ్వైసర్ కన్వీనర్ టీ.చంద్రమౌళేశ్వరరావు, జనరల్ సెక్రెటరీ బి.లంక భాస్కర్ రావు, జనపు రెడ్డి, సత్య రావు, వైస్సార్సీపీ జివిఎం సీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాస రావు, కార్పొరేటర్ ఉష శ్రీ,, కో- ఆప్షన్ మెంబర్ సేనా పతీ అప్పారావు, రవీంద్రనాథ్ ఠాగూర్, మూర్తి, శేషు, రాధాకృష్ణ, కాపు నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## వైసిపి గెలుపు కోసం దేవరపల్లి గీత

# ముమ్మర ప్రచారం

**అమలాపురం. ఏప్రిల్ 10 (ఆంధ్రపత్రిక):**వైసిపి పార్టీని మరోసారి అధికారంలో తీసుకొచ్చేందుకు నాయకులు కార్యకర్తలు తీవ్రంగా శ్రమిస్తున్నారు. వైయస్సార్సీపీ పార్టీ మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి దేవరపల్లి గీత వైసిపి విజయం కోసం ఇంటింటా ప్రచారం చేస్తున్నారు. అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో మంత్రి అమలాపురం వైసిపి అభ్యర్థి పినిపే విశ్వరూప్ కలిసి ప్రతిరోజు ప్రచారంలో పాల్గొంటున్నారు. జగన్ చేసిన ఐదేళ్ల పాలన సంక్షేమం మహిళలకు జగన్ ప్రభుత్వంలో ప్రత్యేక గుర్తింపు వంటి అంశాలను ఆమె ఓటర్లకు వివరిస్తున్నారు. రాష్ట్రంలో మరోసారి సుస్థిర పాలన ప్రజా సంక్షేమం కావాలంటే జగనే ముఖ్యమంత్రి కావాలని ఈ సందర్భంగా దేవరపల్లి గీత అన్నారు.

## నల్లా చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఆహారం అందజేత

**అమలాపురం. ఏప్రిల్ 10 (ఆంధ్రపత్రిక):**నల్లా చారిటబుల్ ట్రస్టు చైర్మన్ నల్లా పవన్ కుమార్ అమలాపురం గవర్నమెంట్ ఏరియా ఆసుపత్రి నందు హాస్పిటల్ సూపర్ వైజర్ శంకరరావు చేతుల మీదుగా 150 మంది హాస్పిటల్‌కి వచ్చే పేషెంట్‌లకు బోజనాలు అందించారు. ఈ సందర్భంగా నల్లా పవన్ మాట్లాడుతూ హాస్పిటల్ సుపరెంటైండెంట్ శంకరరావు ప్రతినెల 9వ తేదీన ఓపీ పేషెంట్‌లకు స్కాన్‌లు తీస్తామని వారికి భోజన ఏర్పాట్లు చేయమని అడిగాను ఆరోజు కూడా ఏర్పాటు చేయుటకు సానుకూలంగా వున్నామని ఆయన అన్నారు. గత మూ డు నెలలుగా ప్రతి నెలా మొదటి లేక రెండవ బుధవారం భోజన ఏర్పాట్లు చేస్తున్నామని, సూపరింటెండెంట్ కోరిక మేరకు ప్రతినెలా 9వ తేదీన కూడా భోజన ఏర్పాట్లు చేస్తామని నల్లా పవన్ అన్నారు. ఈ కార్యక్రమంలో గనిశెట్టి అరవింద్, అయ్యల భాషా, నాగ సుధా కొండ, సలాది నాగేశ్వరరావు, ఏ.ఆర్.టి హాస్పిటల్ డాక్టర్ స్రవంతి,డాక్టర్ రత్నమణి, డేటా మేనేజర్ మరియు ఏ.ఆర్.టి సిబ్బంది చేంజస్ విహాన్ సంస్థ కో ఆర్డినేటర్ సందీప్ సిబ్బంది, హాస్పిటల్ అధికారులు పాల్గొన్నారు.

## -మాడుగుల అభ్యర్థి పైలా ప్రసాదరావు

## సుస్థిరమైన అభివృద్ధి

# చంద్రబాబుతోనే సాధ్యం



**చీడికాడ, ఏప్రిల్ 10 (ఆంధ్రపత్రిక):** రాష్ట్రంలో సుస్థిర అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమవుతుందని టీడీపీ-జనసేన- బీజేపీల మాడుగుల అసెంబ్లీ నియోజకవర్గం ఉమ్మడి అభ్యర్థి పైలా ప్రసాదరావు అన్నారు. మండలంలోని ఎల్.బి.పట్నంలో టీడీపీ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి నిర్వహించిన ప్రజాగళం కార్యక్రమంలో ఆయన పార్టీ శ్రేణులతో కలసి పాల్గొన్నారు. గ్రామంలో ఇంటింటిని సందర్శించారు. ఈ సందర్భంగా ప్రసాదరావు మాట్లాడుతూ టీడీపీ పాలనలో ప్రభుత్వం ఏర్పడగానే చంద్రబాబు సి.ఎం.గా అమలు చేయనున్న సూపర్-6 పథకాలు గురించి ప్రజలకు వివరించారు. ఎన్.డి.ఎ.కూటమి అభ్యర్థులను గెలిపించి చంద్రబాబును సిఎంను చేద్దామని ప్రసాదరావు అన్నారు.ఆయనతోపాటు మాజీ ఎంపీపీ కుచ్చు కళావతి, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి రెడ్డి సన్యాసినాయుడు, క్లస్టర్ ఇంచార్జి పేరపు కొండబాబు,నియోజకవర్గం బీజేపీ అధ్యక్షులు మేరపురెడ్డి శ్రీను, నాయకులు రెడ్డి రాము, డోకల అప్పలనాయుడు, డోకల రామలింగస్వామి, రామరాజు, కురచ నారాయణమూర్తి, బండారు దేముడునాయుడు, బండారు శేషగిరి రావు, బండారు గణేశ్వరరావు, గండి శ్రీను, సింగంపల్లి కాసుబాబు, సింగంపల్లి దేముడుబాబు, జనసేనపార్టీ మండల సమన్వయకర్త యాళ్ల ప్రసాద్, డోకల చెల్లంనాయుడు, సంతోష్, శివాజీ రాజు, కుదరా గోవింద్, టీడీపీ, జనసేన, బీజేపీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కవాతు నిర్వహించిన పోలీసు ఆయుధ సిబ్బంది




**నరసాపురం.మొగల్తూరు ఏప్రిల్ 10 (ఆంధ్రపత్రిక):**పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం ముత్యాలపల్లి మోడీ కేపీ పాల నార్త్ కేపీ పాలెం సౌత్ గ్రామాలలో మొగల్తూరు పోలీసులు మరియు ఆయుధ సిబ్బంది కలిసి స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ కె.వెంకటరమణ ఆధ్వర్యంలో కవాతు నిర్వహించారు. ప్రజలు శాంతియుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని వారు ప్రజలను చైతన్యపరిచారు.

## కూటమి కుట్రల మనస్థాపంతోనే

# వాలంటీర్లు రాజీనామా



**కోరుకొండ,ఏప్రిల్ 10 (ఆంధ్రపత్రిక):**రాజానగరం నియోజక వర్గం, మండల కేంద్రమైన రాజానగరం గ్రామంలో గ్రామ వాలంటీర్లు 8 మంది బుధవారం మూకుమ్మడి రాజీనామా చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలను అర్హులకందించడంలోనూ, ప్రతి నెల మొదటి తేదీన ఇంటికెళ్లి తలుపు తట్టి అవ్వ తాతలకు ఇచ్చే పింఛన్లు ఇవ్వకుండా ఎన్నికల సందర్భాన్ని అడ్డుపెట్టుకుని కూటమి పార్టీలు కుట్ర చేశాయని అందుకు మనస్థాపంతో తామంతా రాజీనామా చేస్తున్నట్లు తెలియజేశారు. గ్రామ వాలంటీర్లు రాజానగరంలో పంచాయితీ కార్యదర్శి మేక ప్రసాద్ బాబుని కలిసి తమ రాజీనామా పత్రాలను అందజేశారు. అంతేకాకుండా వాలంటీర్ వ్యవస్థను చూసి భయప డుతున్నట్టు తెలిపారు. ఈవిషయమై గ్రామపంచాయతీ కార్యదర్శి మేక ప్రసాద్ బాబును వివరణ కోరగా 8 మంది వాలంటీర్లు ఇచ్చి న రాజమనామా పత్రాలను ఎంపీడీవోకు పంపించడమైనదని తెలియజేశారు.

## టిడిపి కోరుకొండ 2

# అధ్యక్షుడిగా కామిశెట్టి



**కోరుకొండ, ఏప్రిల్ 10 (ఆంధ్రపత్రిక):** మండల కేంద్రమైన కోరుకొండ గ్రామ పంచాయతీ పరిధిలో బ్లాక్ టు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా కామిశెట్టి దొరబాబు, ప్రధాన కార్యదర్శిగా మాతా ప్రభు ఎంపికైనట్లు తెలియజేశారు. కోరుకొండ గ్రామ టీడీపీ కమిటీ 2 సమావేశం రాత్రి జరిగింది. కోరుకొండ టు బ్లాకులో ఉన్న తెలుగుదేశం సీనియర్ నాయకుల అధ్యక్షతన సమావేశంలో అధ్యక్షులుగా కామిశెట్టి దొరబాబు, ప్రధాన కార్యదర్శిగా మాతా ప్రభు, ఉపాధ్యక్షులుగా కొచ్చర్ల విశ్వేశ్వరరావు, ఉపాధ్యక్షులు 2,గా జాజుల సుబ్రమణ్యం, కోశాధికారిగా, కొచ్చర్ల చిన్నారావు, జాయింట్ కార్యదర్శిగా పసుపులేటి శ్రీనివాసు, గోకర కొండ శ్రీనివాసు, మహిళా విభాగం అధ్యక్షురాలుగా, రాయబట్టు కృష్ణవ ణి, జాజుల నారాయణమ్మలను ఎంపిక అయినట్లు వివరాలను వెల్లడించారు. ఈసమావేశంలో మాజీ ఎంపీటీసీ మాతా సీతారాముడు, మాజీ మార్కెట్ కమిటీ



డైరెక్టర్ మైరెడ్డి రాంబాబు, సీనియర్ టీడీపీ నాయకులు కాళ్ల శ్రీరాములు, శీలం ఏడుకొండలు, పరస శ్రీనివాసు, గుత్తుర్తి రవిబాబు, మాతా వీరబాబు, స్థానిక టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈకమిటీని నియోజకవర్గ ఇన్చార్జ్ ధ్రువీకరించవలసి ఉంది.

## ఎమ్మెల్యే వాసుపల్లికి మద్దతుగా

# రాజ్యసభ సభ్యుడు బాబురావు ప్రచారం

వెంకటేశ్వర మెట్ట సమస్య త్వరలో పరిష్కారం

రోడ్ షోలో గజమాలలు, హారతులతో జననీరాజనాలు

33వ వార్డు ప్రచార యాత్రలో ఎం.పి అభ్యర్థి బొత్స ఝాన్సీ, ఎమ్మెల్యే వాసుపల్లి



**విశాఖపట్నం, ఏప్రిల్ 10 (ఆంధ్రపత్రిక):** ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బలపరిచిన, ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ, దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్ కుమార్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని రాజ్యసభ సభ్యుడు గొల్ల బాబురావు అన్నారు. అల్లిపురం 33వ వార్డులో ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్ కుమార్, ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ ప్రచార యాత్రలో రాజ్యసభ సభ్యుడు గొల్ల బాబురావు పాల్గొని రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ, జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. గతంలో టిడిపి పార్టీ తమ కార్యకర్తలకు మాత్రమే పథకాలు అందించే వారిని జగన్మోహన్ రెడ్డి మనపర బేధం లేకుండా అందరికీ సంక్షేమ పథకాలు అందించారు అన్నారు. ఈ సందర్భంగా బొత్స ఝాన్సీ మాట్లాడుతూ, గతంలో ప్రజలకు న్యాయం చేయలేని చంద్రబాబు ప్రభుత్వాన్ని కళ్ళ బొల్లి మాటాలు నమ్మొద్దని ప్రజలకు వివరించారు. సంక్షేమం, అబివృద్ధి కావాలంటే ప్రజలందరూ స్థానిక ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్, విశాఖ ఎంపీగా తనకి ఓటు వేసి జగన్ మోహన్ రెడ్డికి మీ ఆశీర్వచనాలు అందజేయాలన్నారు. ఎమ్మెల్యే వాసుపల్లి మాట్లాడుతూ, 33వార్డు ఇక్కడ స్థానిక నాయకులంతా కార్పేటర్ స్థాయి అన్నారు. అందర్నీ ఒక తాటి పైకి తీసుకువచ్చామని, నేడు పెద్ద స్థాయిలో వారు ప్రచార యాత్రకు బ్రహ్మరథం పట్టడం సంతోషం అన్నారు. అలాగే ఇక్కడి అల్లిపురం వెంకటేశ్వరస్వామి ఆలయం, స్థానికులు మధ్య సమస్యను పరిష్కరించామన్నారు. ప్రొసీడింగ్స్ కూడా అయిపోయాయని, రానున్న వైసిపి ప్రభుత్వంలో ఒక నెల లోనే అల్లిపురం దేవస్థానానికి కేటాయించిన 77 కోట్ల 80 లక్షల విలువైన పెదగంట్యాడ లో 4 ఎకరాల స్థలాన్ని అందిస్తామనీ వాసుపల్లీ హామీ ఇచ్చారు. ఈ మేరకు అక్కడి స్థానిక గౌరీ గవర సంఘం నేతలు, స్థానికులు హారతులు ఇచ్చి, శాలువాలు, పూల మాలలు తో ఘనంగా సత్కరించారు. ముందుగా అల్లిపురం వెంకటేశ్వర స్వామి నీ దర్శించుకుని కొబ్బరి కాయలు కొట్టి ప్రచారం ప్రారంభించారు. అల్లిపురం స్థానిక వైసీపీ నేతలు గజమాలతో వాసుపల్లి గణేష్ కుమార్, బొత్స ఝాన్సీలను సత్కరించారు. వెంకటేశ్వర స్వామి మెట్ట లీలామహల్ జంక్షన్ సాయి బాబా వీధి నారాయణ వీధి, విద్యోదయ స్కూల్, సౌత్ జైల్ రోడ్, కల్వరి బాప్టిస్ట్ చర్చ్, కెప్టెన్ రామారావు జంక్షన్, డాల్ఫిన్ హొటల్, లీలామహల్ పెట్రోల్ బంక్ వరకు రోడ్ షో జరిగింది. వారితో పాటు జిల్లా అధ్యక్షులు కోలా గురువులు, దక్షిణ పరిశీలకులు ద్రోణం రాజు శ్రీవాత్సవ్, రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ జాన్ వెస్లీ ప్రచారం చేసారు. ఈ కార్యక్రమంలో వైసిపి వార్డు అధ్యక్షుడు ముత్తా బత్తుల రమేష్, మాజీ కార్పొరేటర్ పచ్చిరపల్లి రాము, వైసీపీ సీనియర్ నాయకులు బొడ్డేటి ప్రసాదరావు, నీలకంతం, కే.శ్రీను, శ్రీహరి రెడ్డి, వై.సురేష్, మాజీ కార్పొరేటర్ గరికిన గౌరీ పాల్గొన్నారు.

# చర్యలకు సిద్ధంగా ఉండండి

(మొదటిపేజీ తరువాయి)

బాబా రామ్‌దేవ్, ఆచార్య బాలకృష్ణ దాఖలు చేసిన అఫిడవిట్ ను బుధవారం సుప్రీంకోర్టు కొట్టివేసింది. బాబా రామ్‌దేవ్ కోర్టు ధిక్కార చర్యలను తేలికగా తీసుకుంటు న్నారని సుప్రీంకోర్టు పేర్కొంది. తమ ఆదేశాలను పదేపదే ఉద్దేశపూర్వకంగా ఉల్లంఘించినందకు క్షమాపణ సరి పోదని..కోర్టు ధిక్కరణ చర్యలకు సిద్ధంగా ఉండండని హిమా కోహ్లీ, అహ్సానుద్దీన్ అమానుల్లాలతో కూడిన ధర్మాసనం హెచ్చ రించింది. వారి క్షమాపణలను అంగీకరించబోమని, చర్యలకు సిద్ధంగా ఉండాలని హెచ్చరించింది. వారివురు సమర్పించిన ప్రమాణ పత్రాలను జస్టిస్ హిమా కోహ్లీ, జస్టిస్ అహసనుద్దీన్ అమానుల్లా నేతృత్వంలోని ధర్మాసనం తిరస్కరించింది. ఈ కేసులో తాము ఉదారంగా వ్యవరించలేమంటూ స్పష్టం చేసింది. పతంజలి ధిక్కరణ కేసులో బుధవారం విచారణ సందర్భంగా న్యాయమూర్తులు మరికొన్ని కీలక వ్యాఖ్యలు చేశారు. మీరు కోర్టు పట్ల ఏ విధంగా అయితే అలక్ష్యంగా వ్యవహరించారో.. అలానే మీ క్షమాపణ పట్ల మేమెందుకు వ్యవహరించకూడదు? మీ క్షమాపణ మీద మాకు నమ్మకం లేదు. దాన్ని తిరస్కరిస్తున్నాం అని ధర్మాసనం పేర్కొంది. తమకు క్షమాపణలు చెప్పడానికి ముందే వారు తమ అఫిడవిట్లనను మీడియాకు పంపారు. నిన్న రాత్రి 7.30 గంటల వరకు అవి మాకు అప్‌లోడ్ అవ్వలేదు. దీనిబట్టి ప్రచారం కోరుకుంటున్నారని అర్థం అవుతోందని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఇది కేవలం ఒక ఎఫ్ఎంసీజీ కంపెనీకి సంబంధించిన వ్యవహారం కాదని, న్యాయస్థానం ఆదేశాలను ఉల్లంఘిస్తే ఏం జరుగుతుందనే విషయం సమాజంలోకి వెళ్లాల్సిన అవసరం ఉందని పేర్కొంది. తప్పుదోవ పట్టించే ప్రకటనల విషయంలో చర్యలు తీసుకోనందుకు ఉత్తరాఖండ్ లైసెన్సింగ్ అథారిటీని సైతం మందలించింది. పదే పదే ఉల్లంఘనలు జరుగుతున్నా హెచ్చరించి విడిచిపెట్టడం తప్ప అధికారులు చర్యలు తీసుకోకుండా ఎందుకు మిన్నకుండిపోయారని ప్రశ్నించింది. లైసెన్సింగ్ అథారిటీలో ఉన్న ముగ్గురు అధికారులను ఇప్పుడే సస్పెండ్ చేయాలని ధర్మాసనం పేర్కొంది.

# ముగింపు దశకు నిజం గెలవాలి

(మొదటిపేజీ తరువాయి)

చేశారు. టీడీపీ అధినేత అరెస్ట్‌తో మనస్థాపం చెందిన కుటుంబాలను 'నిజం గెలవాలి' పేరుతో భువనేశ్వరి పరామర్శించారు. ఇప్పటి వరకు భువనమ్మ 8,500 కిలోమీటర్లు ప్రయాణించారు. బాధిత కుటుంబాలను పరామర్శించి ధైర్యం చెప్పడంతో పాటు వారికి ఆర్థిక సాయం అందజేశారు. గత 6 నెలలుగా 25 పార్లమెంటు నియోజకవర్గాల పరిధిలోని 95 నియోజకవర్గాల్లో 194 బాధిత కుటుంబాలను పరామర్శించారు. చంద్రబాబు అరెస్టుతో మనస్తాపం చెంది దాదాపు 206 మంది మృతి చెందారు. ఈనెల 13వ తేదీ సాయంత్రం 4:00 గంటలకు తిరువూరులో పూర్ణయ్య స్థలం వద్ద 'నిజం గెలవాలి' ముగింపు సభ జరుగనుంది. 'నిజం గెలవాలి' ముగింపు సభకు విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని చిన్ని ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు జరుగుతున్నాయి. టీడీపీ అధినేత అక్రమ అరెస్ట్‌తో మనస్థాపం చెందిన అనేక మంది టీడీపీ కార్యకర్తలు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. వారి గురించి తెలుసుకున్న టీడీపీ అధినేత సతీమణి భువనేశ్వరి.. బాధిత కుటుంబాలను కలవాలని నిర్ణయించారు. అందుకు 'నిజం గెలవాలి' పేరుతో యాత్రకు భువనమ్మ శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా అనేక మంది టీడీపీ కార్యకర్తల కుటుంబాలను కలిసి పరామర్శించారు. నేనున్నానంటూ వారికి భరోసా ఇస్తూ ముందుకు సాగారు. భువనేశ్వరి 'నిజం గెలవాలి' కార్యక్రమానికి అశేష ప్రజాదరణ లభించింది. గతేడాది అక్టోబర్‌లో 'నిజం గెలవాలి' యాత్ర ప్రారంభం అవగా.. ఆరు నెలలుగా కొనసాగింది. విడతలవారీగా 'నిజం గెలవాలి' పేరుతో బాధిత కుటుంబాలను భువనేశ్వరి పరామర్శించారు.

# సంక్షేమంపై చర్చకు సిద్ధమా..?

**అమరావతి, ఏప్రిల్ 10 (ఆంధ్రపత్రిక):** రాష్ట్రంలో సంక్షేమంపై చర్చకు తాము రెడీ అని .. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి తెలుగుదేశం జాతీ య ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సవాల్ విసిరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ఆయన మంగళగిరిలో ప్రచారం నిర్వ హించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ.. అడ్డగోలుగా అబద్దాలు చెప్పడంలో జగన్ పీహెచ్‌డీ చేశారని అన్నారు. అదే చంద్రబాబు అధికారంలోకి వస్తే పెట్టుబడులు వస్తాయన్నారు... జగన్ మళ్లీ వస్తే దాడులు తప్పవని వ్యాఖ్యానించారు.సంక్షేమం పేరుతో పేదల అకౌంట్లలో రూ.10 వేసి వంద లాగేయడం జగన్‌కు వెన్నతో పెట్టిన విద్య అని నారా లోకేష్ విమర్శించారు. ఐదేళ్లలో తొమ్మిది సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచిన జగన్, కరెంటు బిల్లులు ఎక్కువ వచ్చాయనే సాకుతో సంక్షేమ పథకాలను కట్ చేస్తున్నారని ఆరోపించారు. ఎవరి హయాంలో ఎక్కువ సంక్షేమం జరిగిందో చర్చించడానికి మేము రెడీ అని.. జగన్ సిద్ధమా? అంటూ లోకేష్ మరోసారి సవాల్ విసిరారు.

# తక్షణమే కాల్పుల విరమణ ప్రకటించాలి

(మొదటిపేజీ తరువాయి)

ఎనిమిది వారాలపాటు తక్షణమే కాల్పుల విరమణ ప్రకటించాలని నేను ఇజ్రాయెలీలను కోరుతున్నాను. ఈ సమయంలో శరణార్థులకు ఆహారం, ఔషధాలను సరఫరా చేయొచ్చు" అని ఓ టీవీ కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. గత వారం జరిగిన డ్రోన్ దాడిలో అమెరికాకు చెందిన ఎన్జీవో సంస్థలో పనిచేస్తున్న ఏడుగురు మరణించారు. ఈ ఘటనపై అగ్రరాజ్యం తీవ్ర అసంతృప్తి, ఆగ్రహం వ్యక్తంచేసింది.జోర్డాన్, సౌదీ, ఈజిప్ట్ దేశాలు కూడా సహాయం, ఆహారం పంపేలా నిత్యం వారితో సంప్రదింపులు జరుపుతున్నట్లు బైడెన్ తెలిపారు. వారు కూడా దీనికి సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. గాజాలోని ప్రజలకు ఔషధాలు, ఆహార సరఫరాలో ఎటువంటి రాజీ ఉండదని చెప్పారు. మరోవైపు శ్వేతసౌధం స్పందిస్తూ సంధి కోసం ఇజ్రాయెల్ కొన్ని చర్యలు తీసుకొందని వెల్లడించింది. కానీ, హమాస్ వైపు స్పందన మాత్రం అంత ప్రోత్సాహకరంగా లేదని పేర్కొంది.ఇజ్రాయెల్ ప్రభుత్వం దీనిపై స్పందిస్తూ అమెరికా, ఐరాస డిమాండ్ చేసినవిధంగానే గాజాలోకి సరఫరాలనుపెంచామని వివరించింది. తాము వీటికి ఎటువంటి ఆటంకాలను సృష్టించడం లేదని తెలిపింది. సోమవారం 468 ట్రక్కులు, మంగళవారం 419 ట్రక్కుల సామగ్రిని తరలించినట్లు చెప్పింది. యుద్ధం మొదలైన నాటికి ఇదే అత్యధికమని వెల్లడించింది.

# ఢిల్లీ ఎయిర్‌పోర్టులో డ్రగ్స్ పట్టివేత..

(మొదటిపేజీ తరువాయి)

పెట్టకుండా తప్పించుకునేందుకు యత్నించారు. అయితే కస్టమ్స్ అధికారులు చాకచక్యంగా స్మగ్లర్లను పట్టుకోవడంతో డ్రగ్స్ సీజ్ చేశారు.

# భారత్‌లో ఎన్నికల ప్రచారం..!

(మొదటిపేజీ తరువాయి)

తీరును చూసేందుకు విదేశాలకు చెందిన రాజకీయ పార్టీలు త్వరలో భారత్‌కు రానున్నాయి. 25 దేశాలకు చెందిన ఆయా పార్టీలను కేంద్రంలోని భాజపా ఆహ్వానించింది. ఈ ఆహ్వానం మేరకు పార్టీల ప్రతినిధులు త్వరలో భారత్‌కు సందర్శిం చనున్నారు. ఈ ఎన్నికల్లో భాజపా హ్యాట్రిక్ కొట్టాలని ఆ పార్టీలు ఆకాంక్షిస్తున్నట్లు తెలుస్తోంది. ఎన్నికల స్థాయి, అధికార పార్టీ వ్యూహాలు వంటి అంశాలను అంచనా వేసుకోనున్నాయి. 25 దేశాల రాజకీయ పార్టీలను ఆహ్వానించగా.. వీటిలో ఇప్పటివరకు 13 ఆహ్వానాన్ని అంగీ కరించాయి. జర్మనీ, బ్రిటన్, నేపాల్, బంగ్లాదేశ్ తదితర దేశాల్లోని పార్టీ ప్రతినిధులు రానున్నారు. ఇదే ఏడాది అమెరికాలోనూ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో అక్కడి పార్టీలను ఆహ్వానించలేదని సమాచారం. బ్రిటన్లోని కన్జర్వేటివ్ పార్టీ, లేబర్ పార్టీలతో పాటు జర్మనీకి చెందిన క్రిస్టియన్ డెమోక్రాట్లు, సోషల్ డెమోక్రాట్లను భాజపా ఆహ్వానించింది. ప్రధాని మోదీ, కేంద్రమంత్రి అమిత్ షా, భాజపా జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డా చేసే ప్రచారాల్లో ప్రతినిధులు పాల్గొనున్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా.. ఏప్రిల్ 19 మొదలు జూన్ 1 వరకు మొత్తం 44 రోజులపాటు ఏడు దశల్లో దేశవ్యాప్తంగా పోలింగ్ నిర్వహించనుంది. ఎన్నికల్లో ఎన్డీయే కూటమి 400 సీట్లు.. 370 స్థానాలను గెలుచుకునే దిశగా కాషాయ పార్టీ గట్టి కసరత్తు చేస్తోంది.

# గ్రూప్-2 ప్రిలిమ్స్ ఫలితాలు విడుదల..

(మొదటిపేజీ తరువాయి)

అందుబాటులో ఉంచింది.జులై 28న గ్రూప్-2 మెయిన్స్ పరీక్ష జరగనుందని తెలిపింది.1:100 నిష్పత్తిలో గ్రూప్-2 ప్రిలిమ్స్ ఫలితాలను ఏపీపీఎస్సీ ప్రకటించింది. గత ఏడాది డిసెంబర్ 7న గ్రూప్-2 నోటిఫికేషన్ జారీ అయింది. ఫిబ్రవరి 25న గ్రూప్ 2 ప్రిలిమ్స్ పరీక్ష జరిగింది. గతంలో ఎన్నడూ లేని విధంగా రికార్డుస్థాయిలో ఏడు వారాల్లో గ్రూప్-2 ప్రిలిమ్స్ ఫలితాలీను ఏపీపీఎస్సీ ప్రకటించింది.రాష్ట్ర వ్యాప్తంగా 899 పోస్టులకి గ్రూప్-2 పరీక్షలను నిర్వహిస్తున్నారు. మొత్తం 4,04,037 మంది అభ్యర్థులు గ్రూప్-2 ప్రిలిమ్స్ పరీక్షలు రాయగా 92 వేల మంది క్వాలిఫై అయ్యారు. త్వరలోనే గ్రూప్ వన్ ప్రిలిమ్స్ ఫలితాలను కూడా ఏపీపీఎస్సీ ప్రకటించనుంది.

# ఆప్‌కు గట్టి ఎదురుదెబ్బ..

**న్యూఢిల్లీ,ఏప్రిల్10 :** ఢిల్లీ మద్యం పాలసీ కేసులో తమ అధినేత, ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అరెస్టుతో సంక్షోభంలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. బుధవారం ఢిల్లీ మంత్రి రాజ్‌కుమార్ ఆనంద్ రాజీనామా చేశారు. కేబినెట్, పార్టీ పదవులను వదులుకున్నారు. ఆయన ఇప్పటివరకు సంక్షేమశాఖ మంత్రిగా ఉన్నారు. పార్టీపై అవినీతి ఆరోపణలు చేస్తూ ఈ ప్రకటన చేశారు.ప్రజలకు సేవ చేసేందుకు, అవినీతిపై పోరాడాలన్న బలమైన సంకల్పాన్ని చూసి ఆప్‌లో చేరాను. కానీ ఈరోజు ఆ పార్టీనే అవినీతికి అడ్డాగా మారిపోయింది. అందుకే పార్టీని వీడాలని నిర్ణయించుకున్నానని రాజ్‌కుమార్ వెల్లడించారు. ఆప్‌లో నాయకత్వ పదవులకు నియామకాల విషయంలో వివక్ష ఉందని ఆరోపించారు. తాను దళితుల కోసం పని చేయలేనప్పుడు ఆ పార్టీలో ఉండటం వృథా అని వ్యాఖ్యానించారు.

# చీకటి పాలనను అంతం చేస్తాం

(మొదటిపేజీ తరువాయి)



కలిసి బాబు ప్రచారం నిర్వ హించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ..'నాకు అనుభవం ఉంది.. పవన్ కళ్యాణ్ కు పవర్ ఉంది. రాష్ట్రంలో అగ్నికి వాయువు తోడైంది.రాష్ట్రానికి ఇక అన్నీ కళ్యాణ్‌తో మంచి రోజులే. రాష్ట్రాన్ని కాపాడుకోవడానికి మూడు పార్టీలు కలిశాయి. జెండాలు వేరైనా.. అజెండా ఒక్కటే. జగన్ ను భూస్థాపితం చేయడమే ప్రధాన లక్ష్యం. చీకటి పాలనను అంతం చేయడానికి ఓట్లు చీలకూడదని చెప్పిన మొదటి వ్యక్తి పవన్ కళ్యాణ్. యువత కన్నెర్ర చేస్తే జగన్ లండన్ కు పారిపోతాడు. జగన్ చేతిలో చిప్ప పట్టుకుని ఎక్కడికి పోతాడో అప్పుడే చెప్పను.. పవన్ కళ్యాణ్, నేను చేసి చూపిస్తాం. 2014 నుంచి 2019వరకు ఏం జరిగిందో అర్థం చేసుకోండి. ఇప్పుడు ఏం జరుగుతుందో తెలుసుకోండి. ఎన్నికల్లో గెలవడానికి జగన్ ముద్దులు పెట్టారు. హగ్గులిచ్చారు. ఇప్పుడు పిడి గుద్దులు కురిపిస్తున్నారు. ఏపీలోని ప్రతి పౌరుడిని అడుగుతున్నా. అభివృద్ధి కావాలా? సంక్షోభం కావాలా.. నిర్ణయించుకోండి.దగా పథకాలు కావాలా, దోపిడి లేని పథకాలు కావాలో మహిళలు ఆలోచించాలి. ఇక్కడ ఉన్న పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు రైతులకు కనీసం గోనెసంచులు ఇవ్వలేని స్థితిలో ఉన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీపై మొదటి సంతకం పెడతాం. పేదల ఆస్తులు దొంగిలించిన ఏకైక నాయకుడు జగన్. జగన్ అయిదేళ్ల పాలనలో అప్పులు పెరిగాయి. ఏ ఒక్కరూ బాగుపడలేదన్నారు. ఒక్క జగన్ మాత్రం బాగుపడ్డారు. అధికారం అంటే దోచుకోవడమేనని జగన్ అనుకున్నారు. ఎన్నికలు జరుగుతున్నాయి కాబట్టే నేను, పవన్ కళ్యాణ్ స్వేచ్ఛగా తిరగగలుగుతున్నాం. అయిదేళ్ల పాలనలో మమ్మల్ని ఎన్ని ఇబ్బందులు పెట్టారో అందరికీ తెలుసు. వచ్చేనెల 13వ తేదీన మీరు ఇచ్చే తీర్పుతో తాడేపల్లిలో ఉన్న జగన్ కోట బద్ధలవ్వాలి. ఎన్నికల ముందు ఆయన ఎవరినైనా కలిశాడా. పరదాల చాటునే వెళ్ళారు. జగన్ వస్తున్నాడంటే పారిశ్రామిక వేత్తలు పారిపోతారు. నేను వస్తున్నానంటే, పారిశ్రామిక వేత్తలు తరలివస్తారు' అని బాబు అన్నారు. వాలంటీర్లను ఉద్దేశించి తణుకు సభలో బాబు మాట్లాడారు. 'వాలంటీర్లు కంగారు పడవద్దు.. వాలంటీర్ల వ్యవస్థ కొనసాగుతుంది. రాజీనామాలు చేయవద్దు. మీకు అండగా ఉంటాం.అవసరమయితే పది వేలు కాదు, లక్ష రూపాయలు సంపాదించే మార్గం చూపిస్తా. కారుమూరి రూ.840 కోట్ల టీడీఆర్ బాండ్ల పేరుతో దోచుకున్నారు. తణుకులో జనసేన కార్యకర్తలపై దాడి చేశారు. అదే పవన్ కళ్యాణ్ కన్నెర్ర చేస్తే, ఆయన ఎక్కడ ఉంటారో తెలీదు. ధాన్యం తడిసిపోయిందని రైతులు అంటే వారిని బూతులు తిడతారు. అలాంటి మంత్రికి రైతులు బుద్ధి చెప్పాలి. రానున్న ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను బ్రహ్మాండమైన మెజారిటీతో గెలిపించాలి. అప్పుడే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు.

**వైసిపి పాలనలో అవినీతి రాజ్యం: పవన్**

వైసీపీ పాలనలో తణుకు అవినీతి నేలగా మారిపోయిందని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఘాటు విమర్శలు చేశారు. స్థానిక మంత్రి కారుమూరి నాగేశ్వరరావు దోపిడీకి అడ్డూ అదుపు లేకుండా పోయిందని విమర్శించారు. అవినీతి సొమ్మును మంత్రి హైదరాబాద్ తరలించాడని,బాలానగర్‌లో ఫ్యాక్టరీలు ఏర్పాటు చేశారని పవన్ కళ్యాణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పంటకు మొలకలు వస్తున్నాయని రైతులు చెబితే మంత్రి కారుమూరి నాగేశ్వరరావు చిన్నచూపు చూశారని పవన్ కళ్యాణ్ ధ్వజమెత్తారు. దేశానికి అన్నం పెట్టే రైతును మంత్రి ఏడిపించారని గుర్తుచేశారు. ఆ మంత్రి కుమారుడు ఎన్నికల బరిలో ఉన్నారని, అతనికి బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. వైసీపీ మంత్రుల తీరు సరిగా లేదని పవన్ కళ్యాణ్ మండిపడ్డారు. పోలవరం ప్రాజెక్టు గురించి అడిగితే ఇరిగేషన్ మంత్రి డ్యాన్సులు చేస్తాడని.. బూతులు తిట్టే మరో మంత్రి ఉన్నాడని మండిపడ్డారు. మంత్రులు బాధ్యత మరిచారని పవన్ కళ్యాణ్ ధ్వజమెత్తారు. రాష్ట్రంలో జగన్ పాలనకు స్వస్తి పలకాలనే ఉద్దేశంతో కొన్ని త్యాగాలు చేశామని పవన్ కళ్యాణ్ వివరించారు. టికెట్ల కేటాయింపులో త్యాగాలు చేయాల్సి వచ్చిందని గుర్తుచేశారు. అనకాపల్లి నుంచి అన్నయ్య నాగబాబు పోటీ చేయాల్సి ఉందన్నారు. పొత్తు వల్ల టికెట్ త్యాగం చేయాల్సి వచ్చిందని వివరించారు. సీఎం జగన్ క్లాస్ వార్ అంటున్నారు.. క్లాస్ వార్ అంటే.. డబ్బున్న వారు పేదవారిని దోచుకోవడమా..? అని పవన్ కళ్యాణ్ అడిగారు. మధ్య తరగతి వారు, పేదల సమస్యలు తనకు తెలుసు అని పవన్ కళ్యాణ్ అన్నారు. ఉద్యోగుల సీపీఎస్ సమస్య పరిష్కరించే ప్రయత్నం చేస్తామని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాదిలోపు పరిష్కరిస్తామని హామీనిచ్చారు.

# జనసేనకు స్టార్ క్యాంపెయినర్లు

(మొదటిపేజీ తరువాయి)



పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ నియమించారు. పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబుతో పాటు, టీమిండియా మాజీ క్రికెటర్ అంబటి రాయుడులను స్టార్ క్యాంపెయినర్లుగా జనసేనాని ప్రకటించారు. వీరితో పాటు టాలీవుడ్ నృత్య దర్శకుడు జానీ మాస్టర్, సినీ, టీవీ నటులు సాగర్, పృథ్వీరాజ్, కమెడియన్లు హైపర్ ఆది, గెటప్ శ్రీనులను స్టార్ క్యాంపెయినర్లుగా పవన్ కళ్యాణ్ నియమించారు. ఈ మేరకు జనసేన పార్టీ బుధవారం ఓ ప్రకటన విడుదల చేసింది. మరోవైపు అధికార వైఎస్సార్ సీపీకి సామాన్యులే స్టార్ క్యాంపెయినర్లు అని ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చెబుతూనే వస్తున్నారు. అయితే జగన్ అరాచక పాలనకు అంతం పలికి, ప్రజా పాలనను అందించేందుకు కూటమిగా ఏర్పడ్డామని టీడీపీ అధినేత చంద్రబాబు, బీజేపీ, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. తరహాలోనే అంబటి రాయుడు పొలిటికల్ జర్నీ కొనసాగుతోంది. మొదట గత ఏడాది సీఎస్కే ట్రోఫీ నెగ్గాక తెచ్చి సీఎం జగన్ ముందుపెట్టారు కప్. ఆపై సీఎస్కే ఆటగాళ్లతో ఆడుదాం ఆంధ్రాలో భాగంగా ట్రైనింగ్ ఇప్పించారు సీఎం జగన్. ఈ క్రమంలో తాను రాజకీయాల్లోకి వస్తున్నానని అంబటి రాయుడు ప్రకటించారు. ఏపీలో అధికారంలో ఉన్న వైఎస్సార్ సీపీలో చేరారు. జగన్ సమక్షంలో వైసీపీ కండువా కప్పుకుని.. ఇక ప్రజల్లో తిరిగి సమస్యలు తెలుసుకుంటానని చెప్పారు. కానీ అంతలోనే అంబటి రాయుడు యూటర్న్ తీసుకున్నారు. వైసీపీకి రాజీనామా చేయడంతో పాలిటిక్స్ కు దూరమని అంతా అనుకున్నారు. తన రూట్ మార్చుకున్న రాయు డు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ను కలిశారు. జనసేనలో చేరి అంబటి రాయుడు.. ఇటీవల సిద్ధం అని మళ్లీ ట్వీట్ పెడితే తిరిగి వైసీపీలో చేరతారని అంతా అనుకున్నారు. కానీ పవన్ తాజా ప్రకటనతో కాటమరాయుడి వైపే అంబటిరాయుడు అని స్పష్ట మైంది.

# మంచికే ఓటేయాలి..

(మొదటిపేజీ తరువాయి)



వద్ద నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ మనం సిద్ధం సిద్ధం.. అంటే.. వారికి యుద్ధంగా ప్రతిధ్వనిస్తోందన్నారు."ఈ ఎన్నికలు జగన్‌కు, చంద్రబాబుకు మధ్య జరుగుతున్న ఎన్నికలు కావు. ప్రజలకు, చంద్రబాబు మోసాలకు మధ్య జరుగుతున్న ఎన్నికలు. జగన్‌కు ఓటేస్తే.. ఇప్పుడున్న పథకాలు కొనసాగుతాయి. చంద్రబాబు అంటే ఎన్నికల ముందు గంగా.. అధికారం దక్కిన తర్వాత చంద్రముఖి. చంద్రబాబుకు ఓటేస్తే పేదవాళ్లు మోసపోతారు. ఇవి పేదల తలరాతను మార్చే ఎన్నికలు. మేం ఎప్పుడూ పేదల పక్షమే. జరుగుతున్న మంచి కొనసాగాలంటే జగన్‌కు ఓటేయాలి. బాబుకు ఓటేస్తే ఇప్పుడున్న పథకాలన్నీ ఆగిపోతాయి.. పచ్చ మీడియా గాడిదను తీసుకొచ్చి గుర్రం అని ప్రచారం చేస్తాయి" అని సీఎం జగన్ మండిపడ్డారు."చంద్రబాబు 14 ఏళ్లు అధికారంలో ఉన్నప్పుడు ఎవరికైనా ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చారా?. చంద్రబాబు హయాంలో ఒకరికైనా మంచి జరిగిందా?. జాబు రావాలంటే ఎవరు కావాలి?. జాబు రావాలంటే ఫ్యాను రావాలా.. లేక తుప్పు పట్టిన సైకిల్ రావాలా?. అధికారంలోకి రాగానే 2 లక్షల 31 ఉద్యోగాలు భర్తీ చేశాం. పేదలకు వైద్య సేవలు అందుబాటులోకి తీసుకొచ్చాం. గతంలో రైతుకు ఏమీ చేయని చంద్రబాబు.. ఇప్పుడు మేలు చేస్తాడట. చంద్రబాబుది బోగస్ రిపోర్ట్.. జగన్‌ది ప్రోగ్రెస్ రిపోర్ట్. వ్యవసాయం దండగ అన్న వ్యక్తి చంద్రబాబే. 'కరెంట్ తీగలపై బట్టలు ఆరేసుకోవాలన్న వ్యక్తి చంద్రబాబు" అంటూ సీఎం జగన్ ధ్వజమెత్తారు."రైతు రుణమాఫీ చేస్తానన్నాడు.. చేశాడా?. పగటిపూట 12 గంటల ఉచిత విద్యుత్ ఇస్తానన్నాడు.. ఇచ్చాడా?. బ్యాంకుల్లో పెట్టిన బంగారం విడిపిస్తానన్నాడు.. విడిపించాడా?రైతులకు సున్నా వడ్డీ, ఇన్‌పుట్ సబ్సిడీ ఎగ్గొట్టేశాడు.. మనం వచ్చాక రైతన్నకు తోడుగా ఉన్నాం. విత్తనం నుంచి పంట కొనుగోలు వరకు రైతున్నకు తోడుగా ఉన్నాం. రైతన్నకు చంద్రబాబు చేసిందేమీ లేదు" అని సీఎం జగన్ పేర్కొన్నారు."ప్రతి ఏడాది రైతు భరోసా ద్వారా రూ. 13,500 ఇచ్చాం. పగటిపూటే 9 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. ప్రతి గ్రామంలోనూ రైతు భరోసా కేంద్రాలు నెలకొల్పాం రూ.64 వేల కోట్లతో ధాన్యం సేకరణ చేపట్టాం. ఏ సీజన్‌లోని ఇన్‌పుట్ సబ్సిడీని ఆ సీజన్‌లోనే ఇస్తున్నాం. సున్నా వడ్డీకే రుణాలిచ్చాం. 35 లక్షల ఎకరాలకు శాశ్వత భూ హక్కులు కల్పించాం" అని సీఎం జగన్ వివరించారు."వాలంటీర్ల వ్యవస్థను చూస్తుంటే చంద్రబాబు గుండెల్లో రైళ్లు పెరిగెడుతున్నాయి. వాలంటీర్లకు రూ.10వేలు ఇస్తామని చంద్రబాబు అంటున్నాడు. ఇలాగైనా జగన్ పాలన బావుందని చంద్రబాబు ఒప్పుకున్నాడు. ఇన్నాళ్లూ వాలంటీర్ల వ్యవస్థపై చంద్రబాబు విషం చిమ్మారు. ఇప్పుడు వాలంటీర్లకు రూ. 10వేలు ఇస్తామంటున్నారు.. ఇంతకంటే జగన్ పాలనకు మీరిచ్చే సర్టిఫికెట్ ఏం ఉంటుంది. ఇప్పుడు వాలంటీర్లను మెచ్చుకుంటున్నారు. మంచి చేశాం కాబట్టే ప్రజల గుండెల్లో గుడి కట్టుకున్నాం" అని సీఎం జగన్ పేర్కొన్నారు.

# సుప్రీంకోర్టుకు కేజ్రీవాల్

(మొదటిపేజీ తరువాయి)

ఢిల్లీ ముఖ్యమంత్రి చేసిన విజ్ఞప్తిని ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు బుధవారం కొట్టివేసింది. ప్రస్తుతం తీహార్ జైల్లో ఉన్న కేజ్రీవాల్‌కు వారానికి రెండుసార్లు మాత్రమే తన లాయర్లను కలవడానికి అనుమతి ఉంది. అయితే.. వారానికి ఐదుసార్లు కలిసేలా అనుమతి ఇవ్వాలని ఆయన కోర్టుని కోరారు. ఆ విజ్ఞప్తిని న్యాయస్థానం రిజెక్ట్ చేయడంతో.. ఇంతకుముందులా వారానికి రెండుసార్లు మాత్రమే లాయర్లను కలవడానికి వీలుంటుంది.మరోవైపు.. తన అరెస్ట్, రిమాండ్‌ని సవాల్ చేస్తూ ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన కేజ్రీవాల్‌కు నిరాశే ఎదురైంది. అరెస్టు, రిమాండ్ చట్టవిరుద్ధం కాదని.. మనీలాండరింగ్‌పై ఈడీ తగిన ఆధారాలు చూపించిందని.. గోవా ఎన్నికలకు డబ్బు ఇచ్చినట్లు అప్రూవర్ చెప్పారని హైకోర్టు స్పష్టం చేసింది. తమ ముందు ఉంచిన ఫైల్స్, మెటీరియల్‌ని బట్టి చూస్తే.. 'మాండేట్ ఆఫ్ లా'ను ఇఆ అనుసరించిందని స్పష్టమవుతుందని తెలిపింది. ముఖ్యమంత్రికి ఒక న్యాయం, సామాన్యులకు మరో న్యాయం ఉండదని జస్టిస్ స్వర్ణకాంత శర్మతో కూడిన ధర్మాసనం తేల్చి చెప్పింది. దీంతో.. కేజ్రీవాల్ సుప్రీంకోర్టుని ఆశ్రయించారు. ఈమేరకు.. సుప్రీంలో పిటిషన్ దాఖలు చేసినట్లు కేజ్రీవాల్ తరఫు న్యాయవాది వివేక్ జైన్ తెలిపారు. తన అరెస్ట్‌పై హైకోర్టు చేసిన వ్యాఖ్యలే కూడా ఆ పిటిషన్‌లో అభ్యంతరం వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఇదిలావుండగా.. కేజ్రీవాల్ ఆరెస్ట్‌పై ఆమ్ ఆద్మీ పార్టీ నేతలు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. తమ నేతని ఎదుర్కొనే ధైర్యం లేకే ఇలా అరెస్ట్ చేయించారంటూ ఆ పార్టీ నేతలు వ్యాఖ్యానించారు. తాజాగా ఆప్ ఎంపీ సంజయ్ సింగ్ మాట్లాడుతూ.. మోదీ ప్రభుత్వం ఢిల్లీ ముఖ్యమంత్రిని జైల్లో ఉంచాలని కోరుకుంటోంది. రెండు రోజుల క్రితం కేజ్రీవాల్ తన లాయర్‌ని కలిశారు. అప్పుడు ఆయన ఓ సందేశం ఇచ్చారు. ఎమ్మెల్యేలంతా తమ ప్రాంతాలకు వెళ్లి, ప్రజల సమస్యలను వినాలని ఆదేశించారు. దీని ఆధారంగా.. కేజ్రీవాల్‌కు వ్యతిరేకంగా విచారణ జరిపిస్తున్నారు.

## సిఎస్ జవహర్‌రెడ్డి మార్పుకు రంగం సిద్ధం..?



**విజయవాడ,ఏప్రిల్ 10 (ఆంధ్రపత్రిక):** జవహర్ రెడ్డి స్థానంలో నీరవ్ కుమార్ ప్రసాద్ లేదా ఆర్ పి సిసోడియాలు నియామకం..ఈ రాత్రి లేదా రేపు ఆదేశాలు వెలువడే అవకాశం ఉన్నట్లు ఈసి వర్గాల వెల్లడి అవుతాయి అని అంచనా . జవహర్ రెడ్డి స్థానంలో ఐదుగురు అధికారులను పరిశీలించి నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. సీనియర్ ఐఏఎస్‌లు నీరబ్ కుమార్ ప్రసాద్, ఆర్‌పి సిసోడియా, రజత్ భార్గవ్, శ్రీలక్ష్మి, అనంతరామ్‌ల పేర్లు ఇప్పటికే ఈసి పరిశీలనకు రాష్ట్ర సిఈఓ పంపినట్లు సమాచారం.

## నేరుగా నా గురించి మాట్లాడండి

(మొదటిపేజీ తరువాయి)

పద్మనాభం ఫైర్ అయ్యారు. పవన్ కళ్యాణ్ మగాడే అయితే నేరుగా తన మీద మాట్లాడా లంటూ ముద్రగడ సవాల్ విసిరారు.పవన్ కళ్యాణ్ రెచ్చిపోయి మాట్లాడుతున్నారు. దమ్ముం టే.. మగాడే అయితే నేరుగా నా మీద మాట్లా డాలి. పవన్ హైదరాబాద్‌లో పుట్టారు. ఆ రాష్ట్రం వేరు, ఈ రాష్ట్రం వేరు. హైదరాబాద్ నుంచి పిఠాపురం వచ్చి పవన్ ఎమ్మెల్యే కావాలనుకోవడం ఎంత వరకు సబబు?హైదరబాద్‌లో అవమానం జరిగినప్పుడు, ఈ పౌరుషం, కోపం, పట్టుదల పవన్‌కు ఏమయ్యాయి. అవమానం చేసిన వారి ఇంటికి వెళ్లి టిఫిన్ చేస్తారా? అంటూ ముద్రగడ పవన్‌ను నిలదీశారు.

## ప్రచురణకర్తల పేర్లను తెలపాల్సిందే..

(మొదటిపేజీ తరువాయి)

కేంద్ర ఎన్నికల సంఘం జాయింట్ డైరెక్టర్ అనూజ్ చండక్ ఓ ప్రకటన విడుదల చేశారు. అభ్యర్థుల ప్రచార ఖర్చును అంచనా వేయడానికి హోర్డింగ్స్‌పై ప్రచురణ కర్తల పేర్లు తప్పనిసరిగా ముద్రించాలని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. ఇటీవల కాలంలో ప్రచురణ కర్తల పేర్లు లేకుండా ఎన్నికల ప్రచారానికి సంబంధించిన బ్యానర్లు, హోర్డింగ్స్ ఎక్కువుగా ఏర్పాటు చేస్తున్నారు. దీంతో ఎన్నికల సంఘం రంగంలోకి దిగి స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికలు జరిగే అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలి ప్రాంతాలకు ఈ నిబంధనలు వర్తిస్తాయని అధికారులు తెలిపారు. అలాగే ఎన్నికల సంబంధిత సామాగ్రి, హోర్డింగ్స్ విషయంలో కఠినంగా వ్యవహరించాలని అధికారులకు ఈసీ సూచించింది. ఛీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్, జ్ఞానేష్ కుమార్, సుఖ్‌బీర్ సింగ్ సంధు ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు అనూజ్ చండక్ తెలిపారు. ప్రజాప్రతినిధ్య చట్టం 1951 ప్రకారం ఎన్నికల ప్రచారంతో సంబంధం ఉన్న కరపత్రాలు, పోస్టర్లు, ప్లకార్డులు, బ్యానర్లపై ప్రచురుణ కర్త పేరు లేకుండా ముద్రించడానికి వీలులేదన్నారు. అధికారంలో ఉన్న రాజకీయ పార్టీలు ప్రభుత్వ ఖర్చుతో రాజకీయ ప్రకటనలు ఇవ్వరాదని తెలిపారు.

### వేసవి తీవ్రత దృష్ట్యా

## పాఠశాల పని వేళలను తగ్గించాలి..



**విజయవాడ, ఏప్రిల్ 10 (ఆంధ్ర పత్రిక):** రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వారు వేసవి ఎండ తీవ్రత 37 డిగ్రీల నుండి క్రమేపి 46 డిగ్రీల వరకు నమోదవుతున్నట్లు ప్రకటించిన దృష్ట్యా విద్యార్థులకు ఎండ దెబ్బ తగలకుండా పాఠశాలల పని వేళలను, ఉదయం 7.30 నుండి. 11.30 వరకు నిర్వహించబడే విధంగా తగు ఉత్తర్వులు జారీ చేయాలని డెమొక్రటిక్ పిఆర్టియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ డి.శ్రీను ఆధ్వర్యంలో నేడు విజయవాడలోని ఎస్సి ఇఆర్టీ కార్యాలయంలో డైరెక్టర్ డాక్టర్ బి. ప్రతాపరెడ్డి కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.వార్షిక పరీక్షలు మరియు వాటర్ బిల్ సమయాలను ఉదయం 7.30 నుండి 11.30 మధ్యలో ఉండేవిధంగా సవరించాలని కోరారు.ప్రస్తుతము పాఠశాలను మధ్యాహ్నం 12.30 వరకు నిర్వహించి తదుపరి మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేసి ఒంటి గంట సమయంలో విద్యార్థులను ఇంటికి పంపడం వల్ల వారికి ఎండ దెబ్బ తగిలే ప్రమాదం ఉందని కావు నీ అంశాన్నిస్సునిసితంగా పరిశీలిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు ప్రభాకర్ విజయవాడ నగర శాఖ అధ్యక్షులు ఈ వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పుణ్య తీర్థయాత్ర ప్రత్యేక రైలు

**విజయవాడ, ఏప్రిల్ 10 (ఆంధ్ర పత్రిక):** భారతీయ రైల్వే భారత్ గౌరవ్ పథకం కింద సేవలను అందించే అత్యంత విజయవంతమైన ప్రైవేట్ రైలు సౌత్ స్టార్ రైలులో ఉలా సేవలు, తమ తదుపరి పర్యటనను ప్రకటిం చింది. ప్రయాగ్ రాజ్, వారణాసి, గయ, అయోధ్య, హరిద్వార్, ఢిల్లీ, మథుర, ఆగ్రాకి మే 18 నుంచి 29వరకు (12 రోజులు) ఈ యాత్ర కొనసాగుతుంది. భారత దేశ పురాతన సంప్రదాయాలు, దైవత్వం యొక్క సారాంశంతో నిండిన భారతదేశం యొక్క గొప్ప ఆధ్యాత్మిక, సాంస్కృతిక వారసత్వాన్ని సందర్శించడానికి ఒక ప్రత్యేక అవకాశాన్ని అందిస్తుంది. ఖచ్చితంగా రూపొందించబడిన ఈ ప్రయాణం యాత్రికులందరికీ గొప్ప అనుభూతిని అందిస్తుంది. ఈ ప్రత్యేక రైలు కోయంబత్తూరు నుండి బయలుదేరి, గూడూరు, నెల్లూరు, ఒంగోలు, చీరాల, విజయవాడ, వరంగల్ స్టేషన్లలో పర్యాటకులకు రైలు ప్రయాణం చేసేందుకు వీలు కల్పిస్తున్నారు. దారి పొడువునా యాత్ర విశేషాలను వివరించేందుకు పీఏ సిస్టమ్స్, సీసీటీవీ కెమెరాలు, కోచ్ సెక్యూరిటీ, టూర్ మేనేజర్‌లు, ట్రావెల్ ఇన్సూరెన్స్, వసతి, సందర్శనా, బస, మూడు పూటల దక్షిణ భారత భోజనం సహా వివిధ రకాల సౌకర్యాలను ఈ రైలు కలిగి ఉంది. యాత్రికులు ఎల్టీసీ, ఎల్‌ఎఫ్సీ సౌకర్యాన్ని కూడా పొందవచ్చని సంస్థ ప్రతినిధి విఘ్నేష్ తెలిపారు. విచారణలు, బుకింగ్‌ల కోసం 7416718800, 80152 28115లను సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

### ఐఎఫ్సీ, క్లైమేట్ బాండ్స్ ఇనిషియేటివ్‌తో

## ఎన్ఎస్ఈ భాగస్వామ్యం

**విజయవాడ, ఏప్రిల్ 10 (ఆంధ్ర పత్రిక):** నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా (ఎన్ఎస్ఈ) భారతీయ పరిశ్రమలోని వివిధ రంగాలపై దృష్టి సారించి ప్రత్యేకంగా రూపొందించిన తమ తొలి డీప్-డైవ్ వర్క్‌షాప్‌లను పూర్తి చేసినట్లు ప్రకటించింది. ఈ కీలకమైన కార్యక్రమాలు రెండు రోజుల పాటు వేర్వేరు వేదికల్లో జరిగాయి. రోజంతా జరిగిన ఈ వర్క్‌షాప్‌లు 'డీప్ డైవ్ ఇన్ గ్రీన్, సోషల్ అండ్ సస్టైనబిలిటీ (జీఎస్ఎస్) బాండ్ల జారీ ప్రక్రియ' నేపథ్యంతో జరిగాయి. ఐఎఫ్సీ రెజియో టెక్నికల్ అసిస్టెన్స్ సదుపాయం క్రింద హెచ్ఎస్బీసీ, కింగ్‌డమ్ ఆఫ్ నెదర్లాండ్స్ స్పాన్సర్ చేసిన ఇంటర్నేషనల్ ఫైనాన్స్ కార్పొరేషన్ (ఐఎఫ్సీ), క్లైమేట్ బాండ్ ఇనిషియేటివ్ (సీబీఐ) ఉమ్మడి ప్రయత్నం ఇది.

## సంక్షేమ పాలనకు ప్రజలే స్టార్ క్యాంపెయినర్లు



**ఆత్మకూరు, ఏప్రిల్ 10, ఆంధ్రపత్రిక:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతి కుటుంబానికి సంక్షేమాన్ని అందచేశారని, ఆ సంక్షేమ పాలన కొనసాగేందుకు ప్రజలే స్టార్ క్యాంపెయినర్లుగా మారి ప్రతి ఒక్కరిని ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసేలా చేయాలని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. బుధవారం ఏఎస్ పేట మండలం జమ్మవరం, కాకర్లపాడు గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డికి స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రతి ఇంటికి వెళ్లిన ఎమ్మెల్యే మేకపాటి ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ జమ్మవరం పంచాయతీకి రూ.1.20 కోట్లు అభివృద్ధి నిధుల కోసం అందచేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి డీబీటీ, నాన్ డీబీటీల రూపంలో రూ.13.88 కోట్లు వివిధ సంక్షేమ పథకాల రూపంలో ప్రజలకు అందచేయడం జరిగిందని వివరించారు. 38 మంది విద్యార్థులకు ట్యాబ్ లు అందచేశారని, చుక్కల భూములు 60 మంది రైతులకు 182 ఎకరాల్లో సమస్యను పరిష్కరించడం జరిగిందని అన్నారు. అదే విధంగా 37 మంది రైతులకు సాదాబైనామా 38 ఎకరాల్లో సమస్యను పరిష్కరించడం జరిగిందని అన్నారు. నోషనల్ ఖాతాలు 63 మందికి సమస్యలు పరిష్కరించడం జరిగిందని వివరించారు. గతంలో ఏ ప్రభుత్వం ఇంతటి అభివృద్ధిని ప్రజలకు అందచేయలేదన్న విషయం ప్రజలే గమనించాలని అన్నారు. ప్రతిపక్ష పార్టీ హయాంలో కనీసం 10 శాతం కూడా అభివృద్ధికి నిధులు మంజూరు కాలేదని, సచివాలయం, రైతు భరోసా కేంద్రం, విలేజ్ హెల్త్ క్లీనిక్ లాంటి శాశ్వత భవనాల ఏర్పాటుతో గ్రామాల్లోనే ప్రభుత్వ సేవలు అందుబాటులో ఉంచేలా జగనన్న చేశారన్నారు. జమ్మవరం పంచాయతీలో ప్రజలు మా దృష్టికి తీసుకొచ్చిన వాటర్ ప్లాంట్, పాఠశాలకు అదనపు గదులు, రైతులకు అవసరమైన కాలువ పనులతో పాటు ఇతర మౌళిక సదుపాయాలను పూర్తిస్థాయిలో కల్పిస్తామని వివరించారు. గత ఐదు సంవత్సరాల్లో ఏం చేశారో వివరించామని, వచ్చే ఐదేళ్లలో ఏం చేస్తామో మీకు తెలియచేస్తున్నామని అన్నారు. జగనన్న సంక్షేమాన్ని అందుకు ప్రతి కుటుంబం మమ్మల్ని సాదరంగా ఆహ్వానిస్తోందని, సంక్షేమ ప్రభుత్వం కొనసాగేందుకు ప్రజలే స్టార్ క్యాంపెనర్లుగా మారి మీ బంధువులకు, మిత్రులకు తెలిపి జగనన్నకు ఓటు వేసే విధంగా చూడాలని కోరారు. ప్రతిపక్ష పార్టీ నాయకుడు జగనన్న ప్రజాపొత్తును తట్టుకోలేక ఒక యాక్టర్ ను, ఢిల్లీ పెద్దలను తీసుకొచ్చి కూటమితో అధికారం కోసం ప్రజల వద్దకు వస్తున్నారని అన్నారు. ఇదే కూటమి గతంలోనూ ప్రజలకు అనేక హామిలను ఇచ్చిందని, మీ వద్దకు వచ్చిన వారికి ఆ హామిల అమలు విషయమై ప్రశ్నించి ఆ తరువాత ఇప్పుడు జగన్ననకు మించి ఏం చేస్తారో చెప్పాలని ప్రతి ఒక్కరూ ప్రశ్నించాలని, గతంలో జగనన్న సంక్షేమ పథకాల గురించి, వాలంటీర్ల వ్యవస్థ గురించి అర్థం పర్థం లేకుండా మాట్లాడిన వారే ప్రస్తుతం వాటినే అమలు చేస్తామని వస్తున్నారని, దీనిని బట్టి ప్రజలే అర్థం చేసుకుని జగనన్న సంక్షేమాన్ని ఆదరించి 175కు 175 స్థానాల్లో విజయం సాధించే విధంగా ఆశీర్వదించాలని కోరారు.

### కోట్లను కలిసిన కర్నూలు

## టిడిపి ఎంపీ అభ్యర్థి నాగరాజు



**డోన్, ఏప్రిల్ 10, ఆంధ్ర పత్రిక:** కర్నూలు తెలుగుదేశం పార్టీ పార్లమెంటు అభ్యర్థి పంచలింగాల నాగరాజు బుధవారం డోన్ టిడిపి అభ్యర్థి కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. కర్నూల్ పార్లమెంటు ఆశించి డోన్ నుంచి పోటీ చేస్తున్న కోట్ల జయసుధ ప్రకాష్ రెడ్డిని పంచలింగాల నాగరాజు కలిసి సంపూర్ణ మద్దతు ఇవ్వాలని కోరినట్లు తెలిసింది. కర్నూల్ పార్లమెంటు పరిధిలో మంచి పట్టు కలిగిన కోట్ల కుటుంబాన్ని కలిసి పంచలింగాల నాగరాజు మద్దతు కోరడం ప్రాధాన్యత సంతరించుకుంది. నాగరాజుతో పాటు కురువ సంఘం నాయకులు కోట్లను కలిసిన వారిలో ఉన్నారు.

### పీవో, ఏపీవోలకు

# నాణ్యమైన శిక్షణ ఇవ్వాలి

**- పోలింగ్ నిర్వహణకు కచ్చితమైన ప్రణాళికతో సిద్ధం చేయాలి**

**- ఆర్వో, ఏఆర్వో, ఏఎల్‌టీలతో జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు**



**విజయవాడ, ఏప్రిల్ 10 (ఆంధ్ర పత్రిక):** పోలింగ్ ప్రక్రియను విజయవంతంగా నిర్వహించడంలో ప్రిసైడింగ్ అధికారి, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారి పాత్ర చాలా కీలకమని.. ఈ నేపథ్యంలో వారికి అత్యంత నాణ్యమైన శిక్షణ ఇవ్వాలని కలెక్టర్ ఎస్.డిల్లీరావు ఆర్వో, ఏఆర్వో, అసెంబ్లీ లెవెల్ మాస్టర్ ట్రైనర్ల (ఏఎల్‌టీ)ను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ఆర్వో, ఏఆర్వో, ఏఎల్‌టీకు నిర్వహించిన వర్క్‌షాప్‌లో కలెక్టర్ ఎస్.డిల్లీరావు.. జాయింట్ కలెక్టర్ డా. పి.సంపత్ కుమార్, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తదితరులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ పోలింగ్ సిబ్బందికి షెడ్యూల్ ప్రకారం నిర్వహించే శిక్షణ కార్యక్రమాల్లో భాగంగా ఈ నెల 13, 14న పీవోలు, ఏపీవోలకు శిక్షణ నిర్వహించనున్న నేపథ్యంలో ఏఎల్‌టీలు.. పీవోలు, ఏపీవోల్లో ఆత్మస్థైర్యం నింపేలా శిక్షణ ఇవ్వాలని సూచించారు. డిస్పాచ్ సెంటర్, పోలింగ్ మెటీరియల్, పోలింగ్ పార్టీలు, రూట్లు, సెక్టార్లు, పీవో డెయిరీ, పీవో రిపోర్టులు, ఫొటోఎలక్టోరల్ రోల్, పీబీ మార్కింగ్, పోలింగ్ స్టేషన్ లేఅవుట్, పోలింగ్ ప్రక్రియ, క్లోజ్ బటన్ ప్రాధాన్యం, రిసెప్షన్ సెంటర్.. ఇలా ప్రతి అంశంపైనా ఓ క్రమపద్ధతిలో ప్రాక్టికల్ అప్రోచ్‌తో శిక్షణ ఇవ్వాల్సి ఉందని స్పష్టం చేశారు. పోలింగ్ నిర్వహణ ప్రక్రియలో ఎలాంటి సమస్యలు ఎదురయ్యేందుకు అవకాశముంది? వాటిని ఎలా పరిష్కరించాలనే దానిపై స్పష్టమైన అవగాహన కల్పించాలన్నారు. పీవోలు నిర్వహించాల్సిన రిజిస్టర్లు, ఫారాలు తదితరాలపై వివరించాలన్నారు. క్రిటికల్ పోలింగ్ స్టేషన్ల విషయంలో ప్రత్యేకంగా తీసుకోవాల్సిన చర్యలపై స్పష్టతనివ్వాలన్నారు. మొత్తంమీద కచ్చితమైన ప్రణాళికతో పోలింగ్ నిర్వహణకు సిద్ధమయ్యేలా పీవోలు, ఏపీవోలకు శిక్షణ ఇవ్వాలని కలెక్టర్ డిల్లీరావు సూచించారు. సమావేశంలో డీఆర్వో వి.శ్రీనివాసరావు, ఆర్డీవోలు బీహెచ్ భవానీ శంకర్, కె.మాధవి, ఎ.రవీంద్రరావు, జగ్గయ్యపేట ఆర్వో జి.వెంకటేశ్వర్లు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు.

### రష్మిక మందన్నతో "సువర్ణ అవకాశం" పోటీ గ్రాండ్ ఫైనల్‌ను నిర్వహించిన

## టాటా టీ చక్ర గోల్డ్



**విజయవాడ, ఏప్రిల్ 10 (ఆంధ్ర పత్రిక):** ఏలూరు, దక్షిణ భారతదేశంలో రెండవ అతిపెద్ద టీ బ్రాండ్, టాటా టీ చక్ర గోల్డ్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటకలో గత 90 రోజులుగా ఎంతో ఆసక్తిగా నిర్వహిస్తున్న సువర్ణ అవకాశం పోటీని ఈ రోజు బ్రాండ్ అంబాసిడర్ రష్మిక మందన్న సమక్షంలో ముగించింది."సువర్ణ అవకాశం" కార్యక్రమం, ఇంగ్లీషులో "గోల్డెన్ ఆపర్చునిటీ"గా అనువదించే ఈ పోటీ, కేవలం టీ వేడుక మాత్రమే కాదుబీ ఇది అద్వితీయమైన క్షణాలు, ఆహ్లాదకరమైన రుచులు మరియు ఊహించని రివార్డ్‌ల యొక్క సంపూర్ణ సమ్మేళనంగా ఆనందాన్ని అందిస్తుందని టాటా కన్స్యూమర్ ప్రోడక్ట్స్ ప్యాకేజ్డ్ బెవరేజెస్, ఇండియా సౌత్ ఏషియా, టాటా కన్స్యూమర్ ప్రోడక్ట్స్ అధ్యక్షులు పునీత్ దాస్ తెలిపారు. వినియోగదారులు టాటా టీ చక్ర గోల్డ్ యొక్క ఏదైనా ఆఫర్ ప్యాక్‌ని కొనుగోలు చేయడం ద్వారా మరియు మిస్డ్ కాల్ ఇవ్వడం ద్వారా ప్యాక్‌లో ఉన్న ప్రత్యేకమైన కోడ్‌ను చెప్పటం లేదా ప్యాక్‌లోని క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా పోటీలో పాల్గొనవచ్చు, ఇది సౌకర్యవంతమైన అనుభవాన్ని అందిస్తుందన్నారు.సువర్ణ అవకాశం పోటీ యొక్క ముగింపులో భాగంగా 25 మంది ఉత్సాహభరితమైన విజేతలను ఒకచోట చేర్చిందని, వారు అతిథులతో కలిసి, చక్కటి నటన, అందం గురించి తరచుగా గుర్తుచేసుకునే నటిని కలుసుకున్నారన్నారు. టాటా టీ చక్ర గోల్డ్ నిర్వహించిన ఈ కార్యక్రమం, విజేతలకు రష్మిక మందన్నను వ్యక్తిగతంగా కలుసుకునే చిరస్మరణీయమైన అవకాశాన్ని అందించిందని, రష్మికతో నిర్వహించిన ఆకర్షణీయమైన మీట్ గ్రీట్ సెషన్‌తో పాటు, టాటా టీ చక్ర గోల్డ్ 500 మంది అదృష్టవంతులైన విజేతలకు అద్భుతమైన బంగారు నాణెములను కూడా అందించిందని చెప్పారు.

## టిడిపిలో చేరిన కొత్తకోట వైసిపి నాయకులు



**డోన్, ఏప్రిల్ 10, ఆంధ్ర పత్రిక:** డోన్ మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ సమక్షంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కేశన్న గౌడ్ ,మాజీ టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు కొత్తకొత్త శ్రీను ఆధ్వర్యంలో కొత్తకోట గ్రామానికి చెందిన వైసిపి నాయకులు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. వైసిపి కి చెందిన పుల్లారెడ్డి వార్డ్ మెంబర్,లక్ష్మి రెడ్డి వార్డ్ నెంబర్, జయరామిరెడ్డి, మధుసూదన్ రెడ్డి,లక్ష్మీకాంత్ రెడ్డి,విజయ్ భాస్కర్, తిరుపతయ్య మాజీ ఫీల్డ్ అసిస్టెంట్, నరేంద్ర,సంజీవ రాయుడు, వెంకటేశ్వర్లు, వెంకటరాముడు, రమేష్ బాబు,సురేష్,శ్రీనివాసులు,తిరుమలేష్,.సురేష్, అశోక్, వైసీపీ బీఎస్పీ పార్టీ నుండి టిడిపిలోకి 20 కుటుంబాలు టిడిపిలోకి చేరడం జరిగింది.

### సిపిఐ కార్యకర్తలు

## తెదేపా చేరికల ప్రచారం మానుకోవాలి



**ఎమ్మిగనూరు, ఏప్రిల్ 10 (ఆంధ్ర పత్రిక):** మండల పరిధిలోని కె. తిమ్మాపురం గ్రామం సిపిఐ కార్యకర్తలు100 మంది పార్టీ ని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారని తీవ్రంగా ఖండిస్తూ బూటకపు అసత్య ప్రచారాన్ని తెదేపా నాయకులు మానుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పంపన్న గౌడ్. జి. రంగన్న మండల కార్యదర్శి చిన్నన్న మండిపడ్డారు. బుధవారం స్థానిక సిపిఐ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సిపిఐ కంచుకోట ప్రజల సమస్యలపై నిత్యం ఎదుర్కొంటూ ప్రజల్లో చైతన్యవంతులుగా తీర్చిదిద్ది ఉద్యమాలకు బాసటగా నిలిచిన కె. తిమ్మాపురం గ్రామాన్ని విచ్ఛిన్నం చేయడానికి తెదేపా నాయకులు పన్నగం వ్యూహం రచించిస్తుందని ఎద్దేవా చేశారు. ఒకప్పుడు కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మాజీ మంత్రి వర్యులు బి వి మోహన్ రెడ్డి కి రాజకీయంగా బాసటగా నిలిచిందని మాజీ ఎమ్మెల్యే గుర్తు పెట్టుకోవాలన్నారు. గ్రామంలో ప్రస్తుతం టిడిపిలో కొనసాగిన వారికే టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించామని గొప్పలు చెప్పు కోవడం తప్పా సిపిఐ నాయకులు ఎవరు వెళ్ళలేదన్నారు. తెదేపా లోకి వెళ్ళిన వాళ్ళ కు కనీసం సిపిఐ సభ్యత్వం లేనివాళ్లు సిపిఐ నాయకులు ఎలా అవుతారని చేరికలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ తిమ్మాపురం గ్రామ కార్యదర్శి బిపి వెంకటేష్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి రాజీవ్,సిపిఐ మండల నాయకులు తిమ్మ గురుడు, సిపిఐ నాయకులు కేసి జబ్బర్,దాదావలి, సమీవుల్లా,కాజా.

## అల్లాకు కృపకు పాత్రులు కావాలి



**ఎమ్మిగనూరు, ఏప్రిల్ 10 (ఆంధ్ర పత్రిక):** ప్రతి ముస్లిం సోదరులు యాదావిదిగా అల్లా ప్రార్థనలతో దువా చేసి నీ స్థోమత కలిగినంత నిరుపేదలకు ధనం. ధాన్యం. వస్తువు రూపాన ధాన్యం ఇచ్చి అల్లా కృపకు పాత్రులు కావాలని జఫ్రూల పేర్కొన్నారు. ఈ సందర్భంగా జఫ్రూల మాట్లాడుతూ అనంత కరుణామయుడు ఆపార కృపా శీలుడు అల్లా పేరుతో పవిత్ర రంజాన్ మాసం నందు అల్లా ఆదేశాను సారం యదా విధిగా ఇవ్వవలసిన ఫిత్రా మరియు జకాత్ ఇవ్వటం ఇస్లాం ధర్మం అని బావించాలన్నారు. మహమ్మద్ ప్రవక్త ఆదేశానుసారం పవిత్ర రంజాన్ మాసం నందు ఆర్థిక వనరులు కలిగి నటువంటి ప్రతి ముస్లిం యదా విధిగా అల్లా ప్రార్థనలతో దువా చేయాలన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ప్రతి ముస్లిం సహోదర, సహోదరీ మణులు తప్పక జకాతు ను అల్లా పేరుతో ఇచ్చి పవిత్ర రంజాన్ మాసం అనంత కరుణామయుడు అపార కృపా శీలుడు "అల్లా " ఆశీస్సులను పొంది, ప్రతి ఒక్కరు సుఖ, సంతోషాలతో ఆయురారోగ్యాలతో అల్లా కు దువా చేసి పవిత్ర రంజాన్ మాసం సంపూర్ణ పవిత్ర దాన మాసంగా ఆచరించి ఆ దేవదేవుడైన అల్లా ప్రేమను కీర్తిని యాశీస్సులు పొందగలరన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో నమాజుతో పాటుదువాలతో పాటు శక్తికొలది దాన, ధర్మములు ఆచరించండి, ప్రేమను పొందండి శాంతిని నెలకొలపండి. ఈ పవిత్ర రంజాన్ మాసం విశ్వ విశ్వమానవాళికి శుభములు ప్రసాదించాలని అల్లాను వేడుకోవాలని తెలియజేశారు.

### హెక్టర్ బ్లాక్ స్టోమ్ ను ప్రవేశపెట్టిన

# ఎంజి మోటార్ ఇండియా



**విజయవాడ, ఏప్రిల్ 10 (ఆంధ్ర పత్రిక):** ఎంజి (మోరిస్ గ్యారేజెస్), 100 ఏళ్ల చరిత్ర కలిగిన బ్రిటిష్ ఆటో మొబైల్ బ్రాండ్, ఈరోజు భారతదేశంలో ఎంజిహెక్టర్ యొక్క బ్లాకార్క్ ఎడిషన్ను ప్రారంభించింది. ఎంజి హెక్టర్ బ్లాక్ స్టోమ్ స్టార్రి బ్లాక్ బాహ్య రంగు బ్లాక్ థీమ్ ఇంటీరియర్లను కలిగి ఉంది, ఇది భారతదేశ ప్రారంభ ఇంటర్నెట్ ఎస్యూవి యొక్క కమాండింగ్ లక్షణాలను ప్రతిబింబిస్తుంది. టెక్ కనెక్ట్ చేయబడిన ఫీచర్ల శ్రేణితో ప్యాక్ చేయబడీ, హెక్టర్ బ్లాక్క్ దాని విలక్షణమైన సౌందర్యంతో, ఎస్యూవి ఔత్సాహికులకు అసమానమైన శక్తి మరియు లగ్జరీని అందిస్తుంది. దాని విభాగం మరియు విలక్షణమైన డిజైన్ అంశాలలో ప్రముఖ ఆఫర్లతో, హెక్టర్ బ్లాక్స్ ఎడిషన్ 5, 6 మరియు 7-సీటర్ కాన్ఫిగరేషన్లలో అందించబడుతుంది.ఎంజి హెక్టర్ బ్లాక్ స్టోమ్ ప్రారంభ ధర రూ. 21.24 లక్షలు (ఎక్స్-షోరూమ్). డార్క్, క్రోమ్ బ్రాండ్ లోగోలు, డార్క్, క్రోమ్ ఆర్గైల్ ప్రేరేపిత డైమండ్ మెష్ ఫ్రంట్ గ్రిల్, స్కిడ్ ప్లేట్లపై డార్క్ క్రోమ్ ఇన్సర్ట్లు, డార్క్, క్రోమ్ టెయిలెట్ వంటి డార్క్ క్రోమ్ ఎలిమెంట్స్ ద్వారా హెక్టర్ బ్లాక్ స్టోమ్ దాని బోల్డ్ మరియు డైనమిక్ బ్లాక్ సౌందర్యంతో, బాడీ సైడ్ క్లాడింగ్లో డార్క్ క్రోమ్ ఫినిష్ అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. రెడ్ కాలిపర్లతో కూడిన ఆర్18 స్పోర్టీ ఆల్ బ్లాక్ అల్లాయ్లు, పియానో బ్లాక్ రూఫ్ రైల్స్ పియానో బ్లాక్ బెజెల్ తో కూడిన ఎల్ఇడి హెడ్ ల్యాంప్ మరియు సాక్ట్ కనెక్టింగ్ టెయిల్ లైట్లు వంటి బ్లాక్ హైలైట్లతో ప్రీమియం రూపాన్ని మరింత పెంచడమే కాకుండా రోడ్డుపై భద్రంగా దూసుకెళుతుంది. అదనంగా, వినియోగదారులు ఎటువంటి అదనపు ఖర్చు లేకుండా డీలర్షిప్లో బ్లాక్ స్టోమ్ చిహ్నాన్ని అమర్చవచ్చు. దాని ఆకర్షణీయమైన బాహ్యభాగంతో పాటు,ఎంజి హెక్టర్ బ్లాక్ స్టోమ్ ఆధునికత మరియు లగ్జరీని ప్రతిబింబించే గన్ మెటల్ స్వరాలుతో సంపూర్ణమైన బ్లాక్ థీమ్ ఇంటీరియర్ను కలిగి ఉంది. ఎస్యూవి భారతదేశపు అతిపెద్ద 35.56సి.ఎం (14 అంగుళాల) హెచ్ డి పోర్ట్రెయిట్ ఇన్ఫోటైన్మెంట్ సిస్టమ్ మరియు డ్యూయల్ సేన్ పనోరమిక్ సన్రూఫ్తో పాటు కన్సోల్ డ్యాష్ బోర్డులో గన్ మెటల్ గ్రే ఫినిష్ను కలిగి ఉంది. ఫ్రంట్ హెడ్స్ లో బ్లాక్ స్టోమ్ డిబోబింగ్ తో కూడిన ఆల్-బ్లాక్ లెదర్ అహోల్స్టరీ గన్ మెటల్ ఫినిష్ తో ఉన్న లెదర్ కవర్ చేయబడిన స్టీరింగ్ విల్ దాని ప్రీమియం ఆకర్షణను మరింత మెరుగుపరుస్తుంది. ఆవిష్కరణ గురించి వ్యాఖ్యానిస్తూ, మిస్టర్ సతిందర్ సింగ్ బజ్వా చీఫ్ బిజినెస్ ఆఫీసర్, ఎంజి మోటార్ ఇండియా ఇలా అన్నారు. "2019 లో ప్రారంభించినప్పటి నుండి గంజి హెక్టర్ భారతీయ ఎస్యూవి ఔత్సాహికులలో గొప్ప ప్రజాదరణ పొందింది. ఈ రోజు మనం హెక్టర్ యొక్క బ్లాక్ స్టోమ్ ఎడిషను ఆవిష్కరిస్తున్నప్పుడు ఇది మనకు మరో ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. ఎంజిలో, మేము గొప్ప వారసత్వం, కస్టమర్ సంతృప్తి పట్ల తిరుగులేని నిబద్ధతతో మార్గనిర్దేశం చేస్తున్నాము. హెక్టర్ బ్లాక్ స్టోమ్ శక్తి, లగ్జరీ అధునాతన సాంకేతికతను సజావుగా కలపడం ద్వారా విలక్షణమైన ఆకర్షణీయమైన లుక్స్: పార్టి బ్లాక్ థీమ్ ఎక్స్టీరియర్ మరియు గన్ మెటల్ యాక్సెంట్లతో సంపూర్ణ బ్లాక్ థీమ్ లో చక్కగా రూపొందించిన విలాసవంతమైన ఇంటీరియర్స్, ఎంజి లైనన్కి మరో అదనపు స్టైలిష్ వెహికల్గా హెక్టర్ బ్లాక్ స్టోమ్ చేసిందన్నారు.

# కాంగ్రెస్ లోకి ఆమంచి

**అభిమానుల ఆత్మీయ సమావేశంలో స్పష్టం**

**త్వరలో చీరాల బహిరంగ సభలో షర్మిల సమక్షంలో పార్టీలో చేరిక**

**చీరాల ప్రజల కోసమే టికెట్ వదులుకున్నా**

**అవినీతి అరాచకం ఇక సాగనివ్వను**



**చీరాల, వేటపాలెం ఏప్రిల్ 10 (ఆంధ్రపత్రిక) :** చీరాలలో గత కొన్నాళ్లుగా సాగుతున్న అరాచక శక్తులకు ఇక అడ్డుగడ్డ తప్పదని చీరాల మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ అన్నారు. అధికారాన్ని దుర్వినియోగం చేసి పోలీసులను అడ్డు పెట్టుకొని సాగిస్తున్న దౌర్జన్యాలను ఇక అడ్డుకట్ట వేయక తప్పదని ఆయన స్పష్టం చేశారు. బుధవారం వేటపాలెం మండలం పందిళ్లపల్లి గ్రామంలో ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన అభిమానుల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. త్వరలో తాను కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని ప్రకటించారు. రానున్న రోజుల్లో చీరాలలో భారీ బహిరంగ సభ లో షర్మిల సమక్షంలో పార్టీలో చేరుతున్నట్లు చెప్పారు. చీరాలలో జరుగుతున్న పరిణామాలను దృష్టిలో పెట్టుకొని తన ఎమ్మెల్యే టికెట్లు సైతం వద్దనుకొని వైకాపా పార్టీకి రాజీనామా చేసి వెనక్కు రావటం జరిగింది అన్నారు. చీరాల నియోజకవర్గంలో మట్టి ఇసుక డ్రగ్స్ బియ్యం మాఫియా కొనసాగుతుందని అన్నారు. ఇక్కడున్న నాయకులు ఫ్యాక్షన్ రాజకీయాలను ప్రోత్సహిస్తున్నట్లు ఆరోపించారు. ప్రశాంతంగా జీవనం సాగించే శ్రామిక వర్గాలు అధిక శాతం ఉన్న ఈ ప్రాంతంలో ఇలాంటి అరాచక శక్తుల ఆగడాలను ఇక సహించేది లేదని హెచ్చరించారు. 22 సంవత్సరాలుగా రాజకీయాల్లో ఉన్నానని ఎప్పుడు ప్రజల సొమ్ము కోసం ఆశించలేదన్నారు. తన రక్తం చెమట చిందించి కష్టపడి సంపాదించినది మాత్రమే తన వద్ద ఉందన్నారు. ఇన్నాళ్లు కష్టంలో ఉన్న ఎవరు వచ్చినా వారినీ కాదనకుండా తన స్థాయిలో సహాయం చేశానని పేర్కొన్నారు.

ఎంతో సుదీర్ఘకాలం ఆలోచించి ఈ నిర్ణయం తీసుకున్నానని అన్నారు. గత నెల రోజులుగా నియోజవర్గంలోని ప్రతి గ్రామంలోనూ ప్రజలతో ఈ విషయంపై చర్చలు జరిపాలని చెప్పారు. తాను ఎప్పుడు ప్రజల్లో ఉండే నాయకులని పదవుల కోసం పాకులాడలేదన్నారు. దివంగత నేతలు వైయస్ రాజశేఖర్ రెడ్డి కొణిజేటి రోశయ్య లు తన మార్గదర్శులు అన్నారు. తాను తెలుగుదేశం పార్టీ ,వైసిపి కి సమాన దూరంగా ఉండేందుకే ఈ నిర్ణయం తీసుకున్నాను అన్నారు. తనకు అభిప్రాయ భేదాలు తప్ప రెండు పార్టీలతో వ్యక్తిగత బేధాలు ఏమీ లేవన్నారు.రెండు పార్టీల అధినేతలు తనను ఆదరించిన వారే అన్నారు.కానీ స్థానికంగా తన ప్రజల కోసమే ఈ నిర్ణయం తసుకున్నట్లు వెల్లడించారు. వచ్చే ఎన్నికల్లో గెలిపిస్తే అందరికీ అందుబాటులో ఉండి సేవ చేసుకుంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు ఆమంచి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తెదేపా గెలుపు కోసం వార్డు కమిటీలు పని చేయాలి

**ఉమ్మడి అభ్యర్థి కొండయ్య**



**చీరాల, ఏప్రిల్ 10 (ఆంధ్రపత్రిక) :** రాబోయే ఎన్నికల్లో తెదేపా గెలుపు కోసం వార్డు కమిటీలు పని చేయాలని చీరాల నియోజకవర్గ తెదేపా ఉమ్మడి అభ్యర్థి ఎం.ఎం.కొండయ్య పిలుపునిచ్చారు.బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో పట్టణ 33 వార్డ్ కమిటీ సభ్యులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలను కలసి పార్టీ ప్రకటించిన 6 గారెంటీలను వివరించాలని కోరారు.రాబోయే తెదేపా ప్రభుత్వంలో వాలంటీర్ లకు పది వేల వేతనం ప్రకటించిన విషయం ప్రచారంలోకి తేవాలన్నారు.అలాగే వికలాంగుల పెన్షన్ 6 వేలు ప్రకటన ఆయా వర్గాల్లో వెళ్లేలా పని చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో చీరాల నియోజకవర్గ పరిశీలకులు నాతాని ఉమామహేశ్వరరావు, యువ నాయకులు గౌరీ అమర్నాథ్ , మైనార్టీ నాయకులు యాసిన్ , పట్టణ అధ్యక్షులు గజవల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## తెదేపాలో చేరిన పాపాయి పాలెం గ్రామస్తులు

## కండువా కప్పి ఆహ్వానించిన మహేంద్ర



**చీరాల ఏప్రిల్ 10 (ఆంధ్రపత్రిక) :** మాజీ మంత్రివర్యులు డాక్టర్ పాలేటి రామారావు యువ నాయకులు మద్దులూరి మహేంద్ర నాథ్ సమక్షంలో పాపాయి పాలెం గ్రామ నాయకులు తెలుగు దేశం పార్టీలో చేరారు.బుధవారం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో పాపాయిపాలెం మాజీ సర్పంచ్ పులి వెంకటేశ్వర్లు, గవిని పోతురాజు చిమ్మట వెంకటేశ్వర్లు పులి శ్రీనివాసరావు పులి తిరుపతిరావు గొర్ల చక్రపాణి గవిని ప్రసాద్ గొర్ల కృష్ణమూర్తి, రాజు తదితరులు పార్టీ లో చేరారు. యువ నాయకులు మహేంద్ర నాథ్ వారికి తెలుగుదేశం పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించండి. తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని వారిని కోరారు.

## భారతీయ విద్యాభవన్‌కు బొమ్మిడాల శ్రీకృష్ణమూర్తి ఫౌండేషన్ చేయూత అభినందనీయం

**రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బొప్పూడి కృష్ణమోహన్**




**గుంటూరు : ఏప్రిల్ 10( ఆంధ్రపత్రిక ):** స్వాతంత్రానికి పూర్వం భారతీయ సాంస్కృతిక, విద్యా మూలాల పునర్జీవం కోసం డాక్టర్ కే ఎం మున్షి దేశవ్యాప్తంగా ఏర్పాటుచేసిన భారతీయ విద్యా భవన్ లలో ఒకటైన గుంటూరు భారతీయ విద్యా భవన్ సమావేశ మందిరం జీర్ణోదరణ చేసి వాతనుకూలత కల్పించిన బొమ్మిడాల శ్రీకృష్ణమూర్తి ఫౌండేషన్ చైర్మన్ బొమ్మిడాల శ్రీకృష్ణమూర్తి దాతృత్వం, వదాన్యత స్లాఘనీయమని ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానం న్యాయమూర్తి బొప్పూడి కృష్ణమోహన్ పేర్కొన్నారు. స్థానిక కలెక్టర్ బంగ్లా రోడ్డు లోని భారతీయ విద్యా భవన్ లో పునర్నిర్మాణం గావించుకున్న బొమ్మిడాల శ్రీ కృష్ణమూర్తి ఆడిటోరియంను అతిథులతో కలిసి జస్టిస్ కృష్ణమోహన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో జస్టిస్ కృష్ణమోహన్ మాట్లాడుతూ నేటి విద్యా వ్యవస్థ వస్తువులు ఉత్పత్తి చేసే ఉత్పత్తి కారకాలుగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. రేపటి భవిష్యత్తును నిర్మించుకునే విద్యార్థులకు విలువలతో కూడిన సామాజిక పునాదులు పాఠశాలల నుండే వేయాలని చెప్పారు. పాఠ్యాంశాల ప్రణాళికల్లో భారతీయత గొప్పదనాన్ని ధర్మం యొక్క చాత్రతను వ్యాప్తి చేసేలా ఉండాలని వివరించారు. భారతీయ విద్యా భవన్ కార్యదర్శి పెనుమత్స రామచంద్ర రాజు మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా నాణ్యమైన విలువలతో కూడిన విద్యాబోధన అందిస్తూ భావి పౌరులను తీర్చిదిద్దుతున్నట్లు తెలియజేశారు. బొమ్మిడాల శ్రీకృష్ణమూర్తి ఫౌండేషన్ చైర్మన్ శ్రీ కృష్ణమూర్తి మాట్లాడుతూ దేశభక్తి ప్రేరేపిత భారతీయ విద్యా భవన్ ఆడిటోరియం జీర్నోర్ధరణ చేయటం తమ అదృష్టంగా భావిస్తున్నట్లు తెలియజేశారు. సాహితీ సమాఖ్య కార్యదర్శి ఎస్ వి ఎస్ లక్ష్మీనారాయణ సభా నిర్వహణ గావించగా కార్యక్రమంలో భారతీయ విద్యా భవన్ నేషనల్ జాయింట్ ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ జగదీష్ లఖాని, కోశాధికారి మాజేటి ప్రసాద్, యువ అవధాని ఉప్పలదడియం భరత్ శర్మ, రొటేరియన్ వడ్లమాని రవి, పాఠశాల ప్రిన్సిపాల్ నూకల హేమాంబ, నగర ప్రముఖులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనిదపు శ్రీనివాసరావు మేనల్లుడు మృతి

**సంతాపం తెలిపిన ధూళిపాళ్ల**

**పొన్నూరు ఏప్రిల్ 10 (ఆంధ్రపత్రిక) :** పొన్నూరు 8 వ వార్డుకు చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త ఘనిదపు నాగ శ్రీనివాసరావు సోదరి కుమారుడు డోలిక గోపాలకృష్ణ పవన్ సాయి అనా రోగ్యంతో మృతి చెందటం జరిగింది. విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ నాయకులు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ మృత దేహాన్ని సందర్శించి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. మృతికి గల కారణాలు కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు.



పొన్నూరు పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు నివాళులు అర్పించడం జరిగింది.కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని అన్నారు.

## బాపట్ల పనితీరును సమీక్షించిన కమిషనర్ స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో



**బాపట్ల ఏప్రిల్ 10 (ఆంధ్రపత్రిక):** మేలో జరగబోవు అసెంబ్లీ మరియు పార్లమెంట్ సాధారణ ఎన్నికల సందర్భముగా కమిషనర్, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో, ఆంధ్రప్రదేశ్, .రవిప్రకాశ్,. వారి ఆదేశాల ప్రకారం డాక్టర్ కె.శ్రీనివాసులు, డిప్యూటీ కమిషనర్, (హెడ్ క్వార్టర్స్) జిల్లా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో వారి కార్యాలయము, బాపట్ల నందు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో స్టేషన్, బాపట్ల యొక్క పనితీరును సమీక్షించడమైనది. ఈ సందర్భముగా డిప్యూటీ కమిషనర్ స్టేషన్ పరిధి లోని స్టూవర్ట్ పురం, వెదుల్లపల్లి, చినబేతపూడి గ్రామాలలో సారాయి కాయకుండా తీసుకున్న ముందస్తు చర్యలగురించి మరియు సదరు ప్రదేశాలలో చేసిన దాడుల గురించి సమీక్షించి తగు సూచనలు ఇవ్వడమైనది. నాన్ డ్యూటి పైడ్ లిక్కర్, అనధికార మద్యం విక్రయాలు మరియు అక్రమ మద్యం నిల్వల గోడౌన్ ల సమాచారము సేకరించి దాడులు జరుపవలసినదిగాను మరియు సారాయి, నాన్ డ్యూటి పైడ్ లిక్కర్, అనధికార మద్యం పాత ముద్దాయిలను బైండ్ ఓవర్ చేయుటకు మరియు వారిపై పి.డి. చట్టం ప్రయోగించుటకు తగు చర్యలు తీసుకొనవల్సినదిగా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో స్టేషన్, బాపట్ల ఇన్స్పెక్టర్ శ్రీ వేంకటేశ్వర గారిని ఆదేశించడమైనది. రాబోవు ఎన్నికల సందర్భముగా సారాయి, మద్యం యొక్క ప్రభావం ఎన్నికల మీద చూపకుండా ఫ్రీ అండ్ ఫెయిర్ ఎన్నికలు జరుపుటకు వారి యొక్క విధులను సమర్ధవంతంగా నిర్వవహించవలసినదిగా అదేశించడమైనది. ఈ సమీక్షా సమావేశము నందు బాపట్ల జిల్లా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అధికారి, శ్రీ సి.హెచ్.వి.మహేష్ కుమార్ , ఎన్ఫోర్స్మెంట్ సూపెరింటెండెంట్ గోవిందనాయక్ ఆసిస్టంట్ ఎన్ఫోర్స్మెంట్ సూపెరింటెండెంట్ (హెడ్ క్వార్టర్స్) ప్రభాకర రావు పాల్గొన్నారు.

## షర్మిలను కలిసిన ఆమంచి

**చీరాలలో జరిగే బహిరంగ సభకు ఆహ్వానం**

**చీరాల,వేటపాలెం ఏప్రిల్ 10 (ఆంధ్రపత్రిక) :** ఆంధ్రప్రదేశ్ పిసిసి అధ్యక్షురాలు షర్మిలను మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ కలిశారు. బుధవారం బెంగళూరు లోని అమే నివాసంలో కలసి పూల బొకే అందించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ లోకి తనని ఆవ్హానించినందుకు హృదయ పూర్వక ధన్యవాదములు తెలిపారు. చీరాలలో జరగ బోయే బహిరంగ సభకు ఆహ్వానించారు.



ఆమంచి కృష్ణమోహన్ తో పాటు మాజీ ఏ ఎం సీ చైర్మన్ మార్పు గ్రెగొరీ , చీరాల రూరల్ సీనియర్ నాయకులు మేడిబోయిన బలరామి రెడ్డి , వేటపాలెం మండల సీనియర్ నాయకులు బండ్ల బాబు , చీరాల సీనియర్ నాయకులు కోటి దాసు , మాజీ కౌన్సిలర్ శీలం శ్యామ్ , మాజీ మార్కెట్ యాడ్ డైరెక్టర్ బజ్జి బాబు గ, షైక్ రెహ్మాన్ , ఎంద్రపాటి సునీల్ తదితరులు వై యస్ షర్మిల ని మర్యాద పూర్వకం గా కలిసి ధన్యవాదాలు తెలిపారు.

## ధూళిపాళ్ల గెలుపుకు పనిచేస్తాం





**పొన్నూరు ఏప్రిల్ 10 (ఆంధ్రపత్రిక) :** తెలుగుదేశం పార్టీ, తమ నాయకులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ గెలుపు కోసం పనిచేస్తామని తెలుగు యువత నాయకులు రావూరి రాఘవేంద్ర అన్నారు. బుధవారం పొన్నూరు పట్టణంలోని 17వ వార్డుకు ఎన్నికల ప్రచారం నిమిత్తం విచ్చేసిన ధూళిపాళ్ల నరేంద్రని ఆయన మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకే అందజేశారు.

ఈ సందర్భంగా తన వంతు కృషిచేసి 17 వార్డులో తెలుగుదేశం పార్టీకి మెజార్టీ వచ్చేలా పనిచేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మిక కుటుంబానికి చేయూత





**గుంటూరు,ఏప్రిల్ 10 (ఆంధ్రపత్రిక) :** పారిశుద్ధ్య కార్మికునిగా పనిచేస్తున్న మేకల లక్ష్మయ్య ఆకస్మిక మరణం పట్ల ప్రగాఢ సంతాపం తెలుపుతూ ఈనెల 10వ తేదీన గుంటూరులోని బొంగరాలబీడు వద్ద గల వారి కుటుంబాన్ని జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి సందర్శించి మేకల లక్ష్మయ్య భార్య శ్రీమతి మేకల సుబ్బమ్మకు పదివేల రూపాయలను అందించారు. వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి స్వగ్రామమైన ప్రకాశం జిల్లా టంగుటూరి మండలం కారుమంచి గ్రామంలో మేకల లక్ష్మయ్య నేతృత్వంలో ఆరుగురు పారిశుద్ధ్య కార్మికులు గత మూడు సంవత్సరాలుగా కృషి చేస్తున్నారు. కారుమంచి గ్రామపంచాయతీ ప్రతి పారిశుద్ధ్య కార్మికునికి 6000 వేతనంగా ఇస్తుండగా వాటికి అదనంగా ప్రతి పారిశుద్ధ్య కార్మికునికి ప్రతి నెల 3000 చొప్పున ఆరుగురికి ప్రతినెల 18 వేల రూపాయలు అదనంగా వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి తనకు లభిస్తున్న పెన్షన్ నుండి అందిస్తున్నారు. కారుమంచి గ్రామం ఆంధ్రప్రదేశ్ లో ఏ గ్రామంలో చేయని విధంగా ఆరుగురు పారిశుద్ధ్య కార్మికులు గత మూడు సంవత్సరాలుగా నిరంతరం పనిచేస్తూ ప్రతి ఇంటి నుండి చెత్తను సేకరించడం, ప్రధాన రహదారులను శుభ్రంగా ఉంచడంతో పాటు కారుమంచి గ్రామంలో నాటిన 3 వేల మొక్కలను సంరక్షిస్తున్నారని తెలిపారు. బొంగరాల బీడు వద్ద గల 60 యానాది కుటుంబాలకు గతంలో ఆధార్ కార్డులు గాని, రేషన్ కార్డులు గాని, ఓట్లు గాని లేకపోవడంతో గత మూడు సంవత్సరాల క్రితం గుంటూరు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుని వచ్చి వారికి అన్ని రకాల సర్టిఫికెట్లను ఇప్పించడం జరిగిందని, వారి పిల్లలు ప్రభుత్వ పాఠశాలకు వెళ్ళుతున్నారని ఒక ప్రకటనలో తెలిపారు. 60 యానాది కుటుంబాల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న దళిత ఉద్యమ నేత బహుజన మహాసభ నేత జి .భగత్ సింగ్ వారి శ్రీమతి జి. విజయ కుమారి సేవలను కొనియాడారు.

## బ్యాంకు అధికారులతో కలెక్టర్ సమీక్ష



**బాపట్ల ఏప్రిల్ 10 (ఆంధ్రపత్రిక) :**బ్యాంకుల నుంచి అనుమానాస్పద నగదు లావాదేవీలపై బ్యాంకు అధికారులు ఎప్పటి కప్పుడు నివేదికలు ఇవ్వాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. రంజిత్ బాషా తెలిపారు. బ్యాంకు అధికారుల సమావేశం బుధవారం స్థానిక కలెక్టరేట్లో జరిగింది.నామినేషన్ వేసే అభ్యర్థులు కొత్తగా బ్యాంకు ఖాతా తెరవడానికి బ్యాంకు అధికారులు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి చెప్పారు. కొత్తగా తెరిచిన బ్యాంకు ఖాతాను వినియోగించాలనే నిబంధనలు పరిగణనలోకి తీసుకోవాలన్నారు. ముఖ్యంగా బ్యాంకు ఖాతాల నుంచి రోజుకు రూ.10 లక్షలు, అంతకంటే ఎక్కువ మొత్తంలో నగదు లావాదే వీలు జరిపిన వివరాలు ఎప్పటికప్పుడు అందజేయాలన్నారు. నెలవారీగా రూ.50 లక్షలు, అంతకంటే ఎక్కువ మొత్తంలో లావా దేవీలపై నివేదించాలన్నారు. అసాధారణమైన, అనుమానాస్పద నగదు ఉపసంహారణ లేదా బ్యాంకులో నగదు డిపాజిట్ చేసే ఖాతాలపై దృష్టి పెట్టాలన్నారు. డిపాజిట్ లేదా ఉపసంహారణకు సంబంధించిన ఎలాంటి సందర్భాలు లేకుండా రూ.ఒక లక్ష కంటే ఎక్కువ నగదు లావాదేవీలు జరిపిన వాటిని పరిశీలించా లన్నారు. ఒకరి నుండి ఆర్ టి జి ఎస్ లేదా రెమిటెన్స్‌ల విధానంతో అనేక మంది వ్యక్తుల ఖాతాలకు అసాధారణమైన బదిలీపై నిఘా ఉంచాలన్నారు. జిల్లాలోని 256 బ్యాంకు బ్రాంచ్ ల లావాదేవీలపై నిఘా ఉందన్నారు. మైక్రో అబ్జర్వర్లకు త్వరలోనే ప్రత్యేక శిక్షణలు ఇస్తామన్నారు. జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, ఎల్.డి.ఎం. శివకృష్ణ, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సీతారామయ్య, జిల్లాలోని ఆయాబ్యాంకుల మేనేజర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ స్ట్రోక్ అసోసియేషన్ "ప్రెసిడెంట్ ఎలెక్ట్" గా లలిత హాస్పిటల్ చీఫ్ న్యూరాలజిస్ట్ డాక్టర్ పి విజయ ఎన్నిక





**గుంటూరు : ఏప్రిల్ 10( ఆంధ్రపత్రిక ):** గుంటూరు, లలితా సూపర్ స్పెషాలిటీస్ హాస్పిటల్, చీఫ్ న్యూరాలజిస్ట్, డిపార్ట్మెంట్ ఆఫ్ న్యూరోసైన్సెస్ డాక్టర్ పి. విజయ ప్రతిష్టాత్మకమైన ఇండియన్ స్ట్రోక్ అసోసియేషన్ 2024-25 కి "ప్రెసిడెంట్ ఎలెక్ట్" గా ఎన్నికయ్యారు. మార్చి 28 నుండి 31 వరకు కోల్కతాలో జరిగిన ఇండియన్ స్ట్రోక్ అసోసియేషన్ ఇండియన్ నేషనల్ స్ట్రోక్ కాన్ఫరెన్స్ 2024 17వ వార్షిక కాన్ఫరెన్స్ నందు ప్రస్తుతం ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యురాలిగా ఉన్న డాక్టర్. విజయ "ప్రెసిడెంట్ ఎలెక్ట్"గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇండియన్ స్ట్రోక్ అసోసియేషన్ స్థాపించబడిన 22 సంవత్సరాలలో ఈ ప్రతిష్టాత్మకమైన వైస్ ప్రెసిడెంట్ పదవిని అందుకున్న 3వ మహిళా న్యూరాలజిస్ట్ గా డా. విజయ నిలిచారు. ఇండియన్ స్ట్రోక్ అసోసియేషన్ అనేది "వాయిస్ ఆఫ్ స్ట్రోక్ ఇన్ ఇండియా". ఇందులో దేశంలోని 1200 కంటే ఎక్కువ మంది న్యూరాల జిస్టులు సభ్యులుగా ఉన్నారు. ఇండియన్ స్ట్రోక్ అసోసియేషన్ అనేది పక్షవాత రంగంలో శాస్త్రీయ నిబద్ధత కలిగిన మార్గదర్శక సంస్థ. ఇండియన్ స్ట్రోక్ అసోసియేషన్ సామాన్య ప్రజానీకానికి మరియు వైద్యులకు పక్షవాతాన్ని ముందుగా గుర్తించి నివారించడానికి అవగాహనా కల్పించడమే కాకుండా శాస్త్రీయ పరిశోధనల ద్వారా పక్షవాతం మీద పురోగతిని సాదించటానికి కృషి చేస్తున్నది. ప్రపంచ వ్యాప్తంగా స్ట్రోక్ కేర్ను మెరుగుపరచడానికి వరల్డ్ స్ట్రోక్ ఆర్గనైజేషన్ యూరోపియన్ స్ట్రోక్ ఆర్గనైజేషన్ మరియు ఆసియా పసిఫిక్ స్ట్రోక్ ఆర్గనైజేషన్ సహకారంతో పనిచేస్తోంది. ప్రతి నలుగురిలో ఒకరికి పక్షవాతం వస్తుంది.

స్ట్రోక్ లేదా బ్రెయిన్ అటాక్ అనేది భారతదేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా మర ణాలు మరియు అంగవైకల్యానికి ప్రధాన కారణం. ప్రెసిడెంట్ ఎలెక్ట్ గా ఎన్నికైన డా. విజయ ప్రతి జిల్లాలో ప్రైమరీ స్ట్రోక్ సెంటర్ ఏర్పాటుకు కృషి, ప్రొఫెషనల్ మరియు పబ్లిక్ ఎడ్యుకే షన్ కార్యక్రమాలు నిర్వహించడం, పాలసీ మేకర్స్, వైద్యుల తో మరియు ఎన్జీవో సంస్థల అనుసంధానంతో స్ట్రోక్ యాక్షన్ ప్లాన్ అభివృద్ధి చేయటానికి కృషి చేస్తానని డాక్టర్ పి. విజయ తెలియజేశారు.

# జై భారత్ నేషనల్ పార్టీ గుంటూరు ఎంపీ అభ్యర్థిగా కుర్నాల హరి వెంకట సతీష్ నియామకం



**గుంటూరు : ఏప్రిల్ 10( ఆంధ్రపత్రిక ):** సమాజంలో అవినీతిని అంతం చేస్తూ సామాజిక వెలుగులతో కూడిన అత్యున్నత స్థాయి పాలనే లక్ష్యంగా సమాజ శ్రేయస్సుకై స్థాపించి సమాజ సంక్షేమం కోసం ముందుకు సాగుతున్న జై భారత్ నేషనల్ పార్టీ గుంటూరు పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా కుర్నాల వెంకట సతీష్ ను నియమించడం జరిగింది. బుధవారం గుంటూరులోని జరిగిన మీడియా సమావేశంలో జై భారత్ నేషనల్ పార్టీ జనరల్ సెక్రటరీ పోతున్న వెంకట రామారావు ముఖ్యఅతిథిగా పాల్గొని వెంకట సతీష్ కు పార్టీ కండువాను కప్పి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ సమాజంలో గొప్ప విలువలతో కూడిన సమాజ శ్రేయస్సుకై అభివృద్ధి ఫలాలు అందరికీ సమానంగా అందించాలని లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఏకైక పార్టీ జై భారత్ నేషనల్ పార్టీ అని రాష్ట్రవ్యాప్తంగా అన్ని పార్లమెంట్ అసెంబ్లీ నియోజకవర్గాలలో విలువలతో కూడిన వ్యక్తులను అభ్యర్థులుగా నియమించటం జరుగుతుందని దానిలో భాగంగానే గుంటూరు పార్లమెంట్ అభ్యర్థిగా వెంకట సతీష్ నియమించడం జరిగిందని సతీష్ ను నియమించిన వెంటనే బిజెపి పార్టీ గుంటూరు జిల్లా అధ్యక్షులు వనమా నరేంద్ర కక్షపూరితంగా అనేక ఇబ్బందులకు గురి చేస్తూ అసభ్య పదజాలంతో దాడులు దౌర్జన్యాలకు దిగుతున్నారు అని ప్రజాస్వామ్యంలో ఇది సరైన పద్ధతి కాదని ఇటువంటి కక్షపూరిత దాడులకు దిగుతున్న నాయకులపై చర్యలు తీసుకునేందుకు జై భారత్ నేషనల్ పార్టీ లీగల్ సెల్ త్వరలో ఎన్నికల కమిషన్ కు డీజీపీకి ఫిర్యాదు చేయనున్నట్లు తెలియజే శారు. రాజకీయ పార్టీలు పొత్తుల పెట్టుకుంటూ రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నారని ఇప్పటివరకు ఆంధ్రప్రదేశ్ కు రాజధాని లేని రాష్ట్రంగా పరిపాలించిన వైసీపీ పార్టీని బిజెపి ప్రశ్నించకపోవడం బాధాకరమని ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి విషయంలో ప్రజలను తప్పు దోవ పట్టిస్తూ మూడు రాజధానుల పేరుతో కాలయాపన సాగిస్తున్నారని ఇటువంటి ద్వంద వైఖరి ప్రవర్తిస్తున్న పార్టీలకు తగిన బుద్ధి చెప్పి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగే జై భారత్ నేషనల్ పార్టీ నికి ప్రజలందరూ తమ మద్దతు తెలియజేయాలని కోరారు. ఈ ఐదు సంవత్సరాల పాలనలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి అంతంత మాత్రంగానే జరిగిందని ఓట్లు వేసే ప్రజలందరూ ఈ విషయాన్ని గ్రహించి ముందుకు సాగాలని వారు కోరారు. ముఖ్యంగా జై భారత్ నేషనల్ పార్టీ అధికారంలో కి వచ్చిన వెంటనే ప్రతి గ్రామ పంచాయతీకి ప్రత్యేకంగా కోటి రూపాయల ప్రత్యేక నిధులు నియోజకవర్గానికి 100 కోట్ల ప్రత్యేక నిధులతో అభివృద్ధి కమిటీలను ఏర్పాటు చేసి ఆ ప్రాంతానికి అవసరమైన అన్ని రకాల మౌలిక సదుపాయాలతో పాటు అభివృద్ధి చేసి సమాజంలో వెలుగులు నింపుతామని అన్నారు. తమ పార్టీ ఎన్నికల గుర్తుగా చీకటిని పారదోలే టార్చ్ లైట్ ను రావటం జరిగిందని ఆ టార్చ్ లైట్ యొక్క వెలుగులతో సమాజంలోని అవినీతిని అంతం చేసి అభివృద్ధి ఫలాలను అందరికీ సమానంగా పంచి ప్రతి ఒక్కరి జీవితాలలో వెలుగును నింపేందుకు కృషి చేస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా తన ఎన్నికల ప్రచారాన్ని మొదట సమాజ శ్రేయస్సు కోసం పనిచేసి ఇటీవల మరణించిన ప్రముఖ సీనియర్ కెమెరామెన్ చంద్రశేఖర్ విలేఖరి కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించటంతో మొదలుపెట్టారు. ఈ కార్యక్రమంలో పొన్నూరు అభ్యర్థి రోశయ్య, తెనాలి అభ్యర్థి షేక్ బాషా, గుంటూరు ఎంఎల్ఏ అభ్యర్థి షేక్ నాయన, పార్టీ నాయకులు జిల్లా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ధర్మాన్ని రక్షించడమంటే సమాజాన్ని రక్షించడమే

**జస్టిస్ డాక్టర్ బి శివ శంకరరావు**



**గుంటూరు : ఏప్రిల్ 10( ఆంధ్రపత్రిక ):** భారతీయ ఖగోళ శాస్త్రం సశాస్త్రీయమైనది, మిడిమిడి జ్ఞానంతో ధర్మాన్ని తప్పుపట్టే కాలం నడుస్తున్నదని ధర్మాన్ని రక్షించడం అంటే మొత్తం సమాజాన్ని రక్షించడమే నన్న తత్వాన్ని ప్రతి ఒక్కరూ అవలంబించుకోవాలని హైకోర్టు జ్యుడీషియల్ ప్రివ్యూ న్యాయమూర్తి డాక్టర్ బి శివ శంకరరావు పేర్కొన్నారు..శ్రీ ఏకాదండయ్య పంతులు చారిటీస్ ఆధ్వర్యంలో స్థానిక అమరావతి రోడ్డు హిందూ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ సమావేశ మందిరంలో ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న న్యాయమూర్తి శివశంకరరావు మాట్లాడుతూ దశాబ్దాల క్రితం వందల కోట్ల రూపాయల ఆస్తులను సమాజ హితం కోసం తన వీలునామా ద్వారా బహుముఖ సేవలకు వ్యవస్థీకరించిన దర్శనికుడు ఏకాదండయ్య పంతులు అని ప్రశంసించారు ప్రముఖ న్యాయవాది, ట్రస్టీ కోటంరాజు శేషచంద్రమౌళీశ్వర రావు అధ్యక్షత వహించిన ఈ సభలో రాళ్ల బండి వి ఎస్ ఆర్ శర్మ వేద పారాయణం, పంచాంగ శ్రవణ పుస్తకాలను ఆవిష్కరించిన అనంతరం హిందూ కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్ తంత్ర శాస్త్రం పరిశోధనాచార్యులు డాక్టర్ వై గౌరీ శంకర్ ను అతిధులచే ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో డాక్టర్ మన్నవ రాధాకృష్ణమూర్తి, పి దత్త ప్రసాద్ డాక్టర్ దీవి హరిప్రసాద్, వర్కింగ్ ట్రస్టీ కొండూరి నందకిషోర్, ట్రస్టీలు కే ఎస్ ఆర్ కుటుంబరావు, భట్రాజు కృష్ణ కిషోర్, కేసానుపల్లి వెంకట శ్రీరామ సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రటి ఎండను సైతం లెక్క చేయక ఎన్నికల ప్రచారంలో ముమ్మరంగా పాల్గొంటున్న ఉప్పల రాము



**బంటుమిల్లి ,ఏప్రిల్ 10(ఆంధ్రపత్రిక ):** స్థానిక మండల కేంద్రమైన బంటుమిల్లి గ్రామంలో బుధవారం నాడు వైఎస్ఆర్సిపి పెడన నియోజకవర్గం అభ్యర్థి ఉప్పాల రాము, ఎర్రని ఎండను సైతం లెక్క చేయక ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఆయనతోపాటు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కార్యకర్తలు నాయకులు కూడా ఎండను సైతం లెక్క చేయక ఆయనతొ పాటు ప్రచారంలో పాల్గొన్నారు.ప్రజా నాయకుడిగా కాదు,ప్రజా సేవకుడిగా పని చేస్తాను అంటూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించిన ఉప్పాల రాము. సంక్షేమ పథకాలతో రాష్ట్ర అభివృద్ధి పథంలో నడిపిస్తున్న వైయస్ జగన్మోహన్ రెడ్డిని భారీ మెజారిటీతో మళ్ళీ ముఖ్యమంత్రిగా ఎన్నుకుంటామని ఉప్పాల రాము పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో గడపగడపకు తిరుగుతూ సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ ఎన్నికల ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. నా గెలుపు కోసం పనిచేసే ప్రతి నాయకుడిని, కార్యకర్తని గుండెల్లో పెట్టుకుని వారికి సముచిత స్థానాన్ని కల్పిస్తానని ఎన్నికల ప్రచారంలో ఉప్పాల రాము పిలుపునిచ్చారు. ఆయన వెంట బంటుమిల్లి మండల వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు సుజ్ఞానం మహేష్ జడ్పీటీసీ మలిశెట్టి వెంకట రమణ రాజబాబు ఏ పి ఎస్ ఆర్ టి సి జోనల్ చైర్మన్ పెన్నింటి మహేష్ మండలం గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మానవత్వాన్ని చాటుకున్న కొలుసు పార్థసారథి

**ప్రచారానికి తర్వాత వెళ్లొచ్చు క్షతగాత్రులను ముందు హాస్పిటల్ కి పంపండి.**



**నూజివీడు,ఏప్రిల్ 10( ఆంధ్రపత్రిక ):** ఎన్నికల ప్రచారానికి ఆలస్యం అయితే అయింది ముందు క్షతగాత్రులను ఆసుపత్రికి పంపండి అంటూ నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కొలుసు ప్రార్ధసారథి తన ఔదర్యాన్ని చాటారు..నియోజకవర్గంలో నాటి నుంచి ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు వెళుతున్న కొలుసు ప్రార్ధసారథి నూజివీడు మండలం అన్నవరం గ్రామం వద్దకు వచ్చేసరికి ఎదురుగా వెళుతున్న ఆటో పల్టీ కొట్టి కనిపించింది దీంతో ఆటోలో ఉన్న డ్రైవర్ ని మరియు బైక్ డ్రైవర్ ని వెంటనే తన కారులో ఆసుపత్రికి పంపించి వైద్య సేవలు తక్షణం అందించేందుకు వీలుగా చర్యలను చేపట్టారు. క్షతగాత్రుల పట్ల పార్థసారది చూపిన చొరవను ప్రమాద సంఘటన దగ్గర ఉన్న ప్రజలు ఈ సందర్భంగా హర్షిస్తున్నారు.

## ఎస్సీ బీసిలను మోసం చేసిన ప్రతాప్ అప్పారావు

**నూజివీడు,ఏప్రిల్ 10( ఆంధ్రపత్రిక ):** చాట్రాయి మండలం చనుబండ గ్రామంలో తెలుగుదేశం పార్టీ మిత్ర పక్షాల ఉమ్మడి అభ్యర్థి గౌరవనీయులు కొలుసు పార్థసారధి ఎన్నికల ప్రచారంలో భాగంగా చనుబండ గ్రామంలో పర్యటించి గ్రామ ప్రజల సమస్యల ను అడిగి తెలుసుకోవడం జరిగింది. గ్రామ ప్రజల ఆత్మీయ సమావే శంలో చనుబండ గ్రామంలో సమస్యలు సిసి రోడ్లు, సిసి డ్రైన్లు, అంగన్వాడీ భవనాలు, పంచాయతీ భవనాల నిర్మాణాలను చేపట్టి పూర్తి చేస్తాను అని హామీ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా ఆ గ్రామ ంలో ప్రధాన సమస్య అయిన స్థలాలను ప్రతాపప్పారావు గతంలో అర్హత లేని వైసీపీ కార్యకర్తలకు ఇచ్చి అర్హత ఉన్నటువంటి ఎస్సీ కుటుంబాలకు బీసీ కుటుంబాలకు ఇవ్వకుండా ద్రోహం చేయడం జరిగింది.



సదరు ఇళ్ల స్థలాల సమస్యను తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే పరిష్కరిస్తానని చనుబండ గ్రామ ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా చింతలపూడి ప్రాజెక్టును పూర్తిచేసి త్రాగునీటి సదుపాయము, సాగునీటి సదుపాయాన్ని కూడా కల్పిస్తానని హామీ ఇవ్వడం జరిగిం ది. రాబోయే చంద్రబాబు నాయుడు గారి ప్రజా పాలనలో 20 లక్షల ఉద్యోగాలను భర్తీ చేసి ఉపాధి కల్పిస్తాము అని చంద్రబాబు నాయుడుని ఆదరించి సైకిల్ గుర్తుపై ఓటు వేయవలసినదిగా పార్థసారథి వేడుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గుంటూరులో పార్కుల అభివృద్ధికి కృషి

**ముస్లిం సోదరుల సంక్షేమానికి కట్టుబడిన పార్టీ తెలుగుదేశం**

**టీడీపి పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి గల్లా మాధవి**





**గుంటూరు : ఏప్రిల్ 10( ఆంధ్రపత్రిక ):** గుంటూరులో పార్కుల అభివృద్ధికి కృషి చేస్తాము అని టీడిపి పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి గల్లా మాధవి పేర్కొన్నారు. గుంటూరు 42వ డివిజన్ యస్.వి.యన్ కాలనీలోని వాకింగ్ ట్రాక్ లో మార్నింగ్ వాకర్స్ తో గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి గల్లా మాధవి మాట్లాడారు. అందరితో మమేకం అవుతూ వారి సమస్యలను, వాకర్స్ కు కావలసిన వసతులపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం అమరావతి కూరగాయల మార్కెట్లో పర్యటించి, ప్రజలతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వేములపల్లి శ్రీరామ్ ప్రసాద్, లంకా ఉదయ్, నిమ్మల శేషయ్య,కనపర్తి శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఈ నెల 14వ తేదీన జరగబోయే ఆర్యవైశ్య సోదరుల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయటం గురించి ఆర్యవైశ్య ముఖ్య నేతలతో జరిగిన సమావేశంలో పాల్గొన్న టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి గల్లా మాధవి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో ముస్లిం లను ఓటు బ్యాంకుగా మాత్రమే చూసే వాళ్ళని, కానీ చంద్ర బాబు నాయుడు, వారి సంక్షేమానికి కృషి చేశారని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టిడిపి జనసేన బిజెపి అభ్యర్థి గల్లా మాధవి తెలిపారు. బుధవారం గుంటూరు 23వ డివిజన్ లోని దరియా నగర్" లో గల్లా మాధవి ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు ఈ సందర్భంగా ప్రజలకు తెలుగుదేశం పార్టీ అధికారం లోకి రావా ల్సిన ఆవశ్యకతను వివరిస్తూ, తాము అధి,కారంలో వస్తే ప్రజల కు ఏ విధంగా సంక్షేమ ఫలాలు అంది స్తామో మాధవి వివరించారు. ఈ సందర్భంగా పలువురు మైనార్టీలు మాట్లాడుతూ తమను వైసీపీ ప్రభుత్వం ఓటు వేయిం చుకొని మోసం చేసిందని అధికారంలో వచ్చిన నాటి నుండి కార్పొరేషన్ ద్వారా అందించే నిధులను నిలిపి వేశారని, నాలుగు సంవత్సరాల పాటు దుల్హన్ పథకాలను నిలిపివేశాడని ప్రతి రంజాన్ కు ఇచ్చే రంజాన్ తోఫా ను కూడా జగన్ రెడ్డి నిలిపివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తమను ఓటు బ్యాంకుగా చూసే వైసిపి ప్రభుత్వానికి బుద్ధి చెబుతామని ముస్లిం సోదరులు ముక్త కంఠం తో తెలిపారు. గల్లా మాధవి మాట్లాడుతూ మౌజన్ ఇమామ్లకు గౌరవ వేతనం ప్రవేశపెట్టింది చంద్రబాబు నాయుడు అని, రంజాన్ కు మసీదులకు రంగులు వేసేందుకు ప్రత్యేక నిధుల విడుదల చేసేవారని గుర్తు చేశారు. దుల్హన్ పథకాన్ని అధికారంలోకి వచ్చిన వెంటనే 1లక్ష ఇస్తామని , తెలుగుదేశం పార్టీ మైనార్టీలకు ఎప్పుడు అండగా నిలబడుతుందని మాధవి తెలిపారు. ఈ కార్యక్రమంలో లామ్ వర్ధన్ రావు, గంటా పెద్దబ్బాయి, కిషోర్, యాకోబు, చలపతి, ముక్తుమ్, సైదా, సింహాద్రి కనకాచారి, మానుకొండ శివ ప్రసాద్, తాళ్ల వెంకటేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రీయ విద్యాలయంకై కొనసాగుతున్న కన్ఫ్యూజ్

**నూతన కేంద్రీయ విద్యాలయం జాబితాలో నూజివీడు - అడ్మిషన్లకు మాత్రం అవకాశం లేదంటున్నఅధికారులు**



**నూజివీడు,ఏప్రిల్ 10( ఆంధ్రపత్రిక ):** నూజివీడులో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు విషయంలో సస్పెన్సు ఇంకా కొనసాగుతునే ఉంది. ఎన్నికల వేళ ఈ విషయమై రాజకీయ దుమారం పెద్ద ఎత్తున రేగుతుంది. నూజివీడులోని కేంద్రీయ విద్యాలయంలో 2024-2025 విద్యా సంవత్సరం కి సంబందించి ప్రథమ తరగతుల అడ్మిషన్లు ఈ ఏడాది ఖచ్చితంగా ఉంటాయని అందరు అనుకున్నారు. అయితే గత మార్చిలో ప్రారంభమయిన కేంద్రీయ విద్యాలయ అడ్మిషన్ల పక్రియలో నూజివీడులో కేంద్రియ విద్యాలయం ఉన్నట్లు ఆన్లైన్లో ఆప్షన్ అనేదే లేకుండా పొయ్యింది. కేంద్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన నూతనంగా ఏర్పాటు చేసే కేంద్రీయ విద్యాలయాల జాబితాలో నూజివీడు చోటు దక్కించుకుంది. కేంద్ర ప్రభుత్వం ఆమోదం అయ్యిపోయింది పక్కాగా 2024 - 2025 విద్యాసంవత్సరం నుండి అడ్మిషన్లు జరిగి తరగతులు ప్రారంభం అవుతాయని అందరు అనుకున్నారు. కానీ ఈ ఏడాది కూడా షరా మాములులాగానే అడ్మిషన్ ప్రక్రియకి నూజివీడు కేంద్రీయ విద్యాలయం నోచుకోలేదు.

నాలుగేళ్ల నుండి నూజివీడులో అదిగో వచ్చేస్తుంది. ఇదిగో కేంద్రీయ విద్యాలయం వచ్చేస్తుందని చెపుతూ వచ్చిన అధికార పార్టీ నాయకులకు ఈ ఏడాది కూడా అడ్మిషన్ల పక్రియకి నూజివీడు కేంద్రీయ విద్యాలయ నోచుకోక పోవడంతో మింగుడు పడని పరిస్థితి నెలకొంది. నూజివీడులో కేంద్రీయ విద్యాలయం మంజూరు అయ్యిందని అధికార వైసీపి నాయకులు 2020 నుండి తీవ్ర హంగామా చేస్తున్నారు. కేంద్రీయ విద్యాలయం భవనాల నిర్మాణం చేపట్టడానికి ట్రిపుల్ ఐటీ ప్రాంగణంలో ఐదు ఎకరాల భూమిని ఆగమేఘాల మీద కేటాయించారు. అప్పటికప్పుడు అనుమతి వచ్చేసింది అన్నట్లు తీవ్ర హడావుడి చేసి శాశ్వత భవనాలు కట్టడానికి ఆలస్యం అవుతుంది. అందువలన తక్షణం తరగతులు నిర్వహించే విదంగా ఏర్పాట్లు చెయ్యాలని నిర్ధారణకి వచ్చారు. స్థానిక సారధి ఇంజినీరింగ్ కాలేజీలో కేంద్రీయ విద్యాలయం తాత్కాలికంగా కొనసాగటానికి ఏర్పాట్లు చేశారు. అందుకు సారధి ఇంజినీరింగ్ కాలేజీ యాజమాన్యం ఆఖరి నిమిషంలో నిబంధనలు అంగీకరించడం లేదని హ్యాండిచ్చింది. ఆ తర్వాత 2021లో స్థానిక ఎంప్లాయిస్ కాలనీలోని మూత పడిన ఎంపి యూపీ పాఠశాలను కేంద్రీయ విద్యాలయం తాత్కాలికంగా నడపడానికి ఎంపిక చేశారు. తరగతులు నిర్వహించడానికి అప్పట్లో ఎంపియూపి భవనం సరిపోకపోవడంతో పాఠశాల భవనం రీ మోడలింగ్ పనులకు శ్రీకారం చుట్టి తాత్కాలిక తరగతి గదుల నిర్మాణానికి కోటి 20 లక్షల అంచనాలతో పనులను ప్రారంభించారు. మున్సిపల్ నిధులు ఎంపి, ఎమ్మెల్యే గ్రాంట్స్ నిధులు మొత్తం మీద ఇప్పటి వరకు 80 లక్షల మేర వెచ్చించి 90 శాతం మేర పనులు పూర్తిచేసి తరగతి గదులు సిద్ధం చేశారు. గత ఏడాదే తరగతులు ప్రారంభం అవుతాయాని అందరు అనుకున్నప్పటి అది ఆచరణకి నోచుకోలేదు. ఈ ఏడాది తప్పని సరిగా తరగతులు ప్రారంభం అవుతాయాని అడ్మిషన్ల పక్రియ పక్కా అనుకున్నారు. అయితే ఈ ఏడాది కూడా నూజివీడు కేంద్రీయ విద్యాలయంలో అడ్మిషన్ల పక్రియకి నోచుకోక పోవడంతో అసలు కేంద్రీయ విద్యాలయం బాగ్యం నూజివీడు కి ఉందా లేదా అనే అనుమానాలు మరలా తలెత్తుతున్నాయి. ప్రతిపక్ష టీడీపి, జనసేన పార్టీలు ఈ విషయంలో అధికార వైసీపి పై దుమ్మెత్తి పోస్తున్నాయ. ప్రజా పనుల నిమ్మితం ఖర్చు చెయ్యాల్సిన మున్సిపల్ నిధులను కేంద్రీయ తాత్కాలిక తరగతుల పేరిట దుర్వినియోగం చేశారని తీవ్ర విమర్శలు చేస్తున్నాయి. నూజివీడుకి నిజంగా కేంద్రీయ విద్యాలయం మంజూరు అయితే తాత్కాలిక తరగతులు ఎక్కడ నిర్వహించాలనేది వారే నిర్ణయం తీసుకునే వారని, అవసర మయితే వారే నిధులను వెచ్చించి తాత్కాలిక తరగతుల భవనాలు నిర్మించుకునేవారనే ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ఇంకా మంజూరు కాని కేంద్రీయ విద్యాలయం పేరిట 80 లక్షలతో తాత్కాలిక తరగతి గదులు నిర్మించిన విషయంలో మతలబు జరిగిందని పేర్కొంటు జనసేన పార్టీ నాయకులు పలుమార్లు నిరసన కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహించారు. టీడీపి కూడా మున్సిపల్ కౌన్సిల్ సమావేశం జరిగినప్పుడల్లా దీనిపై పాలక పక్షాన్ని నిలదీస్తుంది. కేంద్రీయ విద్యాలయం చుట్టు నూజివీడులో తీవ్ర రాజకీయ దుమారం రేగుతుంది. ఇంత జరుగున్నా నూజివీడులో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు అవుతుంది తరగతులు ప్రారంభం అవ్వడం పక్కా అని అధికార వైసిపి నాయకులు ఇప్పటికి పేర్కొంటున్నారు. కేంద్ర ప్రభుత్వం గత ఏడాది విడుదల చేసిన నూతన కేంద్రీయ విద్యాలయాల జాబితాలో నూజివీడు ఉన్నప్పటికీ నూజివీడులో ఈ ఏడాది కూడా అడ్మిషన్లకు నోచుకోక పోవడం ఎన్నికల వేళ వైసీపీ కి పెద్ద దెబ్బపడినట్లయ్యిందనే అభిప్రాయం నూజివీడు నియోజకవర్గ ప్రజలలో వ్యక్తం అవుతుంది.

నూజివీడు కేంద్రీయ విద్యాలయంలో అడ్మిషన్లు ఏ ఏడాది ఉండక పోవచ్చు : నూజివీడు డి వై ఈ వో ఎం సేవియానూజివీడు కేంద్రీయ విద్యాలయంలో ఈ విద్యాసంవత్సరం నుండి అడ్మిషన్లు ఉంటాయనే సమాచారం మాకు అందలేదని నూజివీడు డివైఈవో ఏం సేవియా ఈ సందర్భంగా తెలిపారు. ప్రస్తుతం జరుగుతున్న అడ్మిషన్ పక్రియలో నూజివీడు ఆప్షన్ లేదని తెలిపారు.

# మరణించినా మంచి పేరు మాత్రం సజీవం సేవా కార్యక్రమాలతోనే అది సాధ్యం

**కృపా ఫౌండేషన్ సేవలు ప్రారంభించిన ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి**





**గుంటూరు : ఏప్రిల్ 10(ఆంధ్రపత్రిక ):** మన అయినవాళ్ళు మరణించినా వారి పేరిట మనం చేసే సేవా కార్యక్రమాల రూపంలో వారెప్పటికీ జీవించే ఉంటారని ప్రభుత్వ విప్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి వ్యాఖ్యానించారు. ఆస్తులు అంతస్తుల విషయంలో పేదవాడే అయినప్పటికీ ఆపన్నులను ఆదరించి అక్కున చేర్చుకోవడంలో సామాజిక స్పృహలో ఎంతో సంపన్నుడైన పాటిబండ్ల కిరణ్(ఆలా) తన మాతృమూర్తి పేరిట అటువంటి మహత్తరమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం గొప్ప విషయమని ప్రత్యేకంగా అభినందించారు. అతను చేపట్టే ప్రతి మంచి పనిలో తాను అండగా నిలుస్తానని తెలిపారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థాపించిన నాటి నుంచి నిస్వార్థంగా పార్టీ జెండా భుజాన పెట్టుకుని మోస్తున్న పాటిబండ్ల కిరణ్ తన మాతృమూర్తి పేరిట ఏర్పాటు చేసిన కృపా సేవా ఫౌండేషన్ను ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. భారత్‌పేట మదర్ థెరిస్సా బవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో భాగంగా పలువురికి ఫౌండేషన్ తరుపున సాయం అందజేశారు. ఈ సందర్భంగా లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ, సొంత లాభం కొంత మానుకుని పొరుగువారి అభ్యున్నతికి పాటుపడే వారే తన దృష్టిలో మానవత్వం గల మంచి మనుషులని స్పష్టం చేశారు. అందుకే తానెప్పుడూ ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అని అందరికీ చెబుతుంటానని ఆయన తెలిపారు. మానవత్వం పరిమళించే అలాంటి మంచి మనుషులు నేటి సమాజానికి ఎంతైనా అవసరమని అలాంటి వారిని సాదరంగా స్వాగతించేందుకు అభినందించేందుకు తానెప్పుడూ సిద్ధంగా ఉంటానని ఆయన ప్రకటించారు. పాటిబండ్ల కిరణ్(ఆలా), అతని స్నేహితులు కలిసి సంయుక్తంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని లేళ్ళ అప్పిరెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గుంటూరు అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ బందా రవీంద్రనాథ్, స్థానిక కార్పొరేటర్ బోడపాటి ఉషా కిషోర్, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ అధ్యక్షుడు మందపాటి శేషగిరిరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ బత్తుల దేవానంద్, ఈ. రాజశేఖర్, గీతామందిరం ఛైర్మన్ వెలుగూరి రత్నప్రసాద్, ఆలా సాంబశివరావు, తుమ్మేటి శ్రీను, నూనె ఉమామహేశ్వరరెడ్డి, ఓర్చు శ్రీనివాసరావు, బైరెడ్డి రవీంద్రారెడ్డి, జిల్లా ఐటి వింగ్ అధ్యక్షుడు మాదాసు కిరణ్, వెళాంగిణినగర్ బాబు, మాదాసు భాగ్యారావు, దుర్గ, రెడ్డి కోటేశ్వరరావు, రాజేష్, కాటూరి విజయ్, గాడిదపాటి అశోక్, అంకాల రాజు, గమిడి గోపి, జంగం దాసు తదితరులు పాల్గొన్నారు.

# ఒయాసిస్ ఆటోమేషన్ టెక్నాలజీస్ లిమిటెడ్‌కు సెయింట్ ఆన్స్ విద్యార్థుల ఎంపిక

**- బీటెక్ ఈసిఈ విద్యార్థులు15 మంది, ఈఈఈ 3గురు**



**వేటపాలెం, ఏప్రిల్ 10 (ఆంధ్రపత్రిక):** ఇటీవల ఒయాసిస్ ఆటోమేషన్ టెక్నాలజీస్ లిమిటెడ్ బెంగళూరు నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో 18 మంది సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజి, చీరాల విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు బుధవారం ప్రకటనలో తెలియజేశారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.కె. జగదీష్ బాబు మాట్లాడుతూ ఒయాసిస్ ఆటోమేషన్ టెక్నాలజీస్ నిర్వహించిన క్యాంపస్ సెలక్షన్స్ లో బి.టెక్ ఇ.ఇ.ఇ., ఇ.సి.ఇ బ్రాంచిలలో 2024 విద్యా సంవత్సరంలో కోర్సు పూర్తి చేయబోయే విద్యార్థులకు, 2023 లో పూర్తి చేసిన కళాశాల విద్యార్థులకు క్యాంపస్ సెలక్షన్స్ ను కళాశాలలోని రిక్రూట్మెంట్ ఫెసిలిటి నందు నిర్వహించినట్లు తెలిపారు.ఈ ఎంపికలకు 70 మంది ఆన్లైన్ పరీక్షకు హాజరు కాగా అందులో 30మంది ఇంటర్వ్యూకు అర్హత సాధించారు.

అందులో 18 మంది ఉద్యోగాలకు ఎంపికైనట్లు తెలియ జేశారు. బి.టెక్ విద్యార్థులు ఇ.సి. ఇ బ్రాంచి విద్యార్థులు 15 మంది, ఇ.ఇ.ఇ బ్రాంచి విద్యార్థులు ముగ్గురు ఎంపికైనట్లు తెలిపారు. బి.టెక్ విద్యార్థులకు నెలకు రు. 18,000/- వేతనముతో,ఇతర అల వెన్సులు లభిస్తాయన్నారు. ప్రస్తుత పరిస్థితిలో ఉద్యోగ అవకాశాలు తక్కువగా ఉన్నందున ప్రతి ఒక్క విద్యార్థి వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో ఇప్పటి వరకు తమ కళాశాల నుండి 325 మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించినట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులను డా. సి. సుబ్బారావు డైరెక్టర్ (అక్రిడిటేషన్స్),కళాశాల ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ యన్. పూర్ణచంద్రరావు, వివిధ విభాగాదిపతులు, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

## వైసిపిలో చేరిన 40 కుటుంబాలు

**చీరాల ఏప్రిల్ 10 (ఆంధ్రపత్రిక) :** వేటపాలెం మండలం మక్కెనవారిపాలెం 40 కుటుంబాలు వైసీపీ లోచేరారు.బుధవారంచీరాల శాసన సభ్యులు కరణం బలరామ కృష్ణమూర్తి ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్ ని కలిసి వారికి సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ఈ సంధర్భంగా వారిని నాయకులు పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో చింతరత్నం, గోపతోటి వినయ్ కుమార్,ఆసాది మస్తాన్ రెడ్డి,గాలి డేవిడ్ రాజు,బాలు, ఎస్వంత్, నాగర్,గోపి,బాజీ రెడ్డి,మస్తాన్ రెడ్డి, నాగూర్,అయ్యప్ప రెడ్డి,పునయ్య, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# ట్రిపుల్ ఐటీలో చర్చలు సఫలం



**నూజివీడు,ఏప్రిల్ 10( ఆంధ్రపత్రిక ):** నూజివీడు ట్రిపుల్ ఐటి లో కొనసాగిన ఆందోళన నేపథ్యంలో విద్యార్థులతో యాజమాన్యం నిర్వహించిన చర్చలు ఎట్టకేలకు మంగళవారం సఫలీకృతమయ్యాయి. విద్యార్థుల ప్రతినిధి బృందంతో, ట్రిపుల్ ఐటీ యాజమాన్యం చర్చలు కొనసాగించారు. ఈ చర్చల నేపథ్యంలో మరికొద్ది రోజులు కళాశాలలోనే ఉండేందుకు అనుమతించాలని విద్యార్థులు ప్రతిపాదించగా, సహేతుకమైన కారణం ఉన్నట్లయితే అనుమతి లభిస్తుందన్నారు. తక్షణమే వెళ్ళమంటే ఎలా వెళ్లాలని విద్యార్థులు ప్రశ్నించడంతో... ఈనెల 10వ తేదీ సాయంత్రం వరకు విద్యార్థులకు అవకాశం కల్పించినట్లు యాజమాన్యం పేర్కొంది. ఫీజుల విషయం లో వ్యత్యాసాలు ఉన్నాయని విద్యార్థులు తెలియచేయగా, కళాశాల ఆర్థిక విభాగానికి ప్రతిపాదనలు పంపడం ద్వారా, ఎవరికి ఏ విధమైన ఫీజులు రిజర్వేషన్ల ప్రాతిపదికన నిర్ణయించారో నిర్ధారణకు వచ్చిన తరువాత, చివరగా కట్టవలసిన ఫీజుల వివరాలను విద్యార్థులకు తెలియజేస్తామని స్పష్టం చేశారు. ఈ ఫీజుల వివరాలను ఈనెల 16వ తేదీలోపు తమకు మెయిల్స్ ద్వారా తెలియజేయాలని విద్యార్థులు కోరిన మీదట, ఆర్థిక విభాగంతో చర్చించి కోరిన గడువులోగా సమాచారాన్ని అందించగలమని చెప్పడంతో చర్చలు సఫలీకృతమయ్యాయి అని ఇరువర్గాలు ప్రకటించాయి.

ఏది ఏమైనాప్పటికీ ఎన్నో గొప్ప లక్ష్యాలతో పల్లె ప్రాంతాలలోని ప్రగతి కలిగిన విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి సాంకేతిక విద్యను అందించాలనే ఆశయంతో ట్రిపుల్ ఐటీలు ఏర్పాటు చేస్తే, ఇటీవల కాలంలో నానాటికి మసకబారుతున్నాయని అనుభవజ్ఞులైన విద్యావేత్తలు, పలువురు సామాజిక వేత్తలు అభిప్రాయపడుతున్నారు. ఇకనైనా విద్యార్థులతో సమన్వయం కొనసాగిస్తూ, ట్రిపుల్ ఐటీ ప్రతిష్టను మరింతగా ఇనుమడింపచేయాలని కోరుతున్నారు.

**ఏ విధమైన అపోహలకు తావులేదు: పరిపాలనాధికారి చంద్రశేఖర్**

విద్యార్థులు చేసిన ఆందోళన నేపథ్యంలో ఏ విధమైన అపోహలకు తావు లేదని ట్రిపుల్ ఐటీ పరిపాలనాధికారి చంద్రశేఖర్ స్పష్టం చేశారు. విద్యార్థి ప్రతినిధులతో పరిపూర్ణమైన చర్చలు కొనసాగించామని అన్నారు. కొందరిలో ఉన్న అపోహలను, అవాస్తవ ప్రచారాల పట్ల పూర్తిస్థాయిలో కౌన్సిలింగ్ అందించడంతో విద్యార్థులు కూడా వాస్తవాలు గ్రహించినట్లు వివరించారు. సమస్యలు చర్చల ద్వారానే పరిష్కారం అవుతాయని, ప్రతి విషయంలో ఆందోళనల అవసరం ఉండదని విద్యార్థులకు హితవు పలికారు.

## పోతిన మహేష్‌పై ఉమ్మడి కృష్ణాజిల్లా కార్యదర్శి ఫైర్



**బంటుమిల్లి ,ఏప్రిల్ 10( ఆంధ్రపత్రిక ):** పవన్ కళ్యాణ్ పై పోతిన మహేష్ చేసిన వ్యాఖ్యలను ఖండించిన పెడన నియోజకవర్గం జనసేన నాయకులు ఉమ్మడి కృష్ణా జిల్లా జనసేన కార్యదర్శి కూనసాని నాగబాబు. ఆయన మాట్లాడు తూనీకు రాజకీయ బిక్ష పెట్టిన పవన్ కళ్యాణ్‌ని విమర్శిస్తావా?పవన్ కళ్యాణ్ భార్యను తీసుకొని రమ్మంటావా గృహప్రవే శానికి? నీకు రాజకీయ అను భవం ఏముంది? ఏ అనుభవం లేని నీకు పవ న్ కళ్యాణ్ రాజకీయ బిక్ష పెట్టాడు. 2019 న నీకు పవన్ కళ్యాణ్ పట్టుబట్టి సీటు ఇచ్చారు, ఆ సీటు సీపీఐ వాళ్లకి ఇవ్వకుండా నీకు కేటాయిం చారు. ఈరోజు నుండి నీకు రాజకీయ జీవితం నాశనం అయిపోయింది,

ఒకవేళ నీవు మళ్లీ జనసేన పార్టీలోకి చేరాలన్న చేర్చు కోరు.నీలాంటి వాళ్లు పార్టీకి నష్టం తప్ప ఉపయోగం ఉండదని తెలియజేస్తున్నాను పవన్ కళ్యాణ్ లేకపోతే మీరు ఎవరికి తెలిసే ప్రసక్తిలేదు.మీరు ఎంత ప్యాకేజీ తీసుకున్నారు వైసిపి వాళ్ల దగ్గర నుంచి, కులాల మధ్య మతాల మధ్య చిచ్చుపెట్టే పార్టీ వైసిపి పార్టీ ఆ పార్టీ వాళ్లు స్క్రిప్ట్ రాసిస్తే నువ్వు చదువుతావా.కేశినేని నాని వెల్లంపల్లి శ్రీనివాసరావు వైసీపీ నాయ కులు దగ్గర ఎంత ప్యాకేజీ తీసుకున్నావ్.

నీకు టికెట్ ఇవ్వలేదు కాబట్టి నిజ స్వరూపం బయటపడింది.ఇంకోసారి పవన్ కళ్యాణ్ పై వ్యక్తిగత విమర్శలు చేస్తే మేము హద్దు దాటితే దాని లెక్కే వేరుగా ఉంటుంది. అని ఘాటుగా హెచ్చరించిన ఉమ్మడి కృష్ణాజిల్లా జనసేన కార్యదర్శి కూనసాని నాగబాబు.

## కాగిత కృష్ణ ప్రసాద్ కు బ్రహ్మారథం పట్టిన మునిపెడ గ్రామ ప్రజలు



**కృత్తివెన్ను,ఏప్రిల్ 10( ఆంధ్రపత్రిక ):**పెడన నియోజకవర్గం కృత్తివెన్ను మండలం మునిపెడ గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా పెడన నియోజకవర్గం జనసేన - బిజెపి బలపరిచిన తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కాగిత కృష్ణ ప్రసాద్ ,జనసేన సమన్వయ కర్త పంచకర్ల సురేష్ పార్టీల శ్రేణులతో కలిసి గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ప్రజా సమస్యలు అడిగి తెలుసుకుంటూ, సూపర్ సిక్స్ మేనిఫెస్టో అంశాలను, సైకిల్ గుర్తు గ్లాస్ గుర్తు ఉన్నటువంటి కరపత్రాలను ప్రజలకు అందజేసి ప్రజానీకానికి వివరించటం జరిగింది. ఈ కార్యక్రమంలో కాగిత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ఈ రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు. రేపు రానున్న రోజుల్లో ప్రజలు ఆలోచించి ఆచితూచి ఓటు వేయాలని కాగిత కోరారు. ఈ వైసీపీ నాయకులు అధికారాన్ని అడ్డం పెట్టుకుని వ్యవస్థలు అన్నింటినీ నాశనం చేసి ఈ రాష్ట్రంలో అభివృద్ధి అనేది లేకుండా దోచుకున్నారని కాగిత అన్నారు.చివరకు వృద్ధులకు వికలాంగులకు ఇచ్చే పెన్షన్ నీ కూడా రాజకీయం చేసి వైసిపి నాయకులు చంద్రబాబు నాయుడు మీద నింద వెయ్యాలని చూశారు .కానీ ప్రజలు అర్థం చేసుకొని పెన్షన్ దారులును ఇబ్బందులు గురి చేసింది వైసిపి ప్రభుత్వమే అని తెలుసు ఉన్నారని, నారా చంద్రబాబునాయుడు పెద్ద మనసుతో ఉగాది కానుక గా వాలంటీర్లకు గత ప్రభుత్వంలో ఇచ్చే 5000 రూపాయలను నేను ప్రభుత్వంలోకి రాగానే 10,000 రూపాయలు ఇస్తాను అని వాగ్దానం చేయడం జరిగింది.అని తప్పనిసరిగా నారా చంద్రబాబునాయుడు ఆ వాగ్దానాన్ని నిలబెట్టుకుంటారు అని కాగిత అన్నారు .కావున ఈ రాష్ట్రంలో గాని మన పెడన నియోజవర్గంలో గాని ఉన్న వాలంటీర్స్ అందరూ కూడా రాష్ట్ర అభివృద్ధి కోసం సహకరించి ఎవరైతే ఈ రాష్ట్రాన్ని కాపాడగలరు, ఎవరైతే రాజధాని నిర్మించగలరు ,ఎవరైతే పోలవరం ప్రాజెక్టు నిర్మించి ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తారో గమనించి ఓటు వేయండి మీకు మంచి భవిష్యత్తు ఉంటుంది అని కాగిత కృష్ణ ప్రసాద్ చెప్పడం జరిగింది.

జనసేన బిజెపి బలపరిచిన తెలుగుదేశం ఎమ్మెల్యే అభ్యర్థి అయిన నాకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి శాసనసభకు పంపండి. అని అలాగే బందరు పార్లమెంట్ అభ్యర్థి టిడిపి బిజెపి బలపరిచిన జనసేన పార్లమెంట్ అభ్యర్థి వల్లభనేని బాలసౌరి గుర్తు గ్లాసు పై ఓటేసి పార్లమెంటుకు పంపండి..ఇద్దరినీ అఖండ మెజార్టీతో గెలిపిస్తా రని ఈ సందర్భంగా విన్నవించుకుంటున్నా ను.. తప్పనిసరిగా మంచి ప్రభుత్వాన్ని ఎన్నుకోండి మంచి నాయకులకు ఓటేయండి అని కాగిత మునిపెడ గ్రామ ప్రజలను వేడుకున్నారు. ఈ ఎన్నికల ప్రచారంలో టీడీపీ - జనసేన - బిజెపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు భారీగా పాల్గొన్నారు.

## కనిపించిన నెలవంక



**రెంటచింతల ,ఏప్రిల్ 10(ఆంధ్రపత్రిక):**మండల కేంద్రమైన రెంటచింతల లో రంజాన్ మాసంలో పవిత్ర ఉపవాస దీక్షలు ముగిశాయి. నెలవంక దర్శనంతోఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. నెల రోజులపాటు కఠిన ఉపవాసాన్ని ఆచరించిన ముస్లిం సోదరులంతా పవిత్ర రంజాన్‌ను జరుపుకునేందుకు సిద్ధమ య్యారు. కులమతాలకు అతీతంగా నిరుపేదలు కడుపునిండా తినేలా చూడాలనే రంజాన్ స్ఫూర్తిని చాటుతున్నారు. నిరుపేదల జీవితాల్లో వెలుగులు చూడాలన్నదే పవిత్ర రంజాన్ అందించే సందేశం. అందుకే అంతరాలు తెలియని ఆకలిదప్పుల విలువ తెలుసుకునేందుకు, ప్రపంచానికి చాటి చెప్పేందుకు ముస్లిం సోదరులు 30 రోజులు కఠిన ఉపవాస దీక్షలను ఆచరిస్తారు. అలా 30రోజులు కఠిన ఉపవాసం ఆచరించిన ముస్లిం సోదరులు నెలవంక దర్శనంతో పవిత్రరంజాన్ పండుగ నునేడు జరుపు కుంటారు. రెంటచింతలలో పండుగ నమాజ్(ప్రార్థన)ఉ 9:30 కు మొదలవుతుందని మండల ఇమామ్ ల సంఘం అధ్యక్షుడు హాజీ షేక్ తండా షఫీ తెలిపారు.

## పూడుకు పోయిన పంట బోధి

### ఎంపీడీవోకు వినతి పత్రం సమర్పించిన అర్తమూరు గ్రామస్తులు



**బంటుమిల్లి ,ఏప్రిల్ 10(ఆంధ్రపత్రిక):** స్థానిక మండల పరిధిలోని అర్తమూరు గ్రామంలోని ఊర చెరువులకు నీరు సరఫరా చేయడానికి ఉన్న బోదులలోతూడు, జమ్ము, చెత్తలను తొలగించడంలో అధికారులు నిర్లక్ష్యం చూపుతు న్నారని అర్తమురు గ్రామస్తులు ఎంపీడీవో రామకృష్ణరాజుకు అర్జీ ఇచ్చారు. గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ ఫణి కుమారికి ఊరు చెరువులకు నీరు సరఫరా అయ్యే బోధలను బాగు చేయాలి అంటూ పలుమార్లు విన్నవించుకున్న నిర్లక్ష్యంగా వ్యవహరిం చారని అర్జీలో పేర్కొన్నారు. గతంలో ప్రభుత్వం పంచాయితీ చెరువులకు నీరు పెట్టేందుకు అనుమతులు ఇచ్చిన, పంచాయతీ కార్యదర్శి స్పందించలేదని తెలిపారు. గ్రామంలోని చెరువులకు నీరు పెట్టడం వల్ల పశువులకు అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు ఇతర అవసరాలకు ఎంతో దోహదపడతాయని చెప్పినప్పటికీ బోదులను మరమ్మత్తులు చేయడంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, మరియు పంచాయతీ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించారు అంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. పంట సంజీవనలు చేపల చెరువులు గా మారడానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామాలలో ఊర చెరువులలో కూడా నీటిని నింపి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని ఎంపీడీవోను కోరారు. ఈ విషయమై ఎంపీడీవోను వివరణ కోరగా సంబంధిత మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఏపిఎం, ఫీల్డ్ అసిస్టెంట్లతో మాట్లాడాలని వెంటనే ఈ సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

## కోడూరు మండల వైసీపీకి భారీ షాక్...



**కోడూరు ఏప్రిల్ 10 (ఆంధ్రపత్రిక):** జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్న వైసీపీ ప్రముఖ నాయకులు.కోడూరు మండల వైసీపీకి భారీ షాప్ ఎదురయింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి మాచవరం గ్రామ సర్పంచ్ అప్పికట్ల లక్ష్మి,కోడూరు మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు పూత బోయిన కరుణ కుమార్, ఉల్లిపాలెం వైసీపీ నాయకులు సిద్ధినేని వెంకట భారత రావు తమ అనుచరులతో బుధవారం మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి , అవనిగడ్డ నియోజకవర్గ జనసేన పార్టీ అసెంబ్లీ అభ్యర్థి మండలి బుద్ధప్రసాద్ సమక్షంలో జనసేన పార్టీ కండువా కప్పుకున్నారు.వీరితోపాటు 20 మంది వైసీపీ శ్రైనులో జనసేన తీర్థం పుచ్చుకున్నారు.

## నేడు జరిగే గంగానమ్మ తల్లి జాతరకు 76 మంది పోలీసులతో బందోబస్తు

**కోడూరు ఏప్రిల్ 10 (ఆంధ్రపత్రిక):** కోడూరు గంగానమ్మ సంబరంలో డీజేలు, పార్టీల జెండాలు పట్టుకుంటే కఠిన చర్యలు మద్యం సేవించి అల్లరి చేస్తే చర్యలు తప్పవు కోడూరు ఎస్ఐ పి శిరీష నేడు జరిగే గంగానమ్మ తల్లి జాతర మహోత్సవానికి సంబంధించి అవని గడ్డ సబ్ డివిజన్ పరిధిలోని 76 మంది పోలీసులతో అవనిగడ్డ డి.ఎస్.పి మురళీధర్ పర్యవేక్షణలో పటిష్టమైన బందోబస్తు నిర్వహిస్తున్నట్లు కోడూరు ఎస్సై పి శిరీష తెలిపారు.బుధవారం ఉదయం నుండి గురువారం తెల్లవారుజాము వరకు కూడా 76 మంది పోలీ సులతో కోడూరు ప్రధాన సెంటరు, దేవస్థానము, తో పాటు ముఖ్య మైన ప్రదేశాల్లో సిబ్బందితో బందో బస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఎక్కడా కూడా ట్రాఫిక్ సమస్య తలెత్త కుండా భక్తులు ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె తెలిపారు. జాతర మహోత్సవాల్లో యువత రాజకీయ పార్టీలకు చెం దిన జెండాలు ఎవరైనా పట్టుకొని తిరిగితే మోడల్ కోడ్ ఆఫ్ కాం టాక్ట్ కింద కేసులు నమోదు చేస్తామని,సంబరాల్లో డీజీలకు ఎటు వంటి అనుమతులు లేవని, కాబట్టి ఎవరైనా సరే డీజీలు పెట్టు కున్నా వాటిని సీజ్ చేస్తామని హెచ్చరించారు.



ఎవరైనా మద్యం సేవించి ఆకతాయి పనులు చేస్తే అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చ రించారు.-ప్రశాంతమైన వాతావరణంలో జాతర మహోత్స వాన్ని విజయవంతం చేయడానికి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గట్టి చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె అన్నారు.

## నేడు ఈద్(రంజాన్) జరుపుకోవాలి

### ప్రకటించిన సూఫీ మత గురువు అల్తాఫ్ బాబా



**మైలవరం, ఏప్రిల్ 10: (ఆంధ్రపత్రిక):**బుధవారం సాయంత్రం నెలవంక కనిపించడంతో గురువారం నాడు ఈద్(రంజాన్) జరుపుకోవాలని సూఫి మత గురువులు, కొండపల్లిలోని పవిత్ర హాజరత్ సయ్యద్ షాబుకారీ దర్గా పీఠాధిపతి అల్తాఫ్ బాబా పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు ఈద్ మూబారక్ తెలిపారు. ఈదుల్ ఫితర్ ముస్లింల అతిపెద్ద పండుగ. ఈద్ రోజున ముస్లిం సోదరులు మసీదుకు చేరుకొని నమాజ్ చేసి శాంతి కోసం అల్లాహ్‌ను ప్రార్థించాలని కోరారు. మజీద్ లు మరియు ఈద్గా ల వద్ద పారిశుద్ధ్యం నిర్వహించాలని, ఈద్ నమాజ్ కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు.

## వాలంటీర్లు రాజీనామా

**ఆగిరిపల్లి, ఏప్రిల్ 10 (ఆంధ్రపత్రిక) :**ఆగిరిపల్లి మండలం లో ఇటీవల ఈదర, సీతారామపురం గ్రామాలలో 6 గురు వాలంటీర్లు రాజీనామా చేయగా బుధవారం ఆగిరిపల్లి మండలంలోని ఈదుల గూడెం గ్రామంలో ఏడుగురు వాలంటీర్లు వ్యక్తిగత కారణాల వల్ల రాజీనామా చేశారని ఎంపిడిఓ సామ్యూల్ తెలిపారు.

## ఘనంగా జరిగిన హోమియో పితామహుడి జయంతి వేడుకలు





**ఆగిరిపల్లి ,ఏప్రిల్ 10 (ఆంధ్రపత్రిక):** ఆగిరిపల్లి మండలం ఆగిరిపల్లి గ్రామంలోని ప్రభుత్వ హోమియో ఆరోగ్య మందిరం (ఆయుష్) లో ఈరోజు హోమియో వైద్య పితామహుడు డాక్టర్ క్రిస్టియన్ ఫ్రెడ్రిక్ శ్యాముల్ హనేమన్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి .ఈ . ఈ కార్యక్రమంలో వైద్యాధికారిణి డి రజిత మాట్లాడుతూ హోమియో వైద్య పితామహుడు పేరుగాంచిన క్రిస్టియన్ ఎడ్రిక్ శామ్యూల్ హానేమన్ జర్మనీ దేశంలోని సెక్సోని పర్రే లో 1755 ఏప్రిల్ 10వ తేదీన జన్మించారని అలోపతి వైద్యుడిగా మంచి పేరు ఉన్న డాక్టర్ అని ఆనాటి అలోపతి వైద్యంపై తిరుగుబాటు చేసి ఔషధాలు వల్ల రోగికి స్వస్థత చేకూరాలని ఆ మందుల వల్ల దుష్ప్రభావాలతో మనిషికి మరెన్నో కొత్త రోగాలు రాకూడదని అనేక పరిశోధనలు చేసి తన మీద తన కుటుంబ సభ్యుల మీద స్నేహితులు సహచరులపై ప్రయోగం చేసి చివరకు గొప్ప హోమియో వైద్యుడిగా ప్రపంచ ప్రఖ్యాతిగాంచారు. హోమియో వైద్య విధానాన్ని చాటిచెప్పిన మేధావి అని సర్వ మానవాళి ఆరోగ్య ప్రదాత అని తెలిపారు. ఆయన ప్రసాదించిన ఈ హోమియో వైద్యాన్ని ఆగిరిపల్లి మండలం ప్రజలందరూ వినియోగించుకోవాలని ఆగిరిపల్లి హోమియో వైద్యాధికారిణి డి రజిత తెలిపారు .ఈ జయంతి వేడుకలలో హాస్పిటల్స్ సిబ్బంది, ఎండూరు ప్రణీత్, వై చంద్రశేఖర్, గ్రామ ప్రజలు, మరియు హాస్పిటల్ కు వచ్చిన పేషెంట్లు పాల్గొన్నారు.

## సీఎం జగన్ మాట తప్పాడు, మడమ తిప్పాడు

**షిఫ్ట్ ఆపరేటర్ పోస్టులు కూడా అమ్ముకున్నారు.**

**బూడిద మాఫియాపై బహిరంగ చర్చకు సిద్ధమా..?**

**మైలవరం తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థి వసంత కృష్ణప్రసాద్ సవాల్**

**గొల్లపూడిలో తెలుగు నాడు ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ సమావేశం.**

**కార్మిక వర్గాలందరూ టీడీపీకి అండగా ఉండాలి.**



**మైలవరం, (విజయవాడ రూరల్, గొల్లపూడి), ఏప్రిల్ 10: (ఆంధ్రపత్రిక):** ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నో విషయాల్లో మాట తప్పి మడమ తిప్పారని దీనివల్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అధోగతి పాలైందని మైలవరం తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యే శ్రీ వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు.విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం తెలుగు నాడు ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ మాట్లాడుతూఎన్నో విషయాల్లో విధానపరమైన లోపాల వల్ల వైసీపీ ప్రభుత్వం పాలనను వ్యతిరేకించి తెలుగుదేశం పార్టీలో చేరినట్లు తెలిపారు. సంక్షేమంతో కూడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి ఎన్డీయే కూటమితోనే సాధ్యమన్నారు.అమరావతిని నాశనం చేశారు, భవన నిర్మాణ కార్మికుల పొట్ట కొట్టారు.ఆంధ్రుల కలల రాజధాని అమరావతిని సర్వనాశనం చేశారని, దీనివల్ల ఎంతో మంది భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి కరవైందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అసంఘటితరంగ కార్మికుల పొట్ట కొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజధాని విషయంలో నేను ఇల్లు, ఆఫీస్ ఎక్కడ కట్టుకున్నానని చెప్పి, దీనిపై అసెంబ్లీలో కూడా ప్రస్తావించి సీఎం మాట తప్పారన్నారు. రాజధానిని ఎందుకు మూడు ముక్కలు చేస్తున్నారనటానికి సరైన కారణం లేదన్నారు. కర్నూలు, విశాఖపట్నంను అభివృద్ధి చేస్తామన్న మీకు ఎవరు అడ్డుపడ్డారని ప్రశ్నించారు.

ఎన్టీటిపిఎస్ కార్మికుల క్రమబద్ధీకరణపై మాట తప్పాడు.ఎన్టీటిపిఎస్ కార్మికుల క్రమబద్ధీకరణపై కూడా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాట తప్పి, మడప తిప్పారన్నారు. ఎన్నికల ముందు కార్మికులను రెగ్యులరైజ్ చేస్తానని హామీ ఇచ్చిన మేరకు, తాను మూడుసార్లు సీఎం గారిని కలిసినప్పటికీ లీవ్ ఇట్ అని ఆ విషయాన్ని వదిలేయమని తేలిగ్గా తీసిపారేసినట్లు స్పష్టం చేశారు. వీటీపీఎస్ లో ఓ అటెండర్ కు దాదాపు లక్ష రూపాయల వరకు జీతం వస్తుందని, అందువల్ల వాళ్లనే క్రమబద్ధీకరణ చేయాల్సిన అవసరం లేదని అవగాహన లేకుండా తనతో మాట్లాడినట్టు పేర్కొన్నారు. కానీ వీటీపీఎస్ లో కాంట్రాక్టు కార్మికుల కష్టాలు మాత్రం సీఎం జగన్మోహన్ రెడ్డికి తెలియడం లేదన్నారు.పరిశ్రమలు రాక నిరుద్యోగిత పెరుగుతుంది.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పరిశ్రమలు పెట్టేందుకు పారిశ్రామిక వేత్తలు ఎవరు ముందుకు రావడం లేదన్నారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా విద్యుత్ చార్జీలు విపరీతంగా ఉండటంతో ఒకవేళ పరిశ్రమలు పెట్టినప్పటికీ నష్టాలతో మూతపడే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున ఏపీకి పెట్టుబడులు లేవన్నారు. దీనివల్ల నిరుద్యోగ యువత పెరిగిందన్నారు. ఏపీలో ఉన్నత చదువులు చదివిన ఎందరో యువకులు కూలి పనులకు వెళ్తున్నారని కొంతమందికి ఆపనులు కూడా లభించడం లేదన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకుంటూ అందరి భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మారుస్తున్నారన్నారు.

**బూడిద మాఫియాపై విచారణకు సిద్ధమా..?**

ఎన్టీటిపిఎస్ నుంచి ఉత్పన్నమయ్యే బూడిదను వక్రమార్గంలో డబ్బులకు అమ్ముకుంటున్నది ఎవరో సిబిఐ, ఈడి చేత విచారణ చేయించాలని సవాల్ విసిరారు. ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి వచ్చిన సిఫార్సు మేరకు రాజమండ్రిలోని ఓ ప్రజా ప్రతినిధి సన్నిహితులు బూడిదను, మంత్రి అనుచరులు బూడిదను అమ్ముకున్నారని, ఇది బహిరంగ సత్యమన్నారు. కొత్తూరు తాడేపల్లిలో మట్టిని కూడా గుంటూరు జిల్లాకు చెందిన ఓ ప్రజాప్రతినిధి తరలించాడన్నారు. ఇవన్నీ తనపై అసత్య ఆరోపణలు చేశారని అన్నారు.

**మద్యం సొమ్మును వైసీపీ ఖాతాలో జమ చేస్తున్నారు.**

మద్యం నాసిరకం బ్రాండ్లను ప్రజలకు అంటగడుతూ వారి ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని విమర్శించారు. 20 రూపాయల వరకు ఖర్చు అయ్యే ఒక సీసా మద్యాన్ని 130 నుంచి 180 రూపాయల వరకు అమ్ముతున్నారన్నారు. పాత ఎక్సైజ్ పాలసీని రద్దుచేసి నేరుగా ప్రభుత్వ ఉద్యోగులని కాంట్రాక్టర్ కింద నియమించి, మూడు వాహనాల లోడుల మద్యాన్ని విక్రయిస్తే, రెండు లోడుల మద్యం సొమ్మును ప్రభుత్వానికి జమ చేస్తూ ఒకలోడ్ మధ్య ఉన్న వచ్చే లాభాన్ని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీఖాతాలో జమ చేస్తున్నారని ఆరోపించారు. మద్యం ద్వారా వచ్చే ఆదాయాన్ని చూపి కూడా రుణాలు తెచ్చినట్లు పేర్కొన్నారు.

**ఇసుకని కిలోల లెక్కన అమ్ముకుంటున్నారు.**

ఇసుకను కిలోల లెక్కన అమ్ముతున్నారన్నారు. ఇతర రాష్ట్రాల కంపెనీలకు వేలం ద్వారా అప్పగించి, పారదర్శకంగా ఇసుక పాలసీ అని ప్రజల్ని మభ్యపెడుతున్నారన్నారు. ముందుగా కొంతకాలం పాటు ఇసుక లభించకుండా కృత్రిమ కొరత సృష్టించి, తర్వాత ఇసుక ధరలను విపరీతంగా పెంచారన్నారు. దీనివల్ల నిర్మాణరంగం కుదేలై తాపీ కార్మికులు, దీనిపైనే ఆధారపడి జీవించే ఎన్నో కుటుంబాలకు జీవనోపాధి లేదన్నారు.

**షిఫ్ట్ ఆపరేటర్ పోస్టులు కూడా అమ్ముకున్నారు.**

విద్యుత్ సబ్‌స్టేషన్లలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనార్టీలలోని పేదలను మాత్రమే తను షిఫ్ట్ ఆపరేటర్లుగా నియమిస్తే, ఇటీవల చివరి కాలంలో తన పార్టీకి దూరంగా ఉన్నప్పుడు, తను నియమించిన వారిని తీసేసి వారి పొట్ట కొట్టి ఆ పోస్టులను కూడా లక్షలాది రూపాయలకు అమ్ముకున్నారని ఆరోపించారు. అవినీతికి కేరాఫ్ అడ్రస్ గా మారిన వైసీపీని అందుకే వీడినట్లు స్పష్టం చేశారు.రానున్న సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి, జనసేన, తెలుగుదేశం పార్టీల కూటమిని గెలిపించడానికి ప్రతి కార్మికుడు యుద్ధంలో సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. అసంఘటిత రంగ కార్మికుల సమస్యలను చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన వారందరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.





క్రోధి నామ సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా ఒంగోలులోని డి6 ఎక్సోటికా ఫంక్షన్ హాల్‌లో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉగాది సంబరాలు కార్యక్రమంలో పాల్గొన్న ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డి మరియు ఒంగోలు శాసనసభ అభ్యర్థి దామచర్ల జనార్దన్ రావు మరియు వారి సతీమణి నాగ సత్యలత , యువ నాయకులు మాగుంట రాఘవ రెడ్డి మరియు వారి సతీమణి చందన కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. మరియు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సోదరులు, అసోసియేషన్ సభ్యులు, అభిమానులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



ఒంగోలులోని వెస్ట్ కె.బిలో ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డి తనయులు యువ నాయకులు మాగుంట రాఘవ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన వాసవి క్లబ్ సభ్యులు మరియు తదితరులు...



ఒంగోలులోని సుజాత నగర్ 2వ లైన్‌లో నేడు ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డి మరియు శాసనసభ అభ్యర్థి దామచర్ల జనార్దన్, మాజీ మునిసిపల్ చైర్మన్ మంత్రి శ్రీను సమక్షంలో వై.యస్.ఆర్.సి.పి పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరిన 37వ వార్డ్ కార్పొరేటర్ చెన్నుపాటి వేణుగోపాల్, చెన్నుపాటి ప్రసాద్, చెన్నుపాటి హరిబాబు, చెన్నుపాటి శ్రీనివాస్ రావు, సింగంశెట్టి శివా శంకర్ దాస్, షేక్ అన్వర్ బాషా మరియు పలువురు నాయకులు, అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. తదుపరి దామచర్ల జనార్దన్ అందరిని కండువా కప్పి పార్టీలో ఆహ్వానించారు.





జిల్లా కలెక్టరేట్లో జరిగిన రాష్ట్రస్థాయి ఉగాది వేడుకల్లో పాల్గొన్న అనంతరం రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (యువజనాభ్యుదయం, పర్యాటక, సాంస్కృతిక శాఖ) డాక్టర్ రజత్ భార్గవ, రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఎస్.సత్యనారాయణ.. కలెక్టర్ డిల్లీరావుతో కలసి కలెక్టరేట్లోని మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎంసీఎంసీ), సోషల్ మీడియా సెల్ కార్యకలాపాలను పరిశీలించారు. రాజకీయ ప్రకటనలకు ఇచ్చే ప్రి సర్టిఫికేషన్, మీడియా మానిటరింగ్ కోసం ఏర్పాటు చేసిన వ్యవస్థల కార్యకలాపాలను ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు వివరించారు.

## గజ వాహనంపై
# లోకాభిరాముడు



**తిరుమల, ఏప్రిల్ 10 (ఆంధ్రపత్రిక):** తిరుపతి శ్రీ కోదండరామస్వామివారి వార్షిక బ్రహ్మో త్సవాల్లో భాగంగా ఆరో రోజు బుధవారం రాత్రి 7 గంటలకు స్వామివారు గజ వాహనంపై భక్తులను అను గ్రహించారు. గజరాజులు, వృషభా లు, అశ్వాలు ముందు కదులుతుండగా, భజన బృందాలు కోలాటాలు ఆడుతుం డగా స్వామివారు ఆలయ నాలుగు మాడవీధుల్లో విహరించారు. హైందవ సనాతన ధర్మంలో గజ వాహనానికి విశిష్ట ప్రాధాన్యత ఉంది. రాజసానికి ప్రతీక మదగజం. రణరంగంలో గానీ, రాజద ర్బారుల్లో గానీ, ఉత్సవాల్లో గానీ గజానిదే అగ్రస్థానం. అటువంటి వాహనసేవలో గజేంద్రు డు శ్రీవారిని వహించునట్లు భక్తులు సదా కోదండరాముని హృదయ పీఠికపై వహించి స్వామికృపకు పాత్రులు కాగలరు. వాహనసేవలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, ఆలయ డెప్యూటీ ఇఓలు గోవింద రాజన్, నాగరత్న, ఏఇఓ పార్థసారధి, సూపరింటెండెంట్ సోమశేఖర్, కంకణభట్టర్ సీతారామాచార్యులు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు చలపతి, సురేష్, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# మార్పు మొదలయ్యింది

టి.డి.పి ఎంపీ అభ్యర్థి శివనాథ్ (చిన్ని)

పశ్చిమ నియోజకవర్గంలో సుజనా చౌదరి గెలుపు ఖాయం...

టిడిపి కండువా కప్పుకున్న ఆకుల తన్వి

శివనాథ్, సుజనా చౌదరికి ఘన స్వాగతం

ముస్లిం సోదరులకు

రంజాన్ శుభాకాంక్షలు చెప్పిన శివనాథ్

34వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారంలో శివనాథ్





విజయవాడ, ఏప్రిల్ 10 (ఆంధ్రపత్రిక):యువత ఆలోచనలో మార్పు మొదలైంది. పశ్చిమ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారానికి ప్రజా దరణ చూస్తే అర్థమవుతుంది. కులాలకు మతాలకు అతీతంగా ప్రజలందరూ కోరుకుంటున్నారు. టిడిపి జనసేన బిజెపి కూటమికి ఆదరణ పెరగటం చూసి వైసిపి నాయకుల గుండెల్లో రైళ్లు పరిగెడు తున్నాయని బిజెపి జనసేన బలపరిచిన విజయవాడ పార్లమెంట్ టిడిపి అభ్యర్థి కేశినేని శివనాథ్ అన్నారు. పశ్చిమ నియోజకవర్గంలో శివనాథ్, టిడిపి జనసేన బలపరిచిన నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థితో కలిసిబుధవారం సాయంత్రం 34వ డివిజన్ కేదారేశ్వరపే టలోని మీసాల రాజేశ్వరరావు బ్రిడ్జ్ సెంటర్ నుంచి ఫ్రూట్ మార్కెట్ మీదుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ డివిజన్లో పార్టీ శ్రేణులు నేతలకు గజమాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సంద ర్భంగా శివనాథ్ సమక్షంలో ఆకుల తన్వి టిడిపి పార్టీలో చేరారు. తన్వితో పాటు ఆమె అనుచరులు, మద్దతు దారులు వందలాది మం ది టిడిపిలో చేరారు.. వీరందరికీ శివనథ్ పార్టీ కండువా కప్పి తెలు గు దేశంపార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా శివనాథ్ మాట్లాడుతూ ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ శు భాకాంక్షలు తెలియజేశారు.పశ్చిమ నియోజకవర్గంలో బిజెపి ఎమ్మె ల్యే అభ్యర్థి సుజనా చౌదరి భారీ మెజారిటీతో గెలవబోతున్నారని చెప్పారు. పశ్చిమ నియోజకవర్గంలో టిడిపి జనసేన బిజెపి కూటమి కి రోజురోజుకి ప్రజల మద్దతు పెరుగుతుందని అన్నారు. జగన్ తన దుర్మార్గ పాలనతో సర్వనాశనం చేసిన ఈ రాష్ట్రాన్ని తిరిగి చక్కదిద్దాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని ప్రజలతోపాటు యువత కూడా బాగా కోరుకుంటుంది. అందుకే యువత భవితకు బాటలేసే బాబుని ముఖ్యమంత్రిని చేసేందుకు ఆకుల తన్వి లాంటి యువ తరం రాష్ట్ర వ్యాప్తంగా ముందడుగు వేసి టిడిపిలో చేరుతున్నారని తెలిపారు. జగన్ పాలన పట్ల విసిగి పోయిన జనం వై.సి.పి.ని ఇంటికి పంపించేందుకు, చంద్రబాబు నుచంద్రబాబును ముఖ్యమంత్రి చేసి అసెంబ్లీకి పంపించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. అనంతరం సుజనా చౌదరి మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలకు సేవ చేసుకునే అవకాశం రావడం తన అదృష్టం అని చెప్పారు. అభివృద్దిలో రాష్ట్రంతో పాటు, ఈ నియోజకవర్గం కూడా వెనకబడిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సహాయాలతో ఈ ప్రాంత ప్రజల సమస్యలన్నీ పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఇక ఆకుల తన్వి మాట్లాడుతూ జగన్ రాష్ట్రాన్ని మాత్రమే కాదు యువత భవిష్యత్తును నాశనం చేశాడు. రాష్ట్రంతో పాటు యువత భవిష్యత్తు బాగుండాలంటే చంద్రబాబు అధికారంలోకి రావాలి. యువత ఉద్యో గాలు కోరుకుంటుందని చంద్రబాబు అధికారంలోకి రాగానే 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తారని, రాష్ట్రం లోని యువత మొత్తం చంద్రబాబు వెనుక నడవటానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర జిల్లాలో ఇన్చార్జ్, ఎమ్మెల్సీ బుద్ధ వెంకన్న, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్ మీరా, జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి రజిని, డివిజన్ పార్టీ ప్రెసిడెంట్ కొండ, కార్పొ రేటర్ కొట్టేటి హనుమంతరావు తోపాటు జనసేన, టిడిపి, బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఓటు హక్కుపై
# ప్రజల్లో చైతన్యం

### పెట్రోల్ బంకుల వద్ద హోర్డింగ్‌లతో అవగాహన
### రాష్ట్ర ఎన్నికల అధికారి ముఖేశ్ కుమార్ మీనా

**అమరావతి, ఏప్రిల్ 10 (ఆంధ్రపత్రిక):** రాష్ట్ర వ్యాప్తంగా పెట్రోల్ బంకుల వద్ద హోర్డింగుల ఏర్పాటు ద్వారా ఓటు హక్కుపై ప్రజల్లో అవగాహన కల్పించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా చమురు పరిశ్రమల ప్రతినిధులను కోరారు. సచివాలయంలోని ఆయన ఛాంబర్‌లో బుధవారం హెచ్‌పిసిఎల్, ఐఒసిఎల్, బిపిసిఎల్ చమురు పరిశ్రమల ప్రతినిధులతో ఓటర్ల అవగాహన కార్యక్రమాల నిర్వహణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మీనా మాట్లాడుతూ.. క్రమబద్ధమైన ఓటర్ల విద్య, ఎన్నికల భాగస్వామ్యం కార్యక్రమం అమల్లో భాగంగా ఓటర్ల అవగాహన కార్యక్రమాలను చమురు పరిశ్రమల ద్వారానూ నిర్వహించాలని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశించినట్లు ఆయన తెలిపారు. ఇప్పటికే పోస్టల్‌శాఖ ద్వారా ఓటర్ల అవగాహన కార్యక్రమాలను చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఇసిఐ లోగోతో ఎన్నికల తేదీ, ఓటు హక్కు విలువను తెలియజేసే నినాదాలతో హోర్డింగుల డిజైన్లను అందజేస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పెట్రోల్ బంకుల వద్ద హోర్డింగులను ఏర్పాటు చేయాలన్నారు. సిఇఒ ప్రతిపాదనలకు కంపెనీల ప్రతినిధులు సానుకూలంగా స్పందించారు. ఈ సమావేశంలో అదనపు సిఇఒ ఎమ్ఎన్ హరీందర్ ప్రసాద్, డిప్యూటీ సిఇఒ ఎస్.మల్లిబాబు, చమురు పరిశ్రమల రాష్ట్ర స్థాయి సమన్వయకర్త జె.సంజయ్ కుమార్, హెచ్‌పిసిఎల్ చీఫ్ రీజనల్ మేనేజరు ఆదిత్య ఆనంద్, ఒసిఎల్ ప్రతినిధి ఎ అనిల్‌కుమార్, బిపిసిఎల్ టెరిటరీ మేనేజరు ప్రసాద్ రాజ్వాడే పాల్గొన్నారు. న్నికల సంబంధిత మెటీరియల్‌పై హోర్డింగులతో సహా ప్రింటర్, పబ్లిషర్ల గుర్తింపును ఇసి తప్పనిసరి చేసింది. మున్సిపల్ అధికారుల నియంత్రణలో ఉన్న హోర్డింగు స్థలాల్లో గుర్తింపు లేకుండా హోర్డింగులు వెలుస్తున్నాయని ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదులు అందుతున్న నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం ఈ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు తాజాగా రాష్ట్రాలకు పంపిన లేఖలో ప్రజాప్రాతినిధ్య చట్టం 1951లోని సెక్షన్ 127ఎ, ప్రింటర్, ప్రచురణకర్త, చిరునామాను ప్రదర్శించకుండా ఎన్నికల కరపత్రాలు, పోస్టర్లు, ప్లకార్డులు, బ్యానర్లను ముద్రించడం, ప్రచురించడాన్ని నిషేధించిన సంగతి ఇసి గుర్తుచేసింది.

## వైకాపాకు దుర్గగుడి మాజీ చైర్మన్ పైలా
# రాజీనామా

### - త్వరలోనే కార్యాచరణ ప్రకటిస్తానని వెల్లడి



**విజయవాడ, ఏప్రిల్ 10 (ఆంధ్రపత్రిక):** అధికార వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో నాయకుల రాజీనామాల పర్వం కొనసాగు తోంది. తాజా దుర్గగుడి పాలక మండలి ఛైర్మన్ పైలా సోమి నాయుడు జగన్ పార్టీకి రాజీనామా చేశారు. రాజకీయాల్లోనే ఉంటా.. రాజకీయాలు చేస్తానని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. అయితే ఏ పార్టీ ద్వారా ప్రజలకు సేవలందిస్తానని.. తదుపరి కార్యాచరణ త్వరలో ప్రకటిస్తానని సోమి నాయుడు వెల్లడించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సుదీర్ఘకాలంగా రాజకీయాల్లో ఉంటూ వైయస్ రాజశేఖర్ రెడ్డి అనుచరుడుగా కాంగ్రెస్ పార్టీలో పని చేశానని తెలిపారు. ఆ క్రమంలో గతంలో పశ్చిమ అసెంబ్లీ నియోజకవర్గం టికెట్ ఆశించానని.. కానీ తనకు సీటు ఇవ్వలేదన్నారు. అయితే 2009 అసెంబ్లీ ఎన్నికల్లో మల్లికా బేగంకు అసెంబ్లీ సీట్ ఇచ్చారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అనంతరం 2014లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరానని చెప్పారు. దీంతో 2017లో రాష్ట్ర వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా తనను నియమించారన్నారు. అలాగే 2018లో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమించారని చెప్పారు. అనంతరం 2020లో దుర్గ గుడి పాలక మండలి చ్కెర్మన్‌గా తనను నియ మించారన్నారు. అనంతరం దుర్గ గుడి పాలక మండలి ఛైర్మన్‌గా తనను కొనసాగించాలని పార్టీ పెద్దల ను కలిసి కోరానని.. అయితే మాజీ మంత్రి, ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాసరావు అందుకు సహకరించ లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నగరాల సామాజిక వర్గానికి చెందిన తాను.. రాజకీయాల్లో ఉం టూ నా సేవలను అందరికీ అందించానని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. అయినా వైయస్ఆర్ సీపీ మాత్రం తనకు టికెట్ కేటాయించలేదన్నారు. మరోవైపు విజయవాడ లోక్‌సభ వైసీపీ అభ్యర్థిగా బరిలో దిగిన కేశినేని నాని నుంచి ఇంత వరకు తనకు పిలుపు రాలేదన్నారు. అదీకాక వైయస్ఆర్ సీపీలో తనకు జరిగిన అన్యాయాలు, అవమానాలకు తన మనస్సు చాలా బాధపడిందని.. అందుకే ఆ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసినట్లు ప్రకటించారు.

# పవన్ కళ్యాణ్‌కు ఇసి నోటీసులు



**అమరావతి, ఏప్రిల్ 10 (ఆంధ్రపత్రిక):** జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్‌కు ఎన్నికల కమిషన్ బుధవారం నోటీసులు ఇచ్చింది. ఎలక్షన్ కోడ్ ఆఫ్ కండక్ట్‌కు విరుద్ధంగా పవన్ మాట్లాడారని ఈసికి ఏప్రిల్ 8న విజయ వాడ సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు ఫిర్యాదు చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఉద్దేశించి స్కాం స్టార్, లాండ్ గ్రాబర్, సాండ్ అండ్ లిక్కర్ ఎంపరర్ అంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేసినందుకు పవన్ కల్యాణ్‌కు ఈసీ నోటీసులిచ్చింది. 48 గంటల్లోగా వివరణ ఇవ్వాలని నోటీసుల్లో కోరింది.

Printed and Published by KANCHARLA RAMAIAH behalf of Nageswara Rao Estates Private Limited, Printed at jagati publication Limited. Sakshi Press, Survey No 86/10, Madhurawada village, MCV Limits, Visakhapatnam - 530041, (AP), Published at D.No50-39-5/A, NORTH EXTENSION LAYOUT, NEAR STATE BANK OF HYDERABAD, SEETAMMADHARA, VISAKHAPATNAM-530013 Editor:KANCHARLA RAMAIAH.Excutive editor V.VIJAYALAKSHMI. RNI NO.10721/65 CELL 9849998069, Email:andhrapatrikadaily@gmail.com